జాతీయ తెలుగు దినపత్రిక
PRGI No. APTEL/26/A0119,

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED
గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.
ప్రజాజ్యోతి
సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

కృష్ణ శనివారం 17 జనవరి 2026 సంపుటి : 01 సంచిక : 17 పేజీలు : 12 వెల : 4/- RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



## డ్యూటీ ఎక్కేందుకు ససేమిరా అన్న ఇండిగో పైలట్

- విమానం నిలిచిపోవడంతో ప్రయాణికుల ఆగ్రహం
- ముంబై-థాయ్‌లాండ్ ఇండిగో ఫ్లైట్‌లో తీవ్ర గందరగోళం
- డ్యూటీ సమయం ముగియడంతో విమానం నడిపేందుకు పైలట్ నిరాకరణ
- సిబ్బందితో వాగ్వాదం.. విమానం డోర్‌ను తన్నిన ప్రయాణికులు
- అనుచితంగా ప్రవర్తించిన ఇద్దరిని దించివేసిన ఇండిగో సిబ్బంది
- ఆలస్యంగా గమ్యస్థానానికి చేరిన విమానం

# డ్రోన్ టెక్నాలజీపై ప్రత్యేక దృష్టి

- యువతరం భవిష్యత్తును తీర్చిదిద్దేలా
- తిరుపతిలో అతిపెద్ద రీసెర్చ్ కేంద్రం: సీఎం చంద్రబాబు
- 'ఏపీ ఫస్ట్'... తిరుపతిలో అతి పెద్ద రీసెర్చ్ సెంటర్
- తిరుపతిలో 'ఏపీ ఫస్ట్' పేరుతో భారీ పరిశోధన కేంద్రం
- ఐఐటీ-ఐఐఎస్ఈఆర్ భాగస్వామ్యంతో ఏర్పాటుకు సీఎం గ్రీన్ సిగ్నల్
- భవిష్యత్ టెక్నాలజీ రంగాల్లో యువతకు నైపుణ్యం అందించడమే లక్ష్యం
- రాష్ట్రంలో డ్రోన్ కార్పొరేషన్‌ను మరింత బలోపేతం చేయాలని ఆదేశం
- వ్యవసాయం, వైద్యంలో డ్రోన్ల వినియోగం పెంచాలని సూచన



**అమరావతి**

యువతరం భవిష్యత్తును తీర్చిదిద్దేలా, వారికి అన్ని విధాలా సహకరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సంసిద్ధం కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ మేరకు భవిష్యత్తులో ఏయే రంగాల్లో అవకాశాలు ఉంటాయో గుర్తించడంతో పాటు.. ఆయా రంగాల్లో వారిలో నైపుణ్యాన్ని పెంచడంపై ఇప్పటి నుంచే దృష్టి పెట్టాలని సూచించారు. తిరుపతి కేంద్రంగా అతిపెద్ద రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఏపీ ఫ్యూచరిస్టిక్ ఇన్నోవేషన్ అండ్ రీసెర్చ్ ఇన్ సైన్స్ అండ్ టెక్నాలజీ పేరుతో ఈ కేంద్రం ఏర్పాటుకు సీఎం గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు ఆంధ్రప్రదేశ్‌లో యువత భవిష్యత్తును తీర్చిదిద్దడంతో పాటు, శాస్త్ర సాంకేతిక రంగంలో సరికొత్త ఆవిష్కరణలకు ఊతమిచ్చే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వం ఒక చారిత్రక నిర్ణయం తీసుకుంది. తిరుపతి కేంద్రంగా 'ఏపీ ఫ్యూచరిస్టిక్ ఇన్నోవేషన్ అండ్ రీసెర్చ్ ఇన్ సైన్స్ అండ్ టెక్నాలజీ' పేరుతో - మిగతా3లో



## గిరిజన గ్రామం అణుకులో హోంమంత్రి

- గిరిజన యువకులతో వాలీబాల్ ఆడిన హోంమంత్రి
- 'మీతో ప్రశాంతంగా పండుగ చేసుకోవాలని ఇక్కడకు వచ్చాను
- మీ అందరితో కలిసి పండుగ చేసుకోవడం నా పూర్వజన్మ సుకృతం
- నా పిల్లలను కూడా తీసుకువచ్చాను. మీ గ్రామానికి ఏమి కావాలో అన్నీ చేస్తాను.
- పిల్లలు చక్కగా చదువుకోవాలి. మంచి ఉద్యోగాలు చేయాలి

**అనకాపల్లి**

కోటవురట్ల మండలం గొట్టివాడ శివారులో ఉన్న మారుమూల గిరిజన గ్రామం అణుకులో హోంమంత్రి వంగలపూడి అనిత శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా అక్కడి గిరిజనులు ఆమెకు ఘన స్వాగతం పలికారు. కుటుంబ సమేతంగా విచ్చేసిన మంత్రి.. గిరిజనులతో కలిసి సంక్రాంతి సంబరాలు జరుపుకున్నారు. కనుమ పండగ సందర్భంగా గిరిపుత్రులతో ఎంతో సంతోషంగా గడిపారు. గ్రామస్థులు మంత్రి అనితను 'అనితమ్మ.. మా గుండె' అంటూ కొనియాడారు. 'అనితమ్మ రావడం మాకు పెద్ద పండుగ' అని ఆనందం వ్యక్తం చేశారు. గతంలో రోడ్డు సౌకర్యం లేకపోవడంతో ఎన్నో ప్రాణాలు - మిగతా3లో



## 20న కొత్త అధ్యక్షుడి పేరు ప్రకటించనున్న బీజేపీ

- ఈనెల 19వ తేదీ అధ్యక్ష పదవికి నామినేషన్ దాఖలు
- బీజేపీ జాతీయ రిటర్నింగ్ ఆఫీసర్ కే లక్ష్మణ్ ఆ ఎన్నికకు సంబంధించిన షెడ్యూల్‌ను రిలీజ్
- ఒకవేళ అవసరం అయితే పోలింగ్ 20వ తేదీన నిర్వహించనున్నారు

## కేఏపాల్‌కు అరుదైన గౌరవం

- అమెరికాలోని కాన్సాస్ స్టేట్ సెనేట్ సభను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు
- గ్లోబల్ పీస్ అంబాసిడర్ హోదాలో ఆహ్వానం అందుకున్న కేఏపాల్
- కాన్సాస్ సెనేట్ లో కేఏ పాల్ ప్రత్యేక ప్రసంగం...
- ప్రపంచ శాంతి కోసం ప్రార్థనలు.. యుద్ధాలన్నీ వెంటనే ఆగిపోవాలన్న పాల్
- భారత్, అమెరికా మధ్య బంధాలు బలోపేతం కావాలని ఆకాంక్ష



# కాకినాడలో ఏఎమ్ గ్రీన్ భారీ ప్రాజెక్ట్

- కాకినాడలో 'ఏఎమ్ గ్రీన్' రూ.90 వేల కోట్ల పెట్టుబడి...
- మంత్రి నారా లోకేశ్ ప్రకటన
- 10 బిలియన్ డాలర్ల పెట్టుబడితో గ్రీన్ అమ్మోనియా టెర్మినల్
- 8,000కు పైగా ఉద్యోగ అవకాశాలు
- జర్మనీ, సింగపూర్, జపాన్‌లకు గ్రీన్ ఎనర్జీ ఎగుమతి
- ప్రపంచ గ్రీన్ ఎనర్జీ రంగంలో ఏపీకి కీలక స్థానం



**అమరావతి**

ఆంధ్రప్రదేశ్‌కు భారీ పెట్టుబడి రాబోతోంది. కాకినాడలో ఏఎమ్ గ్రీన్ (ూవీ +తీవవఅ) సంస్థ ఏకంగా 10 బిలియన్ డాలర్ల (సుమారు రూ. 90,000 కోట్లు) పెట్టుబడితో గ్రీన్ అమ్మోనియా ఎగుమతి టెర్మినల్‌ను ఏర్పాటు చేయనుంది. ఈ ప్రాజెక్ట్ ద్వారా 8,000 మందికి పైగా నాణ్యమైన ఉద్యోగాలు లభించనున్నాయని రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్ వివరాలను ఆయన సోషల్ మీడియా ద్వారా పంచుకున్నారు. ఏఎమ్ గ్రీన్ ఏర్పాటు చేయనున్న ఈ టెర్మినల్ ఏటా 1.5 మిలియన్ టన్నుల గ్రీన్ అమ్మోనియాను ఉత్పత్తి చేసే సామర్థ్యం కలిగి ఉంటుంది. ఇక్కడ తయారైన గ్రీన్ అమ్మోనియాను జర్మనీ, సింగపూర్, జపాన్ వంటి దేశాలకు ఎగుమతి చేయనున్నారు. ఈ ప్రాజెక్టుకు అవసరమైన - మిగతా3లో



## స్టార్టప్ ఇండియాకు పదేళ్లు..

- దేశ యువతపై ప్రధాని మోదీ ప్రశంసలు
- 'స్టార్టప్ ఇండియా' మిషన్‌కు పదేళ్లు పూర్తి
- దేశ యువత నిజమైన సమస్యలను పరిష్కరిస్తోందన్న మోదీ
- పదేళ్లలో 500 నుంచి 2 లక్షలకు పైగా చేరిన స్టార్టప్‌లు
- 125కు పైగా యూనికార్న్‌లతో ప్రపంచంలో మూడో అతిపెద్ద వ్యవస్థగా భారత్
- స్టార్టప్‌లలో మహిళల భాగస్వామ్యం పెరిగిందన్న ప్రధాని

# ఏపీలో అతిపెద్ద గ్రీన్ అమోనియా ప్రాజెక్టు



- శంకుస్థాపన చేయనున్న చంద్రబాబు, పవన్ కల్యాణ్
- కాకినాడలో అతిపెద్ద గ్రీన్ అమోనియా ప్లాంట్
- సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమం
- రూ.13 వేల కోట్ల పెట్టుబడితో ఏఎమ్ గ్రీన్ సంస్థ ఏర్పాటు
- ప్రత్యక్షంగా, పరోక్షంగా 2,600 మందికి ఉపాధి అవకాశాలు
- హరిత ఇంధన రంగంలో దేశంలోనే కీలక ముందడుగు

**అమరావతి**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం హరిత ఇంధన (క్లీన్ ఎనర్జీ) రంగంలో ఒక చరిత్రాత్మక అధ్యాయానికి శ్రీకారం చుడుతోంది. దేశంలోనే అతిపెద్ద గ్రీన్ అమోనియా ప్రాజెక్టుల్లో ఒకటిగా నిలిచే భారీ పరిశ్రమకు కాకినాడ వేదిక కాబోతోంది. రేపు (జనవరి 17) ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కలిసి ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయనున్నారు. గ్రీన్‌కో గ్రూప్‌కు చెందిన ఏఎమ్ గ్రీన్ సంస్థ సుమారు రూ.13 వేల కోట్ల భారీ పెట్టుబడితో ఈ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తోంది. ఏడాది క్రితమే ప్రభుత్వం అనుమతులు ఇవ్వగా, - మిగతా3లో

# డ్రోన్ టెక్నాలజీపై ప్రత్యేక దృష్టి

-మొదటిపేజీ తరువాయి

రాష్ట్రంలోనే అతిపెద్ద పరిశోధన కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. తిరుపతిలోని ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థలైన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ భాగస్వామ్యంతో ఈ కేంద్రాన్ని నెలకొల్పనున్నారు.

శుక్రవారం తన క్యాంపు కార్యాలయంలో ఏరో స్పేస్-డిఫెన్స్, ఐటీ-డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ సలహాదారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ భేటీలో డ్రోన్ కార్పొరేషన్ ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏపీ ఫస్ట్ ఏర్పాటు ప్రతిపాదనకు సీఎం ఆమోదం తెలిపారు. రాష్ట్రంలోని యువతకు, పరిశ్రమలకు మధ్య వారధిగా నిలుస్తూ, భవిష్యత్ అవసరాలకు తగ్గ నైపుణ్యాలను అందించడమే ఈ కేంద్రం ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ, "రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోంది. భవిష్యత్తులో ఏరో స్పేస్, డిఫెన్స్, స్పేస్ టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్-సైబర్ సెక్యూరిటీ, సెమీ కండక్టర్లు, క్వాంటం టెక్నాలజీ, హెల్త్ కేర్, బయో టెక్నాలజీ, గ్రీన్ ఎనర్జీ వంటివి అత్యంత కీలక రంగాలుగా మారనున్నాయి. వీటికి అనుగుణంగా మన యువతను సిద్ధం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది" అని అన్నారు. దేశంలోనే తొలిసారిగా కాకినాడలో గ్రీన్ అమోనియా ప్లాంట్ ఏర్పాటు చేస్తున్న విషయాన్ని ఆయన గుర్తుచేశారు. కొత్త ఆవిష్కరణలకు, స్టార్టప్‌లకు ఏపీ ఒక వేదికగా నిలవాలని, అందుకు అవసరమైన నైపుణ్యమున్న మానవ వనరులను ఏపీ ఫస్ట్ అందించాలని ఆకాంక్షించారు.

రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలు, ప్రముఖ కంపెనీలు, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌తో ఏపీ ఫస్ట్ అనుసంధానమై పనిచేయాలని సీఎం సూచించారు. "గతంలో ఐటీ, ఫార్మా రంగాలను ప్రోత్సహించడం వల్లే తెలుగువారు ఆ రంగాల్లో ప్రపంచవ్యాప్తంగా రాణిస్తున్నారు. అదే తరహాలో భవిష్యత్



రంగాలను నేటి యువత అందిపుచ్చుకునేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. వచ్చే మూడేళ్లలో ఏపీ ఫస్ట్ కీలక పురోగతి సాధించాలి" అని దిశానిర్దేశం చేశారు. మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా విద్యా సంస్థల కరిక్యులమ్‌ను తీర్చిదిద్దడంలోనూ ఈ కేంద్రం సహాయపడాలని స్పష్టం చేశారు.

### డ్రోన్ టెక్నాలజీపై ప్రత్యేక దృష్టి

ఇదే సమావేశంలో డ్రోన్ కార్పొరేషన్‌ను మరింత బలోపేతం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలోనే కాకుండా వ్యవసాయం, మెడికల్ ఎమర్జెన్సీ వంటి రంగాల్లో డ్రోన్ల వినియోగాన్ని గణనీయంగా పెంచాలన్నారు. "డ్రోన్ ట్యాక్సీ, డ్రోన్ అంబులెన్స్ వంటి అంశాలపై లోతైన అధ్యయనం చేయాలి. ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ తరహాలో 'డ్రోన్ ట్రాఫిక్ కంట్రోల్ మేనేజ్‌మెంట్' వ్యవస్థ ఏర్పాటు సాధ్యాసాధ్యాలను కేంద్రంతో సంప్రదించి పరిశీలించండి," అని అధికారులకు సూచించారు. టెక్నాలజీని ముందుగానే అందిపుచ్చుకోవడం ద్వారా వ్యవస్థలను సిద్ధం చేయాలన్నారు. వచ్చే అంతర్జాతీయ డ్రోన్ దినోత్సవం నాటికి డ్రోన్ల ద్వారా అందించే సేవలను ప్రజలకు కళ్లకు కట్టినట్లు చూపాలని ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో ఏరో స్పేస్ డిఫెన్స్ సలహదారు సతీష్ రెడ్డి, ఐటీ-డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ సలహదారు అమిత్ దుగర్, తిరుపతి ఐఐటీ డైరెక్టర్ కె.ఎన్. సత్యనారాయణ, ప్రొఫెసర్ సెంథిల్ కుమార్, డీఎంటీఐ డైరెక్టర్ కల్నల్ పి.ఎస్. రెడ్డి సహా పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# కోట్ల రూపాయిల్లో పందేలు...

**ఏలూరు :** సంక్రాంతి పండగ రెండు రోజుల్లోనే బరుల్లో కోడి పందేలు జోరుగా జరిగాయి. కోడిపందేల్లో వందల కోట్లు చేతులు మారినట్లు సమాచారం. పెద్దయెత్తున భారీగా పందేలు కాయడంతో రెండు రోజుల్లోనూ వంద కోట్ల మేర బెట్టింగ్ లు జరిగాయని సమాచారం. రేపు కనుమ కావడంతో మరింతగా పందెంరాయుళ్లు రెచ్చిపోతారన్న అంచనాలు వినిపిస్తున్నాయి. క్రికెట్ గ్రౌండ్స్ ను మరిపించేలా కోడి పందేల బరులను ఏర్పాటు చేశారు. అన్ని సౌకర్యాలను సమకూర్చడంతో పొరుగు రాష్ట్రాల నుంచి కోడి పందేలను వీక్షించేందుకు పెద్దయెత్తున జనం తరలి వచ్చారు. పోలీసుల ఆంక్షలు ఏమాత్రం పనిచేయలేదు. యధేచ్ఛగా పందేలు కొనసాగుతున్నప్పటికీ పోలీసులు ప్రేక్షక పాత్ర వహిస్తున్నారు. ఒక్క ఉభయ గోదావరి జిల్లాల్లోనే రెండు వందలకు పైగానే బరులున్నాయి.ప్రధానంగా తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో ఈ బరులు ఎక్కువగా ఈ ఏడాది ఏర్పాటు చేశారు. అయితే ఈసారి వరసగా నాలుగుసార్లు కోడిపందేల్లో నెగ్గిన కోడి యజమానికి బుల్లెట్ బండి బహుమతిగా ఇస్తున్నారు. ఫైనల్ విజేతకు ఇన్నోవా కారును బహుమతిగా ఇచ్చేందుకు సిద్ధం చేశారు. బరుల వద్దనే ఇన్నోవా కారును కూడా ఉంచి మొదటి బహుమతి గెలిచిన కోడి యజమానికి అందచేస్తామని ప్రకటించారు. చాలా బరుల్లో పాస్ లు ఉన్న వారికి మాత్రమే గ్యాలరీలోకి అనుమతి ఇస్తున్నారు. గత ఏడాది కంటే ఈ ఏడాది మరింత జోరుగా కోడి పందేలు జరుగుతున్నాయని చెబుతున్నార. తెలంగాణ నుంచి పెద్ద సంఖ్యలో జనం ఇక్కడకు క్యూకట్టారు. ఇతర జిల్లాలకుచెందిన వారు కూడా ఇక్కడకు తరలి వచ్చారు.బరులవద్దనే మంచి భోజనాన్నిఅందిస్తున్నారు. కోడికూర, మటన్ బిర్యానీ, రొయ్యల వేపుడు, చేపల పులుసు తో పాటు గోదావరి జిల్లాలకు చెందిన రుచులన్నీఅక్కడకు వచ్చిన వారికి అందిస్తున్నారు. ఇక మద్యం కూడా అక్కడే అందుబాటులో ఉంది. కాస్ట్ లీ మద్యం నుంచి నాసిరకం సరుకు వరకూ లభ్యమవుతుంది.ఖరీదైన కార్లు తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో కనిపిస్తున్నాయి. ఎక్కడి నుంచి వచ్చాయో తెలియదు కానీ అత్యంత ఖరీదైన కార్లు కూడా బరుల వద్ద కనిపిస్తున్నాయి. అంతా క్యాష్ తోనే పందేలు కాస్తున్నారు. కొన్ని చోట్ల గూగుల్, పేటీఎం ద్వారా పే చేసే సౌకర్యం కల్పించినా ఎక్కువ మంది కరెన్సీ కట్టలనే తీసుకు వచ్చి పందేలు కాస్తున్నారు. పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం ప్రాంతంలో జరిగిన ఒక బరిలో ఒక్క పందెంలో దాదాపు కోట్ల



రూపాయలుచేతులు మారినట్లు తెలిసింది. కరెన్సీని లెక్కపెట్టేందుకు అక్కడకు మనీ కౌంటింగ్ మిషన్లు కూడా తెచ్చారు.

యుద్ధానికి ఆజ్యంపోసిన కోడి పందేలు

కేవలం గెలుపోటములే కాకుండా, పందెంలో గెలిచిన వారికి ఖరీదైన రాయల్ ఎన్‌ఫీల్డ్ బుల్లెట్ బైక్‌ను బహుమతిగా ప్రకటించారు. దాంతో ఈ పోటీపై రాష్ట్రంలో అందరి దృష్టి నెలకొంది. రావులపాలెంలో ఏర్పాటు చేసిన ఈ బరిలో పోరు సాగింది. నిర్వాహకులు మొత్తం ఏడు పందేలను నిర్వహించగా, అందులో 5 పందేలు ఎవరు గెలిస్తే వారికి బుల్లెట్ బైక్ ఇస్తామని ప్రకటించారు. ఒక వర్గం అసాధారణ ప్రతిభను కనబరిచి 7 పోటీలకు గాను 6 పందేలలో విజయం సాధించి ఖరీదైన బుల్లెట్ బైక్‌ను సొంతం చేసుకుంది.విజేతగా నిలిచిన గ్రూప్ వారికి డీసీఎంఎస్ మాజీ ఛైర్మన్ కేవీ సత్యనారాయణరెడ్డి, తెలుగు యువత జిల్లా అధ్యక్షుడు చిలుకూరి సతీష్ చేతుల మీదుగా రాయల్ ఎన్‌ఫీల్డ్ బుల్లెట్ బైక్ అందజేశారు. పందెం కోళ్ల పోరాటం చూసి, ఈవెంట్ హాజరైన వారు ఆశ్చర్యపోయారు. కోడి పందేలలో భూములు, ఏళ్ల తరబడిగా సంపాదించిన ఆస్తులు కోల్పోయిన వాళ్లు సైతం ఉంటారు.సంక్రాంతి పండుగ వేళ కోడి పందేల జోరు కనిపిస్తుంటుంది. అయితే, చరిత్రను గమనిస్తే వీటి కారణంగా యుద్ధాలు సైతం జరిగాయని తెలుస్తోంది. అందుకు ఉదహరణే మాచర్ల, గురజాల మధ్య జరిగిన పోరు. ఏపీలో ఎంతో ముఖ్యమైన పల్నాటి యుద్ధం ప్రారంభం కావడానికి కోడిపందెమే ప్రధాన కారణం అని తెలిసిన వారు ఆశ్చర్యపోతున్నారు. పల్నాటి చరిత్రలో మాచర్ల పాలకులకు బ్రహ్మనాయుడు, గురజాల పాలకులకు నాగమ్మ మంత్రులుగా ఉండేవారు. అయితే ఓ సందర్భంలో వీరు సరదాగా కోడి పందేలు వేసుకున్నారు. కొన్ని విభేదాలను పరిష్కరించేందుకు కోడి పందేలు నిర్వహణకు నిర్ణయం తీసుకున్నారు. ఓడినవారు వనవాసం చేయాలని కండీషన్ పెట్టడంతో కోడి పందేల పోరు మరింతఉత్కంఠ రేపింది. మాచర్ల బ్రహ్మనాయుడుకు చెందిన కోడిపుంజు చిట్టిమల్లుడు, గురజాల నాగమ్మకు చెందిన కోడిపుంజు సివంగిడేగ బరిలో నిలిచాయి. హోరాహోరాగా జరిగిన కోడి పందెంలో సివంగిడేగ విజయం సాధించగా షరతు ప్రకారం ఓడిన బ్రహ్మనాయుడు వర్గం కొన్నేళ్లపాటు వనవాసానికి వెళ్తుంది. తిరిగివచ్చిన తరువాత షరతు ప్రకారం రాజ్యం తిరిగివ్వాలని కోరగా గురజాల నాగమ్మ వర్గం తరస్కరించడంతో పల్నాడులో యుద్ధం జరిగందని చరిత్రకారులు పేర్కొన్నారు

# విశాఖలో విభిన్న వాతావరణం...

**విశాఖపట్టణం :** అతి పెద్ద పండుగైన సంక్రాంతి సంబరాలకు సిద్ధమవుతున్న వేళ వాతావరణం ఏపీ ప్రజలను కలవరపెడుతోంది. రాష్ట్రం ప్రస్తుతం విచిత్రమైన వాతావరణ పరిస్థితిని ఎదుర్కొంటోంది. ఒకవైపు బంగాళాఖాతాంలో పొంచి ఉన్న తుపాను ముప్పు కోస్తా తీరాన్ని భయపెడుతుంటే, మరోవైపు ఏజెన్సీ ప్రాంతాల్లో రికార్డు స్థాయిలో కనిష్ట ఉష్ణోగ్రతలు గజగజ వణికిస్తున్నాయి. ఈ డబుల్ ఎఫెక్ట్ ప్రజలకు సవాల్‌గా మారింది. నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ఇప్పుడు తీవ్ర రూపం దాలుస్తోంది. వాతావరణ శాఖ తాజా నివేదికల ప్రకారం, ఈ వాయుగుండం బలపడుతూ తుపానుగా మారే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ప్రస్తుతం ఈ వాయుగుండం పశ్చిమ- వాయువ్య దిశగా కదులుతూ శ్రీలంక వైపు ప్రయాణిస్తోంది. శుక్రవారం సాయంత్రం నాటికి ఇది శ్రీలంకలోని హంబన్‌తోట, బట్టికోల మధ్య తీరాన్ని దాటే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. దీని ప్రభావం ఆంధ్రప్రదేశ్ తీరంపై ఎలా ఉండబోతుందనేది ఇప్పుడు చర్చనీయాంశమైంది. దక్షిణ కోస్తా, రాయలసీమలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందని అమరావతి వాతావరణ కేంద్రం హెచ్చరించింది. అయితే ఇది తుపానుగా మారిన పక్షంలో గాలుల వేగం గంటకు 60 నుంచి 100 కిలోమీటర్ల వరకు పెరిగే ప్రమాదం ఉంది. ముఖ్యంగా ఉత్తర ఆంధ్ర, ఒడిశా, తమిళనాడు తీర ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. అందుకే మత్స్యకారులు ఎవరూ సముద్రంలో వేటకు వెళ్లకూడదని, తీరని ప్రాంత ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. సంక్రాంతి సమయంలో తుపానులు రావడం కొత్తేమీ కాదని వాతావరణ రికార్డులు చెబుతున్నాయి. 1891 నుంచి 2024 మధ్య కాలంలో సంక్రాంతి పండుగ సమయంలో సుమారు 12 సార్లు తుపానులు ఏర్పడినట్టు ప్రజలు గుర్తు చేస్తున్నారు. ఈ ఏడాది కూడా అదే తరహా వాతావరణ పరిస్థితులు కనిపిస్తుండటంతో అధికారులు ముందస్తు జాగ్రత్త చర్యలను ముమ్మరం చేశారు. పండుగ పూట వర్షాలు కురిస్తే చేతికి వచ్చిన పంట దెబ్బతినే అవకాశం ఉండటంతో రైతాంగం ఆందోళన చెందుతోంది. తుపాను గండం ఒకవైపు ఉంటే, అల్లూరి సీతారామరాజు జిల్లాలో చలి తీవ్రత పరాకాష్టకు చేరింది. మన్యం ప్రాంతం మంచు దుప్పటిని కప్పుకుంది. ముఖ్యంగా పాడేరులో గురువారం ఉదయం కేవలం 4.1 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. ఇది సాధారణం కంటే చాలా తక్కువ. చింతపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం వెల్లడించిన వివరాల ప్రకారం, ప్రాంతంలోని ఇతర జిల్లాల్లో కూడా పరిస్థితి ఇలాగే ఉంది. ఉదయం పది గంటల వరకు మంచు తెరలు వీడకపోవడంతో వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. చలి తీవ్రత పెరగడంతో గిరిజన ప్రాంతాల ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావడానికి భయపడుతున్నారు.

## కాకినాడలో ఏఎమ్ గ్రీన్ భారీ ప్రాజెక్ట్

-మొదటిపేజీ తరువాయి

విద్యుత్‌ను దాదాపు 7.5 గిగావాట్ల పునరుత్పాదక ఇంధనం, 1 గిగావాట్ పంప్డ్ హైడ్రో స్టోరేజ్ ద్వారా సమకూర్చనున్నారు. అమ్మోనియా రూపంలో గ్రీన్ ఎనర్జీని విదేశాలకు ఎగుమతి చేయడం భారతదేశ చరిత్రలోనే ఇది తొలిసారని లోకేశ్ పేర్కొన్నారు. ఈ భారీ పెట్టుబడితో ఆంధ్రప్రదేశ్ ప్రపంచ గ్రీన్ ఎనర్జీ వ్యాల్యూ చెయిన్‌లో అగ్రగామిగా నిలవనుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్ట్ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు గణనీయమైన ఊతాన్ని ఇవ్వడమే కాకుండా, హరిత ఇంధన రంగంలో ఏపీకి కీలక స్థానాన్ని కట్టబెట్టనుందని తెలిపారు.

## ఏపీలో అతిపెద్ద గ్రీన్ అమోనియా ప్రాజెక్టు...

-మొదటిపేజీ తరువాయి

ఇప్పుడు ఈ ప్రాజెక్టు కార్యరూపం దాల్చనుంది.

**ప్లాంట్ విశేషాలు.. వేల ఉద్యోగాలు**

గ్రీన్ హైడ్రోజన్ ఆధారిత టెక్నాలజీతో పనిచేసే ఈ ప్లాంట్ ద్వారా ఏటా 1 మిలియన్ మెట్రిక్ టన్నుల గ్రీన్ అమోనియాను ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. కాకినాడలో సుమారు 495 ఎకరాల విస్తీర్ణంలో, గతంలో నాగార్జున ఫెర్టిలైజర్స్ ఉన్న ప్రదేశంలో ఈ కొత్త ప్లాంట్‌ను అభివృద్ధి చేస్తున్నారు. ఈ పరిశ్రమ ఏర్పాటు ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 2,600 మంది యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. 2027 చివరి నాటికి ఉత్పత్తి ప్రారంభించాలనే లక్ష్యంతో పనులు చేపట్టనున్నారు. శనివారం ఉదయం 10:30 గంటలకు అమరావతి నుంచి బయలుదేరనున్న ముఖ్యమంత్రి, 11:20 గంటలకు ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసి, అనంతరం ప్రసంగిస్తారు.

**పర్యావరణ హితం.. ప్రపంచానికి ఎగుమతులు**

బొగ్గు, సహజ వాయువు వంటి శిలాజ ఇంధనాలతో తయారు చేసే గ్రే, బ్లూ అమోనియాకు భిన్నంగా, ఈ గ్రీన్ అమోనియా ఉత్పత్తిలో ఎలాంటి కర్బన ఉద్గారాలు వెలువడవు. పూర్తిగా పునరుత్పాదక ఇంధన వనరుల ఆధారంగా తయారయ్యే ఈ ఇంధనం పర్యావరణానికి ఏమాత్రం హాని కలిగించదు. ప్రపంచ దేశాలు కర్బన ఉద్గారాల తగ్గింపు లక్ష్యంగా పెట్టుకున్న ప్రస్తుత తరుణంలో, గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమోనియా భవిష్యత్ ఇంధనాలుగా ప్రాధాన్యం సంతరించుకున్నాయి. కాకినాడ పోర్టుకు కేవలం ఒక కిలోమీటర్ దూరంలోనే ఈ ప్లాంట్ ఉండటం వల్ల, ఇక్కడ ఉత్పత్తి అయ్యే గ్రీన్ అమోనియాను ప్రపంచ దేశాలకు ఎగుమతి చేసేందుకు అద్భుతమైన అవకాశం ఉంటుంది. ఇప్పటికే ఏఎమ్ గ్రీన్ సంస్థ జర్మనీకి చెందిన యూనిపర్ ఎస్ఈతో ఒప్పందం కూడా కుదుర్చుకుంది. ఈ ప్రాజెక్టుతో పాటే, కాకినాడలోనే సుమారు రూ.2,000 కోట్ల వ్యయంతో 2 గిగావాట్ల సామర్థ్యం గల ఎలక్ట్రోలైజర్ తయారీ యూనిట్‌ను కూడా ఏఎమ్ గ్రీన్ సంస్థ ఏర్పాటు చేస్తోంది. మలేషియాకు చెందిన పెట్రోనాస్, సింగపూర్ జీఐసీ, యూఏఈకి చెందిన ఏడీఏఐ వంటి అంతర్జాతీయ సంస్థల భాగస్వామ్యంతో రూపుదిద్దుకుంటున్న ఈ ప్రాజెక్టు.. ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచ హరిత ఇంధన పటంలో కీలక స్థానంలో నిలపనుంది.

## గిరిజన గ్రామం అణుకులో హోంమంత్రి

-మొదటిపేజీ తరువాయి

కోల్పోయినట్లు గిరిజనులు గుర్తుచేశారు. ఇప్పుడు రోడ్డు మంజూరు చేయించినందుకు మంత్రి అనితకు వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

**పేరుపేరునా పలకరిస్తూ..**

గ్రామంలోని పరిదేశమ్మ తల్లి ఆలయాన్ని మంత్రి అనిత దర్శించుకున్నారు. గిరిజనులతో ముఖాముఖి సంభాషణ జరిపి, వారి సమస్యలను వివరంగా తెలుసుకున్నారు. అక్కడి ప్రజలను పేరుపేరునా పలకరించి వారి యోగక్షేమాలు అడిగారు. చిన్నారులతో ఆడుకుని.. వారికి పుస్తకాలు, గిరిజనులకు సంక్రాంతి కానుకలు అందజేశారు. గిరిజనులకు స్వయంగా భోజనాలు వడ్డించి, తన కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేశారు అనిత. మంత్రి కుమారుడు నిఖిల్.. అణుకు యువకులకు క్రికెట్ కిట్లు, స్పోర్ట్స్ టీషర్టులు అందజేశారు. మంత్రి అనిత, కుమారుడు నిఖిల్‌తో పాటు కుటుంబ సభ్యులు ఆ గ్రామ యువకులతో కలిసి వాలీబాల్ ఆడారు. అనంతరం.. చిన్నారుల డ్యాన్స్‌ను అభినందించారు. గిరిజనులు పండించిన కూరగాయలు, పంటలను మంత్రికి అణుకు ప్రజలు బహూకరించారు.

**సంతోషంగా ఉండాలి: హోంమంత్రి**


గ్రామస్థులతో మాట్లాడిన మంత్రి అనిత మాట్లాడుతూ.. 'మీతో ప్రశాంతంగా పండుగ చేసుకోవాలని ఇక్కడకు వచ్చాను. మీ అందరితో కలిసి పండుగ చేసుకోవడం నా పూర్వజన్మ సుకృతం. నా పిల్లలను కూడా తీసుకువచ్చాను. మీ గ్రామానికి ఏమి కావాలో అన్నీ చేస్తాను. రూ. 2.50 కోట్లతో రోడ్డు మంజూరైంది. సంబంధిత ఆర్డర్ కాపీతోనే వచ్చాను. మీరంతా సంతోషంగా ఉండాలి. పిల్లలు చక్కగా చదువుకోవాలి. మంచి ఉద్యోగాలు చేయాలి' అని హోంమంత్రి చెప్పారు.

**అధికారులకు ఆదేశాలు..**

2014 నుంచి 2019 వరకు ఈ గ్రామంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, ఇప్పుడు రేషన్ డిపో ఏర్పాటు చేస్తున్నామని అనిత అన్నారు. త్వరలో సెల్ టవర్ స్థాపన చేస్తామని తెలిపారు. గ్రామంలో 20 మంది పిల్లలు ఇంటర్, డిగ్రీ వరకు చదివారన్న ఆమె.. ఇద్దరు ఆడపిల్లలు డిగ్రీ చదువుతుండటం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. అంతేకాకుండా.. అణుకు గ్రామంలో ఒక్కో ఇంటికి ఒక బాత్‌రూమ్ నిర్మాణం చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారామె.

## పదవీ గండం

## తెరపైకి కొత్త నేతలు




**నెల్లూరు :** కూటమి ప్రభుత్వం ఏర్పాటయి రెండేళ్ల సమయం దగ్గరపడుతున్న కొద్దీ కొందరు మంత్రుల్లో టెన్షన్ ఎక్కువగా ఉంది. ప్రధానంగా ఇద్దరు మంత్రుల్లో టెన్షన్ ఎక్కువగా కనపడుతుంది. ఇద్దరు మంత్రులు ఇప్పుడు ఏ విషయంలోనూ వెనక్కు తగ్గడం లేదు. ఇప్పటి వరకూ కొంత మౌనంగా ఉన్నప్పటికీ త్వరలో జరిగే మంత్రి వర్గ విస్తరణలో తమ పదవికి గండం ఏర్పడుతుందనుకున్నారో.. ఏమో..ఈ ఇద్దరు మాత్రం తరచూ మీడియాలో కనిపిస్తున్నారు. ప్రధానంగా విపక్ష నేత వైఎస్ జగన్ పై విమర్శలు చేయడంలో వీరిద్దరూ ముందుంటున్నారు. నిన్న మొన్నటి వరకూ వంగలపూడి అనిత లేకుంటే.. నిమ్మల రామానాయుడు, అచ్చెన్నాయుడు వంటి వారు మాత్రమే ఎక్కువ విమర్శలు చేసేవారు. ఇక నారాయణ సరేసరి.తాజాగా ఈ జాబితాలోకి మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి, సవిత చేరిపోయారు. ఏవిషయంలోనూ వీరు వెనక్కు తగ్గకుండా తాము జగన్ ను విమర్శించడంలో ముందున్నామని చెప్పకనే చెబుతున్నారు. ఆనం రామనారాయణరెడ్డి దేవదాయ శాఖ కు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. నిన్న మొన్నటి వరకూ ఆయన శాఖపై మాత్రమే స్పందించేవారు. కానీ మంత్రివర్గ విస్తరణలో ఆనం ను తప్పించి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డికి కానీ, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పేర్లు వినిపిస్తున్నాయి. మరొకవైపు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి కూడా మంత్రి పదవి ఆశిస్తున్నారు. ఈ నేపథ్యంలో నెల్లూరు నుంచి ఆనంను తప్పించి వీరిలో ఒకరికి చంద్రబాబు కేబినెట్ లో స్థానం కల్పించే ఛాన్స్ ఉందన్న ప్రచారం తో ఆనం అలెర్ట్ అయినట్లు కనపడుతుందిఇక మరొక మంత్రి ఉమ్మడి అనంతపురం జిల్లాకు చెందిన సవిత కూడా ఈ మధ్య కాలంలో యాక్టివ్ గా ఉన్నారు. సవిత నిన్న మొన్నటి వరకూ పెద్దగా మీడియాలోకనిపించలేదు. బీసీ సంక్షేమ శాఖ మంత్రిగా ఉన్న సవిత పదవికి గండం పొంచి ఉందని ప్రచారం జరుగుతుంది. అనంతపురం జిల్లాలో సీనియర్ నేతలున్నప్పటికీ వారిని కాదని కొత్తగా ఎమ్మెల్యేగా ఎన్నికైన సవితకు తొలిదఫా లో మంత్రి పదవి లభించింది. అయితే ఆమె కొన్ని వివాదాలకు కూడా కారణమయ్యారు. సవిత పనితీరుపై పార్టీ నాయకత్వం కూడా గత కొంత కాలంగా సంతృప్తి కరంగా లేకపోవడంతో ఆమెను కేబినెట్ నుంచి విస్తరణలో తప్పిస్తారని అంటున్నారు. సవిత స్థానంలో కాల్వ శ్రీనివాసులు పేరు వినిపిస్తుంది. పయ్యావుల కేశవ్ ను అలాగే ఉంచి సవితను తప్పిస్తారన్న ప్రచారం పెద్దయెత్తున జరుగుతుండటంతో ఆఆమె కూడా ఇటీవల కాలంలో యాక్టివ్ అయ్యారు. మరి చివరకు చంద్రబాబు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారన్నది చూడాలి.


# బయనపల్లె లో సంక్రాంతి ముగ్గులపోటీలు

– విజేతలకు బహుమతులు ప్రధానం









**బద్వేల్, జనవరి 16, (ప్రజా జ్యోతి న్యూస్) :** బద్వేల్ మండలం బయనపల్లె లో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని గ్రామస్తుల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు.మొదటి బహుమతి అనిత, రెండవ బహుమతి తేజ, మూడవ బహుమతి కృష్ణవేణిలు గెలుపొందారు. ముగ్గుల పోటీల కు వైద్యాధికారి నరసింహారెడ్డి, ఆర్యవై శ్య మహాసభ ఉపాధ్యక్షురాలు కొండపల్లి శ్రీదేవి, ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు లలితమ్మ, ట్రెజరర్ ధనమ్మ లు జడ్జిమెంట్లు గా వ్యవహరించారు. ముగ్గుల పోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కన్సోలేషన్ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వైద్యా ధికారి నరసింహారెడ్డి,టీచర్ పోలిరెడ్డి లు మాట్లాడుతూ తెలుగు సంస్కృతిని కాపాడుతూ, మహిళల్లో ఐక్యతను పెంపొందించేందుకు ఇలాంటి పోటీలు దోహదపడతాయన్నారు . అనం తరం జరిగిన మ్యాజిక్ షో,సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.మన సంస్కృతి, సంప్ర దాయాలను ప్రతిబింబించేలా నిర్వహించిన ఈ పోటీల్లో యువత, మహిళలు, పిల్లలతో ఊరంతా సంక్రాంతి కళ సంతరించుకున్నది. మహిళలు ఉత్సాహంగా పాల్గొని ముగ్గులు వేశారు.

# విద్యార్థులకు వేమన సేవాతి పోటీలు!

**జనవరి 16 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** వేమన సేవా సమితి ఆధ్వర్యంలో 18.01.2026 ఆదివారం రోజున అనిబిసెంట్ పురపాలక ఉన్నత పాఠశాల ఆవరణలోని గ్రంథాలయంలో ఉదయం 9:30 నిముషములకు విద్యార్థిని విద్యార్థులకు పోటీలు నిర్వహించనున్నాము.9,10 తరగతుల వారికి వేమన చిత్రలేఖనం; 6,7,8 తరగతుల వారికి రెండు వేమన పద్యాలు రాగ యుక్తంగా చెప్పి తాత్పర్యాన్ని వివరించాలి. విజేతలకు ప్రథమ,ద్వితీయ,తృతీయ బహుమతులతో పాటు పాల్గొన్న విద్యార్థులందరికీ ప్రోత్సాహక బహుమతులు అందజేస్తామని అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మురికూటి సూర్య నారాయణ రెడ్డి,గజ్జల వెంకటేశ్వర రెడ్డి, కోశాధికారి జిఅబశ్రీశ్రీ.యన్.సాయికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

# వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే నేనే... వీరశివ!



**జనవరి 16 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కమలాపురం నియోజకవర్గం బరిలో ఎమ్మెల్యే గా పోటీ చేస్తానని తానే ఎమ్మెల్యేగా గెలుస్తా నని మాజీ ఎమ్మెల్యే వీరశివారెడ్డి ఘాటుగా స్పందించారు. స్వగ్రామం కోగటంలో పర్య టించిన మాజీ ఎమ్మెల్యే వీరశివారెడ్డి మన ఊ రు మన పండుగ కార్యక్రమంలో ఎమ్మెల్యే చైతన్యరెడ్డి, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు నరసింహారెడ్డి మాట్లాడిన తీరుపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. తాను ఎప్పుడో స్థలాలు ఇప్పించి ఇండ్లు కట్టించిన వారికి తాజాగా పట్టాలు పంపిణీ చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. తన హయాంలో కోగటం గ్రామాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేశానని ఇప్పుడు కొందరు తమ రాజకీయ స్వార్థం కోసం ప్రజలను తప్పుదోవ పట్టిస్తు న్నారన్నారు. తన వల్ల అన్నివిధాలా లబ్ధి పొంది తాత్కాలిక ప్రయోజనం కోసం వెన్నుపోటుకు దిగుతున్న వారికి భవిష్యత్తులో తగిన గుణపాఠం చెప్తానని తీవ్రంగా హెచ్చరించారు.

# సుదీర్ఘకాలంగా ఎమ్మెల్యే సోమిరెడ్డి వెంట కొత్తపల్లి సోదరులు.



**ముత్తుకూరు, జనవరి 16( ప్రజా జ్యోతి) :** సుదీర్ఘకాలంగా రాజకీయాల్లో సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పట్ల అంకితభావం, విశ్వసనీయత చూపుతూ ఆయన వెంటే బ్రహ్మ దేవి అధికార పార్టీ నాయకులు కొత్తపల్లి రమేష్ కుమార్ శర్మ, కొత్తపల్లి సాయి వెంకట సుబ్రహ్మణ్యం నడుస్తున్నారు. సాంప్రదాయపదంగా వస్తున్న ఆచారాన్ని పాటిస్తూ పండుగ సంబరాల్లో భాగంగా శాసనసభ్యులు సోమిరెడ్డిని కలిసి ఆత్మీయంగా పండుగ శుభాకాంక్షలు తెలియజేశామని కొత్తపల్లి సోదరులు శుక్రవారం ప్రజా జ్యోతి కి తెలియజేశారు. ఎమ్మెల్యే సోమిరెడ్డి క్షేమంగా ఉండాలని ఆకాంక్షించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు ఉన్నారు

## ఎమ్మెల్యే సోమిరెడ్డి కృషితో రైతుల పొలాలకు ఇనుప కంచె.



**ముత్తుకూరు ,జనవరి 16( ప్రజా జ్యోతి) :** సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కృషి వల్ల కృష్ణపట్నం రైతాంగానికి సమస్యకు పరిష్కారం దొరికింది. గ్రామానికి సమీపంలో చివరి భాగాన రోడ్డు వెంబడి పంట పొలాలకు రక్షణ చర్యలు జరిగినాయి. వరి పంట వేసేటప్పుడు పశువులు పొలాల్లో వచ్చి పంటను ధ్వంసం చేస్తున్నాయని ఎమ్మెల్యేకు రైతులు మొరపెట్టుకోగా అదాని ఫౌండేషన్ ద్వార ఇనుప కంచె పనులు చేయించినారు. సుమారు 300 మీటర్లు వరకు ఈ పనులు పూర్తికాగా రాళ్ళను మాత్రం రైతులు నాటుకున్నారు. స్థానిక అధికార పార్టీ నాయకులు రాగాల శివకృష్ణ సమక్షంలో ఈ పనులు జరిగినాయి. రైతులకు మేలు చేసిన ఎమ్మెల్యే సోమిరెడ్డికి రైతులు ధన్యవాదాలు తెలిపారు.

# కూటమి ప్రభుత్వ దృష్టికి వినోదం రాష్ట్ర ప్రజల మనుగడకు ప్రమాదం - రాచమల్లు

**జనవరి 16 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** ఈ సంక్రాంతి పేదవాడికి పచ్చడి మెతుకులు అధికార పార్టీ నాయకులకు మద్య మాంసాదులు విందు వినోదాలతో విలాసవంతమైన పండుగగా మారింది తప్ప, రాష్ట్రంలో ఈ మూడు రోజులు జరిగిన కూటమి ప్రభుత్వ నాయకుల వినోదం రాష్ట్ర ప్రజల వినాశనానికి దారి తీస్తున్న పరిస్థితులకు ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలని వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి స్థానిక ఆయన నివాసంలో విలేకరుల సమావేశంలో విమర్శించారు. శక్తికి మించిన అప్పులపాలై ఆత్మహత్యలకు దారితీసేదా? మీరు చెప్పిన వినోదం అని ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే తీవ్రస్థాయిలో మండిపడ్డారు. మీరు చెప్పిన వినోద కర సంక్రాంతి అంటే తెలుగువారి సంప్రదాయాలను అవలంబించడం అని కోస్తా ప్రాంతంలో సంక్రాంతి మరో గోవాను తలపిస్తుందన్నారు. అధికార పార్టీ నాయకులకు ముఖ్యమంత్రి స్వయంగా అండగా ఉంటే పోలీసుల పాత్ర కేవలం ప్రేక్షక పాత్రగా మిగిలిపోయిందన్నారు. కడప జిల్లాలో లేని గోదావరి సంప్రదాయాలు కోడి పందాలు జూదం లాంటి వాటిని జిల్లాకు పరిచయం చేసిన ఘనత తెదేపా నాయకులకే చెల్లుతుందని తీవ్రస్థాయిలో విమర్శించారు. చంద్రబాబు కుమారుడు లోకేష్ రాష్ట్రంలో కీలక పాత్ర పోషించడం మొదలైనప్పటి నుంచి రాష్ట్రం సర్వనాశనం అయిందని ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే తీవ్రస్థాయిలో మండిపడ్డారు. జగన్ తండ్రిని మించిన తనయుడు అయితే లోకేష్ తన చేతగానితనంతో తండ్రిని మంచివాన్ని చేసిన తనయుడు అయ్యాడని చంద్రబాబుకు ఎలాగో మంచి పేరు లేదు ఆ పేరును ఇంకాస్త దిగజార్చిన గొప్పదనం లోకేష్ ది అని, ఈ సంవత్సర కాలంలో రాష్ట్రం తెదేపా పాలనలో అవినీతిలో ప్రథమ స్థానం లో నిలిచిందని చెప్పడానికి ఏమాత్రం సందేహం లేదని, ఈ సంక్రాంతికి కడపలో ఇప్పటివరకు లేని సాంప్రదాయాన్ని దుర్ వ్యసనాలను దగ్గరుండి తెదేపా నాయకులు నడిపిస్తుంటే పోలీసులే ప్రధాన ప్రేక్షకుల్లాగా మిగిలిపోయారని తీవ్రస్థాయిలో విమర్శించారు. ఈ సంక్రాంతికి జూదమాడి నష్టపోయి ఎవరైనా ఆత్మహత్యలకు పాల్పడితే చంద్రబాబు అలాగే కూటమి ప్రభుత్వానిదే బాధ్యత అని వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్ల శివప్రసాదరెడ్డి పత్రిక ముఖంగా తీవ్రస్థాయిలో విమర్శించారు.



# శ్రీ సీతారాముల కృపతో చారిత్రక ఆలయ అభివృద్ధికి శ్రీకారం

గౌరీదేవిపేట(గన్నేరుకొయ్యపాడు)లోని రామాలయ అభివృద్ధికి గ్రామస్తుల సేవా సంకల్పం

మైక్ సెట్ విరాళంగా అందజేసిన గన్నవరం వాసి మద్దిబోయిన వీర ప్రకాష్

ఆలయ అభివృద్ధికి అందరూ తోడ్పడాలని పిలుపు

**ఎటపాక, జనవరి 16 (ప్రజాజ్యోతి):**ఎటపాక మండలం గౌరీదేవిపేట పంచాయతీ పరిధిలోని గన్నేరుకొయ్యపాడు గ్రా మంలో వేంచేసి ఉన్న చారిత్రక ప్రసిద్ధ శ్రీ సీతా రామచంద్ర స్వామి ఆలయ అభివృద్ధి పనులకు శుభారంభం పలికారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని,స్వామివారి కృపతో గ్రామస్తులందరూ ఏకమై ఆలయ పురోభివృద్ధికి శ్రీకారం చుట్టారు. ఆలయ అభివృద్ధిలో భాగంగా గన్నవరం గ్రామానికి చెందిన మద్దిబోయిన వీర ప్రకాష్ తన వంతు సహాయంగా ఆలయానికి ఒక మైక్ సెట్‌ను విరాళం గా అందజేశారు. అదేవిధంగా మరికొంత మంది దా తలు తమ భక్తిని చాటుకుంటూ నగదు రూపంలో విరాళాలు ప్రకటించారు.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు,భక్తులు వీర ప్రకాష్ కు అభినందనలు తెలియజేశారు.ఆయన సేవలు ఇతర భక్తులకుఆదర్శనీయమనికొని యాడారు.వీర ప్రకాష్ కుటుం బం పై స్వామివారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాం క్షిం చా రు.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ.పాత గౌరీ దేవిపేట గ్రామంలోని ఎంతో చరిత్ర కలిగిన ఈ రామాల యా న్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు భక్తు లు, దాత లు స్వచ్ఛందంగాముందుకు రావాలనికోరారు. అందరిసహకారంతోనేఆలయపునరుద్ధరణసాధ్యమవుతుందనివారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, భక్తు లు పాల్గొన్నారు.



# సీపీయం పార్టీ,ఐద్వా,డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఘనంగా ముగ్గుల పోటీలు





**డోన్ ప్రజా జ్యోతి :** సకల సంపదల సిరుల పండుగగా ప్రసిద్ధిగాంచిన సంక్రాంతి పండుగ సందర్భంగా సాంప్రదాయాలకు సాంస్కృతికి చిహ్నంగా ప్రజలందరూ సుఖ సంతోషాలతో జరుపుకునే సంక్రాంతి పండుగ సందర్భంగా డోన్ పట్టణంలో భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సి స్టు సీపీయం, అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా, అఖిల భారత ప్రజాతంత్ర యువజన సమైక్య డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో మహిళలతో ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వ హించడం చాలా సంతోషదగ్గమని నక్కీ శ్రీకాంత్,ఐద్వా నాయ కురాలు షేమిమ్ బేగం,డివైఎఫ్ఐ మండల కార్యదర్శి నక్కిహరి తెలిపారు. శ్రీరామనగర్ కాలనీ లో నిర్వహించిన ఈ ముగ్గుల పోటీలలో మహిళలు చాలా సంతోషంతో,ఉత్సాహంగా పా ల్గొని రంగు రంగుల ముగ్గులతో శోభ యామానం చేశారు. ఉత్సాహంగా పెద్ద ఎత్తున మహిళలు పోటీలో పాల్గొన్నారు. ముగ్గుల పోటీలలో గెలుపొందిన మహిళలకు మొదటి బహుమతి యుటిఎఫ్ నాయకులు మాణిక్యం శెట్టి, రామ్మూర్తి, సుబ్బరాయుడు, అబ్దుల్ లతీఫ్,గోపాల్ వారు అం దజేశారు, రెండో బహుమతి మద్రి సరళ,నక్కీ లావణ్య, ఇర్ఫాన వారు అందజేశారు,మూడో బహుమతి ఐద్వా నాయకురాలు షేమిమ్ బేగం,సిరిన,మాధవి, బిబి,సూర్య పద్మావతి వారు అందజే శారు,నాలుగో బహుమతి సిపిఎం మండల కార్యదర్శి రామాం జనేయులు,సిఐటియు నాయకులు శివరాం,చిన్న రహిమాన్ అందజేశారు,ఐదో బహుమతి డివైఎఫ్ఐ మండల కార్యదర్శి నక్కి హరి,దొరపల్లె రామలింగం వారు అందజే శారు, వీరితో పాటు ఈ ముగ్గుల పోటీలో పాల్గొన్న ప్రతి మహి ళలకు పోత్స హక బహుమతులు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సీపీయం పార్టీ పట్టణ కార్యదర్శి నక్కిశ్రీకాంత్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సంక్రాంతి సంబరాల పండగ సందర్భంగా మహిళలను కుల మతాల అతీతంగా కలిసిమెలిసి ఆనందపరి చే విధంగా ముగ్గుల పోటీలు నిర్వహించడం చాలా ఆనందో త్సవంగా ఉందని ఇలాంటి కార్యక్రమా లలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనాలని వారు తెలిపా రు.ముగ్గుల పోటీలను తిలకించేం దుకు వివిధ కాలనీలలోని ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

# భక్తిశ్రద్ధలతో గోమాతను పూజిస్తున్న మహిళా భక్తులు

గోమాతను పూజిస్తే సకల శుభాలు కలుగుతాయి.

నగేష్ శర్మ



**ముత్తుకూరు. జనవరి 16 (ప్రజా జ్యోతి ) :** హిందూ సంప్రదాయంలో భాగంగా భక్తులు ఆరాధ్య దైవంగా పూజించే గోమాత లో సకల దేవతలు కొలువుతీరి ఉంటారని అట్టి గోమాతని పూజిస్తే ముక్కోటి దేవతలను పూజించిన పుణ్యం కలుగుతుందని సర్వ దోషాలు నివారణతో పాటు సకల శుభాలు కలిగి అష్ట ఐశ్వర్యాలు సిద్ధిస్తాయని ఆలయ ప్రధాన అర్చకులు గూడలి నగేష్ శర్మ భక్తులకు తెలియజేశారు. శుక్రవారం కృష్ణపట్నం గ్రామం దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిధిలోని శ్రీ కామాక్షి దేవి సమేత శ్రీ సిద్దేశ్వర స్వామి వారి ఆలయంలో కనుమ పండగ లో భాగంగా గోపూజ కార్యక్రమం జరిగింది. ఆలయ పూజారి స్వామి అమ్మవార్లకు విశేష అలంకరణతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శంకర్ శర్మ.మనోజ్ శర్మ.షణ్ముఖ శర్మలు పై కార్యక్రమంలో పాల్గొని సహాయ సహకారాలు అందించారు. తదుపరి ఆలయ ప్రాంగణంలో సాంప్రదాయ బద్ధంగా మేళ తాళాలు వేదమంత్రాలు నడుమ గోవులకు గోపూజ కార్యక్రమం జరిగింది. ఆలయాల ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గిరి కృష్ణ. చైర్మన్ మామిడాల శ్రీనివాసులు కార్యక్రమాలను జరిపించారు. మహిళా భక్తులు భక్తిశ్రద్ధలతో పసుపు.కుంకుమ. పుష్పాలతో దేవతా స్వరూపమైనటువంటి గోమాతలను పూజించి భక్తిని చాటారు. గోవును పూజిస్తే కలుగు శుభఫలితాలు పై ఆలయ పూజారి భక్తులకు వివరించారు. భక్తులకు తీర్థ ప్రసాదాల వినియోగం జరిగింది. అనంతరం స్వామివారి గ్రామోత్సవం నిర్వహించారు. ప్రత్యేక అలంకరణలో సిద్దేశ్వర స్వామి ఊరేగింపుగా బయలుదేరి భక్తులకు దర్శనమిచ్చాడు. మహిళా భక్తులు కాయా కర్పూరం సమర్పించి తమ మొక్కులు తీర్చుకున్నారు ఈ కార్యక్రమంలో గూడలి మధుసూదన్ శర్మ మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు


# హిందూ సాంప్రదాయాలు విలువలు పై పిల్లల్లో అవగాహన బాధ్యత తల్లి తండ్రులదే.

రాగాల శివకృష్ణ

**ముత్తుకూరు జనవరి 16 (ప్రజాజ్యోతి ) :** సనాతన ధర్మంలో భాగంగా హిందూ సాంప్రదాయాలు ప్రత్యేక స్థానం కలిగి ఉన్నాయని తెలుగుజాతి గొప్పదనం సంప్రదాయాలు.విలువలు పై పిల్లల్లో అవగాహన పెంపొందించాల్సిన బాధ్యత తల్లి తండ్రుల పై ఎంతైనా ఉందని మండల తెలుగుయువత కమిటీ అధ్యక్షుడు రాగాల శివకృష్ణ ఆశాభావం వ్యక్తం చేశారు. శుక్రవారం కృష్ణపట్నం గ్రామంలోని రాగాల నివాసంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని కనుమ సంబరాలు సాంప్రదాయబద్ధంగా ఘనంగా జరిగాయి. మహిళలు రంగు రంగుల రంగవల్లి ముగ్గులు వేసి తెలుగు జాతి ప్రాముఖ్యతను చాటారు అభిమానులు కార్యకర్తలు ఆయన నివాసం చేరుకుని పూలమాలలు వేసి శాలువాలు తో సన్మానించి సంక్రాం తి. కనుమ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం తెలుగు యువత నాయకుడు శివకృష్ణ మాట్లాడు తూ తెలుగువారి గొప్పదనం.సంస్కృతి. సాంప్రదా యాలు విలువలు ప్రాము ఖ్యతను పాట ిస్తూ కుటుంబ సభ్యుల తో కలి సి పండుగలు జరుపుకోవటం శుభ పరిణా మం అని ఆయన హర్షం వ్య క్తం చేశారు అదేవి ధంగా యువత మంచి ఆలో చనలతో గురువులను పెద్దలను గౌరవి స్తూ సేవా భావాలు కలిగి తమ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ఆయన ఆకాం క్షించారు. స్థానిక ప్రజ లందరి కీ సంక్రాంతి. కనుమ పండు గల శుభాకాంక్షలు తెలి యజే శారుఈ కార్య క్ర మంలో వెంకటసుబ్బయ్య. ముంగర రాఘవ. మొలకయ్య. మహీధర్ తదితరులు పాల్గొన్నారు



# కేశ ఖండన కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి



**గుంతకల్లు జనవరి 16 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని భాగ్య నగర్ నందు కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ అలం నవాజ్ స్వగృహం నందు ఆయన మనవరాలు కేశ ఖండన కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు వై. మధుసూదన్ రెడ్డి మరియు అనంతపురం సిటీ అధ్యక్షుడు షేక్ ఇమామ్,జిల్లా జనరల్ సెక్రెటరీ నబీ రసూల్, జనరల్ సెక్రెటరీ ఖాదర్ వలీ, వైస్ ప్రెసిడెంట్ ఫిరోజ్ అలీ ఖాన్, ఎం మహేంద్ర మరియు గోపాల్ గోపి, రహమతుల్లా మరియు కాంగ్రెస్ కార్యకర్తలు సీనియర్ నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం రెండవసారి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులుగా వై.మధుసూదన్ రెడ్డి కి మరియు అనంతపురం నగర అధ్యక్షులు షేక్ ఇమామ్ కి పదవులు వచ్చిన సందర్భం గా వారు ఇరువురికి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసి వారికి ఘనంగా సన్మాన కార్యక్రమం చేయడం జరిగిన ది.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఫెలోషిప్ జాతీయ అవార్డు గ్రహీత కేఎల్ స్వామి దాస్ మాదిగ కి, జర్నలిస్టుల ఘన సన్మానం

**గుంతకల్లు జనవరి 16 (ప్రజా జ్యోతి):** ప్రతినిత్యం బ్యూరో చీఫ్ చలపతి జర్నలిస్ట్ ఆధ్వర్యంలో పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, విగ్రహం ముందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఫెలోషిప్ జాతీయ అవార్డు గ్రహీత కేఎల్ స్వామి దాస్ మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కి, జర్నలిస్టుల ఘన సన్మానం, ప్రతినిత్యం బ్యూరో చీఫ్ చలపతి మాట్లాడుతూ గుంతకల్లు మండలం కసాపురం గ్రామానికి చెందిన కేఎల్ స్వామి దాస్ మాదిగ కి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఫెలోషిప్ జాతీయ అవార్డు ను దేశ రాజధాని ఢిల్లీలో భారతీయ దళిత సాహిత్య అకాడమీ ఫౌండర్ అధ్యక్షులు డాక్టర్, సుమనాక్ష ర్ వారి చేతుల మీదుగా అవార్డు ప్రదానం చేయడమైన ది. నిరంతరం ప్రజల పక్షాన, ఎస్సీ వర్గీకరణ కోసం మాదిగ జాతి పక్షాన గళం విప్పిన నాయకుడు, కేఎల్ స్వామి దాస్ మాదిగ అంటూ,గల్లీ నుండి ఢిల్లీ వరకు ఉద్యమిస్తు న్న సామాజిక సమానత్వం కోసం అణగారిన వర్గాల అభి వృద్ధి కోసం నిరంతరం, సామా జిక న్యాయం కోసం పాటుప డు తున్న ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్య దర్శి కేఎల్ స్వామిదాస్ మాదిగ అంటూ పేర్కొన్నారు. జర్నలి స్టులు కర్నూలు ప్రతినిత్యం బ్యూరో చీఫ్ చలపతి, మిత్ర బృందం ఘనంగా సన్మానించ డం జరిగింది. ఈ కార్యక్రమం లో హొలగుంద విలేఖరి నాగ రాజు, ఆలూరు జర్నలిస్ట్ గో వింద రాజులు,ప్రతినిత్యం బ్యూ రో చీఫ్ హెచ్ చలపతి, పౌర హక్కుల సంఘం, అనంత పు రం జిల్లా నాయకులు వి. ఆదినారాయణ, ఎస్సీ ఎస్టీ జేఏసీ కార్యదర్శి జన్నే మస్తానయ్య, ఏపీ ట్రాన్స్కో ఎస్సీ సంఘం నాయకులు దేవేంద్ర, ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు జయరాం మాదిగ, మండల యువసేన నాయకులు వన్నూరప్ప మాదిగ,బాబురావు మాదిగ, పెద్దన్న మాదిగ, మల్లికార్జున మాదిగ, రెడ్డి సంఘం నాయకులు చెన్నారెడ్డి, తదితరులు సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు.



# అమరాపురం పోలీస్ స్టేషన్‌కు కొత్త ఎస్సై వలి భాషకు ఘన స్వాగతం



**మడకశిర, (ప్రజా జ్యోతి) జనవరి 16: మడకశిర ఇన్చార్జ్ :** అమరాపురం మండల పోలీస్ స్టేషన్‌కు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై వలి భాషకి ఈరోజు మండల సింగిల్ విండో అధ్యక్షులు ఎన్. గణేష్ స్వాగతం పలుకుతూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మండల ప్రముఖులు ఎస్సై కి అభినందనలు తెలియజేశారు.టిఎన్టిసి కార్యదర్శి విరుపసముద్రం మంజన్న, డీలర్ సంఘం అధ్యక్షులు తిప్పేస్వామి, వలస పంచాయితీ కన్వీనర్ బిఎస్ నాగరాజు, గౌడనకుంట శివ తదితరులు ఎస్సై కి పుష్పగుచ్ఛాలు అందజేసి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. మండల శాంతి భద్రతల పరిరక్షణలో ఆయన సేవలు ఫలప్రదంగా కొనసాగాలని ఆకాంక్షించారు.

# మందలపల్లిలో ప్రజారోగ్యానికి ముప్పు

## కాలం చెల్లిన శీతల పానీయాల కలకలం

**మడకశిర , (ప్రజా జ్యోతి) జనవరి 16:మడకశిర ఇంచార్జ్ :** గుడిబండ మండలంలోని మందలపల్లి గ్రామంలో బేకరీలు, కేక్ హౌస్లు కాలం చెల్లిన శీతల పానీయాలను విక్రయిస్తున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ ఘటనపై గ్రామస్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.తాజాగా, అదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తి తన బంధువులతో కలిసి గ్రామంలోని ఓ బేకరీకి వెళ్లి శీతల పానీయాలు కొనుగోలు చేశారు. వాటిని తాగిన అనంతరం పిల్లలకు వాంతులు, పొట్ట నొప్పి వంటి అనారోగ్య లక్షణాలు కనిపించాయని బాధితులు తెలిపారు. పానీయాలపై ముద్రించిన తేదీలను పరిశీలించగా, అవి గడువు ముగిసినవని గుర్తించారు.దీనిపై బాధితుడు మాట్లాడుతూ, “పానీయం తాగిన వెంటనే పిల్లలకు అస్వస్థత కలిగింది. తాము దుకాణదారుని ప్రశ్నించగా, ‘మార్చి ఇస్తాను’ అంటూ నిర్లక్ష్యంగా స్పందించాడు. ఇది కేవలం మా కుటుంబానికి సంబంధించిన సమస్య కాదు. గ్రామంలోని మరెందరో పిల్లలు ఇలాంటి ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉంది,” అని ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామస్థులు మాట్లాడుతూ, “ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు తక్షణమే స్పందించాలి. బేకరీలపై తనిఖీలు నిర్వహించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి,” అని డిమాండ్ చేశారు.ప్రజారోగ్యాన్ని ప్రమాదంలోకి నెట్టే ఇలాంటి నిర్లక్ష్య చర్యలపై సంబంధిత ఆరోగ్య, పౌరసరఫరాల శాఖలు స్పందించి, తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు .





# అమ్మ కోసం కూలి పనికి చదువుకు దూరం!

## జర్నలిస్టు భార్య వైద్య ఖర్చులకు ఆర్థిక సహాయం.



ఎమ్మిగనూరు పట్టణానికి చెందిన జర్నలిస్ట్ లేట్ గోవర్ధన్ భార్య ఈశ్వరమ్మకు కాలు విరిగి వైద్యానికి చూపించుకోవడానికి సోమత లేక తీవ్ర ఇబ్బందులు పడుతు కూతురు ఇంటర్మీడి యట్ మొదటి సంవత్సరం చదువుతోంది మరోపక్క అమ్మకు కాలు విరగడంతో చదువు మానేసి కూలి పని చేస్తూ అమ్మను పోషిస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. స్పందించిన దాత కూతురు ముకుంద కి రియల్ ఎస్టేట్ వ్యాపారి అన్వర్ భాష ఆర్థిక సహాయం పాత ఎమ్మార్వో ఆఫీస్ ఆవరణంలో అందజేశారు.ఈ సందర్భంగా అన్వర్ భాష మాట్లాడుతూ కాలు విరిగి బాధపడుతూ మెరుగైన వైద్యం చేయించుకునేందుకు ఆర్థిక స్థోమత లేక బాధపడుతున్న కుటుంబ యజమానిని పోగొట్టుకున్న బాధిత కుటుంబ సభ్యులకు నావంతుగా ఈ ఆర్థిక సహాయాన్ని అందజేశానని తెలిపారు. అలాగే ఇంకా ఎవరైనా దాతలు ముందుకు వచ్చి వైద్య ఖర్చులకు సహకరించాలని వారు కోరారు.

# గంజాయి ముఠాకు మార్టూరు పోలీసుల భారీ షాక్

## భార్యాభర్తల ముసుగులో డ్రగ్స్ రవాణా

## కారులో తరలిస్తున్న 50 కేజీల గంజాయి స్వాధీనం -- ఇద్దరి అరెస్ట్



బాపట్ల జిల్లా మార్టూరు పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి రవాణాకు తెరపడింది. భార్యాభర్తలుగా నటిస్తూ కారులో అక్రమంగా గంజాయి తరలిస్తున్న ముఠాను మార్టూరు పోలీసులు చాకచక్యంగా అదుపులోకి తీసుకొని, 50 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసినట్లు బాపట్ల డీఎస్పీ జి.రామాంజనేయులు వెల్లడించారు.బెంగుళూరులో టాక్సీ డ్రైవర్‌గా పనిచేస్తున్న అబ్దుల్ అజీజ్, అతనితో కలిసి ప్రయాణిస్తున్న షేక్ ఏ సైడ్ ఫర్జానా బేగం, ఒడిశా--అరకు సరిహద్దు కొండ ప్రాంతాల నుంచి గంజాయిని సేకరించి, బెంగుళూరు నగరంలో విక్రయిస్తున్నట్లు పోలీసుల విచారణలో బయటపడింది. గతంలోనూ ఇదే తరహాలో గంజాయి రవాణా చేసినట్లు కీలక సమాచారం లభించింది.తాజాగా అరకు ప్రాంతంలో రూ.1.15 లక్షలకు 50 కేజీల గంజాయి కొనుగోలు చేసిన నిందితులు, కారులో ప్రత్యేకంగా తయారు చేసిన రహస్య గదిలో దాచిపెట్టి, ఎవరికీ అనుమానం రాకుండా భార్యాభర్తలుగా కనిపించేలా ప్రయాణం చేశారు. బెంగుళూరు వైపు తరలిస్తున్న సమయంలో ఈ ముఠాకు పోలీసుల వల పడింది.జిల్లా ఎస్పీ శ్రీ బి.ఉమామహేశ్వర్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, మార్టూరు సీఐ వై.శ్రీనివాసరావు నేతృత్వంలో బొల్లాపల్లి టోల్ ప్లాజా వద్ద వాహన తనిఖీలు నిర్వహించగా, ఖూ 01-ాఖీ 2743 నంబరు గల స్విఫ్ట్ డిజైర్ కారులో గంజాయి బయటపడింది.నిందితుల వద్ద నుంచి 25 గంజాయి ప్యాకెట్లు (మొత్తం 50 కేజీలు), మూడు సెల్‌ఫోన్లు, రూ.2,700 నగదు మరియు నేరానికి ఉపయోగించిన కారును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు చీణూా చట్టం కింద కేసు నమోదు చేసి, దర్యాప్తు కొనసాగిస్తున్నారు.డ్రగ్స్ అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపుతున్న మార్టూరు పోలీసుల పనితీరును జిల్లా ఎస్పీ, డీఎస్పీ అభినందించగా, ఆపరేషన్‌లో కీలకంగా వ్యవహరించిన పోలీస్ సిబ్బంది, ఈగల్ టీం సభ్యులకు ప్రత్యేక ప్రశంసలు అందించారు.

# కృష్ణవరంలో ముగ్గుల వర్ణాలతో మురిసిన సంక్రాంతి సంబరాలు!

## ముగ్గుల పోటీల్లో మహిళల ప్రతిభ పాటవాలు..


## విజేతలకు బహుమతుల ప్రధానం




**ఎటపాక,జనవరి 16,ప్రజాజ్యోతి:** ఎటపాక మండలంలోని కృష్ణవరం గ్రామంలో సంక్రాంతి పండుగ వేడుకలు కన్నుల పండువగా జరిగాయి.మహిళా ఉద్యోగులు, గ్రామస్తుల సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ఈ సంబరాలు గ్రామంలో పండుగ వాతావరణాన్ని నింపాయి. ఉపాధ్యాయులు చిచ్చడి శివ సాంబలక్ష్మి, కాక పూజితల నేతృత్వంలో వేడుకలు అత్యంత ఉత్సాహభరితంగా సాగాయి.పండుగను పురస్కరించుకుని మహిళలకు నిర్వహించిన ముగ్గుల పోటీలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. గ్రామంలోని మహిళలు, యువతులు రంగురంగుల ముగ్గులతో అలంకరించి తమ ప్రతిభను చాటారు.ఈ పోటీల్లో సరియం రాణి ప్రథమ బహుమతి సాధించగా, సున్నం స్వరూప ద్వితీయ, పద్దం పూజాశ్రీ తృతీయ బహుమతులను కైవసం చేసుకున్నారు.ముగ్గుల పోటీలతో పాటు పలు క్రీడా పోటీలను కూడా నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.”సంక్రాంతి అంటే కేవలం రైతుల పండుగ మాత్రమే కాదు, అది మహిళల సృజనాత్మకతకు అద్దం పట్టే ముగ్గుల పండుగ కూడా. ప్రతి ఏడాది ఇలాంటి పోటీలు నిర్వహించడం ద్వారా గ్రామంలోని మహిళల్లో ఉత్సాహం పెరుగుతోంది” అని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కాక రాజు, చిచ్చడి లక్ష్మణ్ ,గ్రామస్తులు,పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని వేడుకలను దిగ్విజయం చేశారు.

# దిగువ అహోబిలం చేరుకున్న జ్వాలా నరసింహస్వామి





**ఆళ్లగడ్డ శుక్రవారం 16 ప్రజా జ్యోతి న్యూస్ :** శ్రీ అహోబిల మఠం పరంపరాధీన శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానం, అహోబిలం పార్వేట ఉత్సవంలో భాగంగా శుక్రవారం రోజు ఎగువ అహోబిలం నుండి జ్వాలా నరసింహ స్వామి వారు దిగువ అహోబిలంకు చేరుకున్నారు. దిగువ అహోబిలంలో జ్వాలా నరసింహ స్వామి వారికి అదివన్ శఠగోప స్వామి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ ఉత్సవంలో ప్రధాన అర్చకులు కిడాంబి వేణు గోపాలన్ చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వి ఎల్ ఎన్ రామానుజన్, మనియార్ సౌమ్య నారాయణన్ అర్చకులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

## టోర్నమెంట్ విజేతలకు నగదు బహుమతులు.



**ముత్తుకూరు జనవరి 16( ప్రజా జ్యోతి) :** ముసువారిపాలెం గ్రామపంచాయతీ కొత్తపాలెం కేంద్రంగా నిర్వహించిన సర్వేపల్లి రాధాకృష్ణన్ వాలీబాల్ టోర్నమెంట్ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతుల ప్రధాన కార్యక్రమం శుక్రవారం జరిగింది. జనసేన పార్టీ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు పోటీలు నిర్వహించారు. వాలీబాల్ టోర్నమెంట్ పోటీలను జిల్లా స్థాయిలో ఏర్పాటు చేశారు. పోటీల్లో వివిధ గ్రామాల నుంచి 45 టీములు పాల్గొన్నాయి. ప్రథమ బహుమతిని ఎస్ ఆర్ బ్రదర్స్ సాధించగా ముత్తుకూరు కు చెందిన నారదాసు రవి 25 వేల రూపాయలు నగదు బహుమతి అందజేశారు. ద్వితీయ బహుమతిని కొత్తపాలెం టీం ఏఎంసీ డైరెక్టర్ గుమ్మినేని వాణి భవాని నాయుడు , గుమ్మినేని మదన్మోహన్, డాక్టర్ గుమ్మినేని సాగరేశ్వర్ సంయుక్తంగా 15000 రూపాయలను ఇవ్వడం జరిగింది. అదేవిధంగా మూడవ బహుమతిని10,000 రూపాయలును పినిశెట్టి మల్లికార్జున్ అందజేశారు. అరంపాలెంసాధించింది. కార్యక్రమంలోజనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## పరుగు పందెం పోటీలు.



**రుద్రవరం ప్రజా జ్యోతి న్యూస్ జనవరి 16 :** రుద్రవరంలో వెలసినశ్రీ భాస్కర నందీశ్వర స్వామి మరియు శ్రీ రమా సత్యనారాయణ స్వామి వార్ల పార్వేట ఉత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా యువకులకు పరుగు పందెం పోటీలు అత్యంత ఉత్సాహభరితంగా నిర్వహించారు. రెండు విడతలుగా జరిగిన ఈ పోటీలలో, మొదటి విడతలో 11 మంది యువకులు పాల్గొనగా బోయలకుంట్ల ప్రతాప్ విజేతగా నిలిచి అందరి ప్రశంసలు అందుకున్నారు. అనంతరం జరిగిన రెండవ విడత పందెంలో 18 మంది పోటీ పడగా, పోలా నందు వేగంగా పరుగెత్తి విజయాన్ని కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా విజేతలకు ఆలయ కమిటీ వారు బహుమతులను ప్రదానం చేశారు. మొదటి బహుమతిని శ్రీ భాస్కర నందీశ్వర స్వామి దేవస్థానం తరఫున, రెండవ బహుమతిని శ్రీ రమా సత్యనారాయణ స్వామి దేవస్థానం తరఫున అందజేశారు. ఈ ఉత్సవంలో ఆలయ నిర్వాహకులు ఏరువాకిష్టమూర్తి, గంగిశెట్టి రమేష్ గ్రామ పెద్దలు భక్తులు పాల్గొన్నారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం....

## వైసిపి నాయకులు సవరం నాగ ముని





**రుద్రవరం జనవరి 16 ప్రజా జ్యోతి న్యూస్ :** క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం కలుగుతుందని వైసీపీ నాయకులు సవరం నాగముని అన్నారు. హరినగరం గ్రామంలో కబడ్డీ పోటీలు నిర్వహించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహించిన కబడ్డీ పోటీలలో పాల్గొన్న యువకులకు వైఎస్ఆర్సిపి నాయకులు సవరం నాగ ముని టీ షర్టులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో యువకులు క్రీడల పట్ల ఆసక్తి చూపాలన్నారు. క్రీడలు ఆడటం వల్ల మానసిక ఉల్లాసం తో పాటు క్రమశిక్షణ, మంచి నడవడిక, స్నేహం కలుగుతాయి అన్నారు. క్రీడలను ప్రోత్సహించడంలో తాము ఎప్పుడు ముందుంటామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## 17.న అరకు వ్యాలీలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రజా వేదిక కార్యక్రమం

### సమస్యలపై ఫిర్యాదు చేసేవారు ఆధార్ కార్డు జిరాక్స్ జతపరచాలి.

**అనంతగిరి మండలం. జనవరి 16.**



: ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్. అల్లూరి సీతారామరాజు జిల్లా. అరకు నియోజకవర్గం. అరకు వ్యాలీ మండల కేంద్రంలో 17.వ తేదీ శనివారం నాడు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రజా వేదిక కార్యక్రమం నిర్వహణ జరుగుతుందని. నియోజకవర్గ ప్రజలు వివిధ సమస్యలపై ఫిర్యాదు చేసేటప్పుడు ఫిర్యాదు చేసిన వ్యక్తులు ఆధార్ కార్డు వెంట తీసుకుని వచ్చి ఫిర్యాదు పత్రంలో ఆధార్ కార్డు జిరాక్స్ పత్రం జతపరచాలని అరుకు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్. మరియు విజయనగరం జోనల్ ఆర్టీసీ చైర్మన్ దోన్నుదొర శుక్రవారం నాడు స్థానిక విలేకరులను కలిసి పత్రికల ముఖంగా కోరారు. ఈ విషయం ప్రజలు గమనించాలని ప్రజా వేదిక నిర్వహణ అనంతరం పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహణ ఉంటుందని దొర సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు శనివారం నాడు ప్రజా వేదిక కార్యక్రమం జరుగుతుందని స్పష్టం చేశారు.

## రైతులకు అండగా కూటం ప్రభుత్వం ఎమ్మెల్యే బివి





### మోదీ,చంద్రబాబు, పవన్ కళ్యాణ్, నారా లోకేష్ లకు పాలాభిషేకం

**ఎమ్మిగనూరు జనవరి 16(ప్రజా జ్యోతి):** పట్టణంలో వ్యవసాయ మార్కెట్ యార్డును ఎమ్మెల్యే బి.వి. జయ నాగేశ్వర రెడ్డి సందర్శించి, ప్రభుత్వం సీసీఐ (జజ×) కేంద్రాల ద్వారా పత్తి కొనుగోలు చేసి, రైతుల ఖాతాల్లో నేరుగా నగదు జమ చేసిన సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వ అధినాయకులకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర ఐటీ మరియు విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ గారి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అలాగే, వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రైతులకు న్యాయమైన మద్దతు ధర లభించేలా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు అభినందనీయమని అన్నారు. పంటలకు గిట్టుబాటు ధర కల్పించడం, మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా రైతుల నుంచే కొనుగోళ్లు జరిపి రైతుల ఆదాయం పెంచడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు. "అన్నదాత సుఖీభవ", ఇన్‌పుట్ సబ్సిడీలు, ఉల్లి పంటలకు ఊరటగా నష్ట పరిహారం, మద్దతు ధర కొనుగోళ్లు వంటి పథకాల ద్వారా రైతుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్ల చంద్రశేఖర్,ఏఎంసీ చైర్మన్, పార్లమెంట్ సభ్యులు, మండల నాయకులు, మార్కెట్ యార్డ్ చైర్మన్ కురువ మల్లయ్య, వైస్ చైర్మన్ ఆంజనేయ, మార్కెట్ ప్రత్యేక అధికారి జి చంద్రమౌళి, పట్టణ అధ్యక్షులు మాచాని మహేష్, స్థానిక నాయకులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బలహీనమైతే గ్రామీణ పేదలభవిష్యత్తు ప్రశ్నార్థకం.

### మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం నిర్వీర్యం. ఇది గ్రామీణ పేద ప్రజలపై దాడే.

### ఎమ్మిగనూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఖాసీం వలి ఆవేదన.





**ఎమ్మిగనూరు జనవరి 16(ప్రజా జ్యోతి ):** గ్రామీణ పేద ప్రజల జీవనాధారాలను దెబ్బతీసేలా నేడు కేంద్ర బీజేపీ ప్రభుత్వం విధానాలు అమలవుతున్నాయని ఎమ్మిగనూరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఖాసీం వలి ఆరోపించారు. బడుగు, బలహీన వర్గాలకు కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలు శాపంగా మారాయని ఆయన మండిపడ్డారు. గ్రామీణ పేదల జీవితానికి భరోసాగా నిలిచిన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పథకం కేవలం సంక్షేమ పథకం కాదని, పని చేయాలనుకునే ప్రతి గ్రామీణ కుటుంబానికి గౌరవప్రదమైన జీవనం కల్పించేందుకు తీసుకువచ్చిన హక్కు ఆధారిత చట్టమని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 2006లో ఈ పథకాన్ని అమలు చేశారని గుర్తు చేశారు. అప్పట్లో వేతనాల ఖర్చును కేంద్ర ప్రభుత్వం 100 శాతం భరించగా, మౌలిక సదుపాయాలు/మెటీరియల్ ఖర్చులకు కేంద్రం 75 శాతం, రాష్ట్రం 25 శాతం నిధులు అందించి ఈ పథకం విజయవంతంగా కొనసాగిందన్నారు. కానీ నేడు బీజేపీ ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని కేంద్రం 60 శాతం, రాష్ట్రాలు 40 శాతం భరించే విధానంగా మార్చి, రాష్ట్రాలపై భారీ ఆర్థిక భారం మోపుతోందని ఖాసీం వలి ఆరోపించారు. ఈ విధానం కొనసాగితే రానున్న కాలంలో ఉపాధి హామీ పథకం నిర్వీర్యమయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ విధానం కొనసాగితే రానున్న కాలంలో ఉపాధి హామీ పథకం నిర్వీర్యమయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఉపాధి హామీ పథకం బలంగా అమలైతే గ్రామాల్లో పనులు ఉంటాయని, వలసలు తగ్గుతాయని, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ నిలబడుతుందని తెలిపారు. అయితే నేటి పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న విధానాల వల్ల ఈ పథకం కాగితాలకే పరిమితమైందని విమర్శించారు. నిధుల కొరత పేరుతో పనులు నిలిపివేయడం, పనిదినాలు తగ్గించడం, వేతనాల చెల్లింపుల్లో జాప్యం చేయడం ద్వారా పేద వర్గాలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. గ్రామసభల ద్వారా నిర్ణయించాల్సిన పనులపై కేంద్రం నియంత్రణ పెంచడం గ్రామీణ ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని పేర్కొన్నారు. ఈ విధానాల వల్ల వ్యవసాయ కూలీలు, మహిళలు, దళితులు, బడుగు వర్గాలు తీవ్రంగా నష్టపోతున్నాయని చెప్పారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తన విధానాలను మార్చి, రానున్న కాలంలో పేద గ్రామీణ ప్రజలకు ఉపాధి కల్పన సాధ్యమయ్యేలా చర్యలు తీసుకోవాలని ఖాసిం వలి డిమాండ్ చేశారు. పేదల హక్కులను కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని, ఉపాధి హామీ పథకాన్ని పటిష్టం చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.

## కూటమి ప్రభుత్వంపై రైతులు హర్షం వ్యక్తం.

### టీడీపీ మండల కన్వీనర్ కాసింవలి..






**నందవరం జనవరి 16 (ప్రజా జ్యోతి ):** రైతులకు వారి అకౌంట్లోకి 126 కోట్లు రైతులకు జమ చేసింది. ప్రభుత్వము పత్తి కొనుగోలు స్వీకరించిన మొత్తం1, 62 709 క్వింటాలను కొనుగోలు చేసిందని మండల కన్వీనర్ కాశీం వలి అన్నారు. మండల కేంద్రం టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయులు సమావేశంలో వారు మాట్లాడుతూ ఈరోజు ఎమ్మిగనూరు బి వి జయ నాగేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు ఎమ్మిగనూరు తాలూకాలో సీసీ ద్వారా పత్తి కొనుగోలు 7856 మంది రైతులకు సీసీ ద్వారా పత్తి కొనుగోలు చేయడం జరిగిందని మొత్తం రైతులకు వారి అకౌంట్లోకి 126 కోట్లు రైతులకు జమ చేసింది. ప్రభుత్వము పత్తి కొనుగోలు స్వీకరించిన మొత్తం1, 62 709 క్వింటాలను కొనుగోలు చేసింది. మాజీ మంత్రివర్యులు బివి మోహన్ రెడ్డి రైతుల శ్రేయస్సు కోసం దృష్టిలో ఉంచుకొని నియోజకవర్గం లోనే దాదాపు 350 కోట్ల రూపాయలను గురు రాఘవేంద్ర ప్రాజెక్టును ఏర్పాటు చేశారని తెలిపారు. తండ్రికి తగ్గ తనయుడు రైతుల శ్రేయస్సు కొరకు నిత్యం శ్రమించే నాయకుడు అదేవిధంగా 1900 కోట్లు ఆరీఎస్ కుడి కాలువకు ప్రభుత్వం నుండి మంజూరు చేయించిన ఘనత ఎమ్మెల్యేకే దక్కుతుందని తెలిపారు. ఈ కెనాల్ ద్వారా రైతులకు సాగునీరు తాగు నీరు ఉందని అన్నారు. ఈ ప్రభుత్వం రైతుల ప్రభుత్వమని మరోసారి తెలియజేశారు. చంద్రబాబు పెట్టిన పథకాలలో సూపర్ సక్సెస్ అయినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ మరియు ఎమ్మెల్యే బీ వీ జయ నాగేశ్వర్ రెడ్డ గత ప్రభుత్వంలో పెండింగ్ ఉన్న బిల్లు లు మంజూరు కాలేనందుకు సర్పంచులు కష్టాల్లో ఉండి వారి సొంత భూమిని అమ్ముకొని సర్పంచ్ లు గెలిచిన తర్వాత సర్పంచ్ అకౌంట్ లోకి డబ్బులు వేయకుండా చేతులు ఎత్తేశారు. 2024 సంవత్సరంలో కూటమి ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన తర్వాత 19 నెలలకే పాత వైఎస్ఆర్ సర్పంచులకు వారి అకౌంట్లోకి నేరుగా డబ్బులు పడటం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పేట సర్పంచ్ ఉదయ్ కుమార్ గౌడ్, పేట గ్రామ అధ్యక్షులు సామెల్, నాగలదిన్నె కిషోర్, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మడకశిర నియోజకవర్గంలో మాల మహానాడు రెండు వేదికలు

### సంఘంలో చీలికపై ప్రజల్లో గందరగోళం

**మడకశిర, (ప్రజా జ్యోతి)14: మడకశిర ఇన్చార్జ్ :** మడకశిర నియోజకవర్గంలో మాల మహానాడు సంఘం రెండు వర్గాలుగా విభజించబడినట్లు సంకేతాలు కనిపిస్తు న్నాయి. అదే రోజున---ఫిబ్రవరి 14న---ఒక వర్గం మడక శిర పట్టణంలో సభ నిర్వహించగా, మరొక వర్గం గుడిబండ మండలంలోని జమ్మలబండ గ్రామంలో సమావేశాన్ని ఏర్పాటు చేసింది. ఈ పరిణామం సంఘంలో ఏకతానికే, ప్రజల్లో గందరగోళానికి దారితీసింది. ఒకే సంఘానికి రెండు వేదికలు -- ఎందుకు? ఒకే నియోజకవర్గానికి చెందిన మాల మహానాడు సభ్యులు వేర్వేరు వేదికలపై సమావేశాలు నిర్వహించడం, సంఘంలో అంతర్గత విభేదాలు తీవ్రంగా ఉన్నాయన్న సంకేతాన్ని ఇస్తోంది. ఈ రెండు సభలూ ఒకే రోజున నిర్వహించబడటంతో, సభ్యులు ఏ సభకు హాజరుకావాలో తెలియక అయోమయంలో పడ్డారు. ప్రజల స్పందన: "ఇది మాల మహానాడు సంఘానికి మంచిది కాదు. ఒకే సంఘం, ఒకే లక్ష్యం ఉండగా ఇలా విడిపోయి సభలు పెట్టడం వల్ల మేము ఎవరి వెనక నిలవాలో అర్థం కావడం లేదు," అని ఒక సభ్యుడు ఆవేదన వ్యక్తం చేశారు. నాయకత్వంపై ప్రశ్నలు: ఈ పరిణామం సంఘంలో నాయకత్వ స్పష్టత లేకపోవడాన్ని సూచిస్తోంది. ఎవరు అధికారికంగా నాయకత్వంలో ఉన్నారు? ఎవరి పిలుపు చట్టబద్ధం? అనే ప్రశ్నలు సభ్యుల్లో తలెత్తుతున్నాయి. అధికారికంగా స్పందించాల్సిన అవసరం ఉన్న పుటికీ, ఇరు వర్గాలనుంచి ఇప్పటివరకు స్పష్టమైన ప్రకటన వెలువడలేదు. విశ్లేషణ: మాల మహానాడు వంటి సామాజిక ఉద్యమ సంస్థలు ఏకతాటిపై పనిచేయాల్సిన అవసరం ఉంది. వర్గీయ విభేదాలు, వ్యక్తిగత అహంకారాలు సంఘం పరువు, ప్రజల నమ్మకాన్ని దెబ్బతీసే ప్రమాదం ఉంది. సంఘం పునఃఘటన, నాయకత్వ స్పష్టత, మరియు సభ్యుల మధ్య సమన్వయం అత్యవసరం.



మడకశిర మాల మహానాడు సంఘం ఆధ్వర్యంలో
స్వర్గీయ శ్రీ దామోదరం సంజీవయ్య గారి
విగ్రహ ప్రతిష్ఠాపన ఆహ్వానము
మడకశిర - 515 301. శ్రీ సత్యసాయి జిల్లా.

సాదర సోదరీమణులారా!



సూర్య
www.suryaa.com
15 Jan 2026 - Page 9

**ఉరుముల కళాకారులను గుర్తించండి**

**ఫిబ్రవరి 14న ఐక్య పోరాటం సమితి జమ్మలబండ లో మాల మహానాడు**

గుడిబండ మేజర్ న్యూస్:-గుడిబండ మండల పరిధిలోని జమ్మలబండ గ్రామపంచాయతీ లో ఫిబ్రవరి 14న ఉరుముల కళాకారుల గుర్తించి పెన్షన్ అవకాశం పై ఎదురు చూస్తున్న ఉరుము కళాకారులకు పెన్షన్ అంశం పై ఐదు మండలాల మాల మహానాడు ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నట్లు మండల మాల మహానాడు ప్రధాన కార్యదర్శి టి. గోవిందరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉరుముల కళాకారు లకు పెన్షన్ కల్పించాలన్నది ప్రజల ఆకాంక్ష. ఈ అంశంపై ఐక్యంగా చర్చించేందుకు ఈ సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నాం. అవసరమైతే ధర్నాలు, ఉద్యమాలు చేపట్టాలా అనే అంశంపై నియోజకవర్గ అధ్యక్షుడు సూచనల మేరకు నిర్ణయం తీసుకుంటాం అని పేర్కొన్నారు. ఈ సమావేశాన్ని విజయవంతం చేయలని ఐదు మండలాల మాల మహానాడు సభ్యులు సమిష్టిగా హాజరుకావాలని ఆయన పిలుపునిచ్చారు

# పురవీధుల్లో అమ్మవారి ఊరేగింపు..







## పామిడిలో వాసవి మాల దీక్ష

**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు :** పామిడి పట్టణంలోని శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయంలో వాసవి మాల దీక్ష కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. దాదాపు 23 సంవత్సరాల తర్వాత వాసవి యువజన సంఘం ఆధ్వర్యంలో ఈ పవిత్ర కార్యక్రమాన్ని మళ్లీ చేపట్టగా, సుమారు 50 మంది స్వాములు వాసవి మాలలు ధరించి దీక్షలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హెూమాలు నిర్వహించి వాసవి దేవిని భక్తులు భక్తిశ్రద్ధలతో ప్రార్థించారు. అనంతరం సాయంత్రం వాసవి అమ్మవారిని పామిడి పట్టణ పురవీధుల్లో ఊరేగింపుగా తీసుకెళ్లారు. భక్తి శ్రద్ధలతో సాగిన ఈ ఊరేగింపు పామిడి పట్టణాన్ని ఆధ్యాత్మిక వాతావరణంతో నింపింది.ఈ ఊరేగింపులో చిన్నారులు వాసవి అమ్మవారి వేషధారణలో పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి హారతులు ఇచ్చి మొక్కులు తీర్చుకున్నారు. పామిడి పట్టణంతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చిన భక్తులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఉపేంద్ర, ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు శ్రీనివాసులు, యువజన సంఘం కార్యదర్శి లోకేష్ కుమార్ మాట్లాడుతూ--- యువతను భక్తి మార్గంలో నడిపిస్తూ, రానున్న రోజుల్లో మరింత మంది యువకులు వాసవి అమ్మవారి మాల దీక్షను ధరించేలా ప్రోత్సహిస్తామని తెలిపారు. ఆధ్యాత్మికతతో పాటు సమాజ సేవ కూడా యువత లక్ష్యంగా ఉండాలని వారు పిలుపునిచ్చారు.అలాగే ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఉపేంద్ర మాట్లాడుతూ, వాసవి మాల దీక్షను విజయవంతంగా నిర్వహించిన ఆర్యవైశ్య యువజన సంఘాన్ని హృదయపూర్వకంగా అభినందించారు. యువజన సంఘం చేసే ప్రతి ధార్మిక, సామాజిక కార్యక్రమానికి అన్నివేళలా తోడుగా ఉంటూ పూర్తి అండగా నిలుస్తానని ఆయన భరోసా ఇచ్చారు.వాసవి యువజన సంఘం సభ్యులు ఈ కార్యక్రమాన్ని అత్యంత క్రమశిక్షణతో నిర్వహించగా, దీక్ష స్వీకరించిన స్వాములు భక్తి నియమాలతో మాల ధరించి కార్యక్రమానికి ఆధ్యాత్మిక వైభవాన్ని చేకూర్చారు. 23 సంవత్సరాల విరామం తర్వాత తిరిగి వాసవి మాల దీక్ష నిర్వహించడంపై భక్తులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం ద్వారా పామిడి పట్టణంలో ధార్మిక చైతన్యం మరింత పెరిగిందని, భవిష్యత్తులో ప్రతి సంవత్సరం ఇలాంటి కార్యక్రమాలను మరింత ఘనంగా నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు.

# CITU,ఐద్వా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా ముగ్గుల పోటీలు:







## -CITU మండల కార్యదర్శి S.A.చిన్న రహి మాన్

**ప్యాపిలి జనవరి 16 ప్రజాజ్యోతి:** సకల సంపదల సిరుల పండుగగా ప్రసిద్ధిగాంచిన సంక్రాంతి పండుగ సందర్భంగా సాంప్రదాయాలకు సాంస్కృతికి చిహ్నంగా ప్రజలందరూ సుఖ సంతోషాలతో జరుపుకునే సంక్రాంతి పండుగ సందర్భంగా ప్యాపిలి మండలం జలదుర్గం గ్రామంలో సెంటర్ ఆఫ్ ట్రేడ్ యూనియన్(సిఐటియు) అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) ఆధ్వర్యంలో గ్రామ మహిళలతో ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహిం చడం చాలా సంతోషదగ్గమని జఌఖ ప్యాపిలి మండల ప్రధాన కార్యదర్శి ూ:ూ. చిన్న రహి మాన్,మండల సహాయ కార్యదర్శి పద్మశాలి శ్రీనివాసులు,భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్ష కార్యదర్శులు షేక్. హుస్సేన్, వడ్డే శ్రీనివా సులు,మధు,ప్రతాప్ తెలిపారు.జలదుర్గంగ్రామంలో నిర్వహిం చిన ఈ ముగ్గుల పోటీలలో మహిళలు చాలా సంతోషం తో,ఉత్సాహంగా పాల్గొని రంగురంగుల ముగ్గులతో శోభ యామానం చేశారు. ఉత్సాహంగా పెద్ద ఎత్తున మహిళలు పోటీలో పాల్గొన్నారు.ముగ్గుల పోటీలు గెలుపు పొందిన వారికి గ్రామ సర్పంచ్ దస్తగిరి ప్రోత్సాహంతో మొదటి బహుమతి సిఐటియు మండల కార్యదర్శి ూ:ూ. చిన్న రహిమాన్ సహాయ కార్యదర్శి పద్మశాలి శ్రీనివాసులు చేతుల మీదుగా మానస గారికి అందజేసినారు.రెండవ బహుమతి జఌఖ యూనియన్ వారి ప్రోత్సాహంతో ఐద్వా నాయకు రాలు షేమిమ్ బేగం, సిపిఎం పార్టీ డోన్ మండల కార్యదర్శి రామాంజనేయులు గారి చేతుల మీద కావ్య గారికి అందజేయడం జరిగింది. సిలివేరి లక్ష్మన్న (లారీ మెకానిక్ డోన్) గారి ప్రోత్సాహంతో మూడవ బహుమతి సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు నక్కి శ్రీకాంత్, వడ్డే శ్రీనివాసులు గార్ల చేతుల మీదుగా ూ. శ్రావణి గారికి అందజేయడం జరిగింది. సిఐటియు జలదుర్గం గ్రామ నాయకుల ప్రోత్సాహంతో నాలుగో బహుమతి సిఐటియు జిల్లా కౌన్సిల్ సభ్యులు నాగమద్దయ్యగారి, టీచర్ మస్తాన్ వలి చేతుల మీదుగా ఖ. సాయి దుర్గ గారికి అందజేయడం జరిగింది. పోటీలలో గెలుపొందిన మహిళలతోపాటు ఈ పోటీలలో పాల్గొని ముగ్గులు వేసిన మహిళలకు ప్రోత్సాహక బహుమతులు షేక్. హుస్సేన్,=. ప్రతాప్, నారాయణస్వామి గ్రామ పెద్దలు జయన్న, క్రిష్ణ, నారాయణ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సంక్రాంతి సంబరాల పండగ సందర్భంగా గ్రామంలో మహిళలను కుల మతాల కచ్చితంగా కలిసిమెలిసి ఆనందపరిచే విధంగా సిఐటియు ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించడం చాలా ఆనందోత్సవంగా ఉందని ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు మరెన్నో జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎ=ూ నబి రసూల్, పద్మశాలి. శివశంకర్, మహేంద్ర, గుండాల భాష, ఈశ్వరయ్య లతో పాటు ముగ్గుల పోటీలను తిలకించేందుకు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

# ఉత్సవాలతో ముగిసిన సంక్రాంతి సంబరాలు..



**చాగలమర్రి రూరల్ జనవరి 16( ప్రజా జ్యోతి ) :** మూడు రోజుల సంక్రాంతి సంబరాలు ఆనందోత్సవాల మధ్య శుక్రవారం గ్రామాలలో ఘనంగా ముగిశాయి. భోగి మంటలు, గుమ్మడికాయ, చెరుకు గడల ముగ్గులు శుక్రవారం కనుమ పండుగ సందర్భంగా రంగురంగుల ముగ్గులతో ఇళ్ల ముందు మహిళలు అలంకరించారు. ముత్యాలపాడు గ్రామంలో శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి, బుగ్గ మల్లేశ్వర స్వామి, ప్రధాన ఆలయాల్లో ప్రధాన అర్చకులు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. యువకుల కేరింతలు, డప్పు వాయిద్యాలు, మేళ తాళాల మధ్య పార్వేటి ఉత్సవాల్లో పాల్గొన్నారు. సంక్రాంతి పండుగ ఉత్సవాలలో ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్ఐ సురేష్ ప్రత్యేక నిఘా ఉంచారు. మండలంలోని వివిధ గ్రామాల్లో భక్తిశ్రద్ధలతో ఉత్సవాలు నిర్వహించారు.

# తుగ్గలి లోసంక్రాంతి సందర్భంగా కబడ్డీ పోటీలు నిర్వహించిన,వాల్మీకి కవీంద్ర





**తుగ్గలి జనవరి 16 (ప్రజా జ్యోతి) :** మకర సంక్రాంతి సందర్భంగా కబడ్డీ పోటీలు తుగ్గలి లో కవీంద్ర,అధ్యక్షతన,నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశంలో మొట్టమొదటిగా క్రీడల్లో ఒకటి కబడ్డీ కావున వారిలో మానసికంగా దృఢంగా ఆత్మవిశ్వాసంతో నిలకడగా తయారవుతారని అన్నారు. విద్యార్థులు యువకులు క్రీడలు వైపు రాకుండా మొబైల్లో గేమ్స్ ,డ్రగ్స్, మధ్యపానం,ధూమపానం తాగుతూ తల్లిదండ్రులకు చేదు ను నిలుపుతున్నారన్నారు. ఇప్పుడైనా తల్లిదండ్రులు మాట వింటూ,ఉపాధ్యాయులు మాట వింటూ ప్రతి ఒక్కరూ కూడా ఆటలాడకుంటూ ఉండాలని చెడు వ్యసనాలకు గురికాకుండా ఉండాలన్నారు. ఈ కబడ్డీ పోటీల్లో మొదటి బహుమతి రంగస్వామి టీం కు వెయ్యి రూపాయలు బహుమతి ప్రధానం చేశారు,రెండో బహుమతి మోటు టీం నిలిచారు.ఈ కబడ్డీ పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్కూల్ విద్యార్థులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి స్థలాల సర్టిఫికెట్ల పంపిణీ,

## స్మశాన వాటికల ఏర్పాటుపై సమీక్షా సమావేశం

**మడకశిర,(ప్రజా జ్యోతి)జనవరి 16: మడకశిర ఇన్చార్జ్ :** మడకశిర నియోజకవర్గంలో త్వరలో నిర్వహించబోయే "ఇంటి నివేషణ స్థల ధృవీకరణ పత్రాలు (పొజిషన్ సర్టిఫికెట్లు)" పంపిణీ కార్యక్రమం మరియు స్మశాన వాటికల ఏర్పాటుకు సంబంధించి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించనున్నారు.ఈ సమావేశం శనివారం, 17-01-2026 నాడు మధ్యాహ్నం 12:00 గంటలకు మడకశిర పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరగనుంది. సమీక్షా సమావేశానికి మడకశిర శాసనసభ్యులు, టి.టి.డి బోర్డు సభ్యులు, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎం.ఎస్. రాజు మరియుమాజీ శాసనమండలి సభ్యులు, టి.డి.పి రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి హాజరుకానున్నారు.ఈ సందర్భంగా నియోజకవర్గంలోని తహసీల్దార్లు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు (ఆర్.ఐలు), మండల సర్వేయర్లు, ఎం.పి.డి.ఓలు, ఏ.పి.ఓలు సమావేశానికి హాజరై, కార్యక్రమాల అమలుపై సమగ్రంగా చర్చించనున్నారు.ఇంటి స్థలాల పంపిణీతో పాటు, ప్రజావసరాలైన స్మశాన వాటికల ఏర్పాటుపై కూడా స్పష్టమైన కార్యాచరణ రూపొందించేందుకు ఈ సమీక్షా సమావేశం కీలకంగా మారనుంది.

# ప్రజా జ్యోతి క్యాలెండర్ ఆవిష్కరించిన కాట్రేనికోన మండలం టీడీపీఅధ్యక్షులు చెల్లి సురేష్




**ప్రజాజ్యోతి కాట్రేనికోన :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం కాట్రేనికోన మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మరియు చెయ్యేరు గ్రామపంచాయతీ సర్పంచ్ చెల్లి సురేష్ చేతుల మీదుగా ప్రజాజ్యోతి క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో ముమ్మిడివరం నియోజకవర్గం ప్రజా జ్యోతి రిపోర్టర్ చక్రి, తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు గిడ్డి చంటి తెలుగుదేశం పార్టీ నాయకులు బిజెపి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# పచ్చ లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కోలాట కార్యక్రమం



**వరికుంటపాడు జనవరి 16( ప్రజా జ్యోతి ప్రతినిధి) కె. సంతోష్ :** వరికుంటపాడు మండలంలో ఎన్నో సంవత్సరాల నుంచి దివంగత పచ్చ లక్ష్మయ్య పెద్దిరెడ్డిపల్లి గ్రామంలో అనేక రకాల సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఆయన మరణానంతరం ఆయన పేరు మీద పచ్చ లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్టును ఆయన కుమారులు పచ్చ చిన వెంగయ్య, వివేక్ చౌదరి ట్రస్టు ద్వారా అనేక రకాల సేవా కార్యక్రమాలు చేపడుతూ ముందుకు సాగుతున్నారు. అందులో భాగంగా సంక్రాంతి పండగ సందర్భంగా భోగి రోజు రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఆ రక్తదాన శిబిరంలో 75 మంది యువతి యువకులు పాల్గొని రక్త దానాన్ని అందించారు. అదేవిధంగా సంక్రాంతి పండుగను పురస్కరించుకొని పెద్దిరెడ్డి పల్లి యువతి యువకుల ఆధ్వర్యంలో అతిపెద్ద కోలాట కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో పచ్చ లక్ష్మయ్య చారిట్రబుల్ ట్రస్ట్ ద్వారా అనేక రకాల సేవా కార్యక్రమాలు చేపడు తున్నటువంటి ట్రస్ట్ చైర్మన్ చిన వెంగయ్యను స్థానిక ప్రజలు అభినందిస్తున్నారు.


# నిమ్మలపాడు మైనింగ్ తవ్వకాలు నిలపాలని కోరుతూ జే.ఏ.సీ సభ్యులు ఏ.పీఎం.డి.సి అధికారులకు ఫిర్యాదు. చేసినట్లు సమాచారం.



**అనంతగిరి మండలం. జనవరి 16. ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్.** అల్లూరిసీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం. నిమ్మలపాడు గ్రామపంచాయతీ పరిసర ప్రాంతాల్లో గత కొన్ని రోజులుగా మైనింగ్ తవ్వకాలు జరుగుతున్న నేపథ్యంలో తవ్వకాలకు పంచాయతీ తీర్మానం ఇవ్వలేదనె సమాచారం తెలుసుకున్న జే.ఏ.సీ సభ్యులు జిల్లా ఏ.పీ.ఎం.డి.సి అధికారులకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. మైనింగ్ తవ్వకాలు చేపట్టే ముందు మైనింగ్ యాక్ట్ ప్రకారం ఎటువంటి అనుమతులు పొందాలి మైనింగ్ పరిసర ప్రాంత గ్రామ ప్రజలకు ఎటువంటి సౌకర్యాలు కల్పించాలి. పంచాయతీ తీర్మానం అనుమతులు పొందాలా లేదా అనేవి చూసుకొని తవ్వకాలు జరపాలి కానీ ఇక్కడ మైనింగ్ లిజ్ అనుమతులు అడ్డం పెట్టుకొని పంచాయతీ తీర్మానం అనుమతులు లేకుండా తవ్వకాలు జరుపుతున్నారనెఆరోపణ వినిపించడంతో సభ్యులు ఫిర్యాదు చేసినట్లు విశ్వసనీయ సమాచారం.


# ప్రొద్దుటూరు లో నిజమైన బ్రహ్మంగారి కాలజ్ఞానం

## బొల్లవరం లో వేపచెట్టు కు కారుతున్న పాలు



**జనవరి 16 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారు చెప్పిన కాలజ్ఞానం లో చాలా వరకు సంఘటనలు గతంలో చోటుచేసుకున్నాయి. ఈ నేపథ్యంలో పట్టణంలో కూడా ఆయన చెప్పిన కాలజ్ఞానం నిజమై స్థానిక బొల్లవరం లోని శ్రీదేవి భూదేవి సమేత ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి ఆలయం సమీపంలో ఉన్న ఒక వేపచెట్టు కు సంక్రాంతి పర్వదినం రోజు పాలు కారాయి. ఈ విషయం తెలుసుకున్న బొల్లవరం ప్రజలతో పాటు పట్టణంలోని చాలా ప్రాంతాల వారు కూడా వచ్చి చూస్తున్నారు. కాగా సైన్స్ ప్రకారం వేపచెట్టుకు పాలు కారడం అనేది సాధారణంగా చెట్టుకు బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్ రసం పీల్చే పురుగుల దాడి వల్ల జరుగుతుందని తెలుస్తోంది. దీని వల్ల చెట్టు ఒత్తిడికి గురై తెల్లటి పాల లాంటి ద్రవాన్ని విడుదల చేస్తుంది (గట్టేషన్ ఫ్లూయిడ్ అని కూడా అంటారు). ఇది చెట్టులో ఎక్కువైన నీటిని బయటికి పంపించే ప్రక్రియ కూడా కావచ్చు. ప్రజలు దీన్ని అద్భుతంగా భావించి, అమ్మవారి మహిమగా పూజిస్తూ ఉంటారు, దీనిని తాగితే రోగాలు నయమవుతాయని నమ్ముతారు. కానీ వృక్షశాస్త్ర నిపుణుల ప్రకారం ఇది ఒక రకమైన వ్యాధి లేదా తెగులు సంకేతం. ఏది ఏమైనా సైన్స్ ను ప్రక్కన పెడితే ఇలా జరగడం ప్రొద్దుటూరు ప్రజలను ఆశ్చర్యానికి గురి చేయడంతో పాటు, బ్రహ్మంగారి కాలజ్ఞానం నిజమైందని ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# నందీశ్వరునికి ప్రదోషం కాల అభిషేకం




**ముత్తుకూరు, జనవరి, 16 (ప్రజా జ్యోతి) :** కృష్ణపట్నం గ్రామంలోని దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిధిలోని శ్రీ కామాక్షి దేవి సమేత సిద్దేశ్వర స్వామి వారి ఆలయంలో నందీశ్వరునికి ప్రదోషం కాల అభిషేకం శుక్రవారం సాయంత్రం జరిగింది ఆలయ అర్చకుడు నగేష్ శర్మ మాట్లాడుతూ ప్రదోషకాలంలో ఏక సమయంలో నందీశ్వరునికి. మహా శివునికి విశేషమైనటువంటి ద్రవ్యాలతో అభిషేకం జరుగుతుందని తెలిపారు. ఆ సమయంలో భక్తులు నందీశ్వరుని దర్శించుకుని చెవిలో తమ కోరికలు చెబితే తప్పక నెరవేరుతాయని శాస్త్రం చెబుతుందని అర్చకులు భక్తులకు తెలిపారు. సుదీర్ఘ ప్రాంతాల నుంచి ఆలయానికి విచ్చేసి భక్తులు స్వామి దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు

# వాల్మీకి మహర్షి క్యాలెండర్ ను ఆవిష్కరించిన బి.ఎస్. కృష్ణారెడ్డి



**గుంతకల్లు జనవరి 16 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి మరియు మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ బిఎస్. కృష్ణారెడ్డి కార్యాలయంలో శ్రీ శ్రీ వాల్మీకి మహర్షి క్యాలెండర్2026 ను వాల్మీకి సంఘం జాతీయ కార్యదర్శి ఆస్పరి శ్రీనివాసులు బిఎస్ కృష్ణారెడ్డి చేతుల మీదుగా విడుదల చేశారు. ఈ సందర్భంగా బిఎస్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ అనంతపురం జిల్లా కర్నూలు జిల్లా ముఖ్య వాల్మీకి నాయకులను కలుపు తూ క్యాలెండర్ను రూపొందిం చడం జరిగిందని,ఇలా అంద ర్నీ కలపడం చేయడం కష్టమైన పనైనా మన ఆస్పరి శ్రీనివాసు లు ఎంతో శ్రమించి వారి సెల్ నెంబర్ తో పాటు వాల్మీకులను ఏకతాటిగా ఒక ప్లాటు ఫమ్ కు తీసుకు రాగలరని పేర్కొన్నా రు. ఈ సందర్భంగా ఆస్పరి శ్రీనివాసులను అభినందిం చారు. వాల్మీకి యూత్ నాయకులు వీర, గుంతకల్లు వాల్మీకి నాయకులు పెంచలపాడు వెంకటేశులు, మురళి, లాలు స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# దువ్వూరు లో అంగరంగ వైభవంగా,పార్వేట ఉత్సవం




**దువ్వూరు, జనవరి 16 (ప్రజా జ్యోతి ) :** పాత దువ్వూరు లో వెలిసిన శ్రీ కోదండ రామస్వామి దేవస్థానంలో వెలిసిన సీతరామలక్ష్మణ.పాత దువ్వూరు లోని రామాలయం నుంచి దువ్వూరు మండల కేంద్రం పురవీధుల్లో స్వామివారిని ఊరేగిస్తూ బాణా సంచా కాలుస్తూ పార్వేట కు బయలుదేరి శ్రీ లక్ష్మి శ్రీనివాస డిగ్రీ కళాశాల చేరుకొని శ్రీరాముల వారి పార్వేట ఉత్సవం ఘనంగా నిర్వహించారు.శ్రీరాములవారి రథం ముందర తెలుగు సాంప్రదాయ పద్ధతిలో జైశ్రీరామ్ జై జై శ్రీరామ్ అంటూ.భక్తి పాటలతో చెక్కభజన, కోలాటం భక్తులకు, ప్రజలకు ఎంతో అలరించాయి.ఈ సందర్భంగా రాముడు, లక్ష్మణుడు, కృష్ణుడు, ఆంజనేయ స్వామి వేశాధారణ వేశారు.తెదేపా పట్టణ అధ్యక్షులు పాపినేని రాంబాబు కుందేల్ని వదిలారు.అలాగే పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొన్ని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దువ్వూరు ఎస్ఐ ధనుంజయుడు ఎలాంటి అవాంఛనియా సంఘటనలు జరగకుండా మరియు ట్రాఫిక్ అంతరాయం కలగకుండా తమ సిబ్బందితో కలిసి పటిష్ట బందోబస్తూ ఏర్పాటు చేశారు.

# ఆదర్శవివాహం ఓఅద్భుతమైన నిర్ణయం!..

## బండి వంశీయులు!..
## అడ్వకేట్ మీసాల రామ చంద్రయ్య..
## కొక్కెరపాటి రవీంద్ర!..

వి.ఆర్.పురం,జనవరి 16(ప్రజాజ్యోతి)ఆదర్శ వివాహం ఓ అద్భుతమైన నిర్ణయంమని,అడ్వకేట్ మీసాల రామచంద్రయ్య, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు కొక్కెరపాటి రవీంద్ర,స్పష్టంచేశారు. శుక్రవారం,పోలవరం జిల్లా,వరరామ చంద్రాపురం మండలం,అంబేద్కర్ కాలనీలో అంబేద్కర్ సాక్షిగా అంగరంగ వైభవంగా ఆత్మీయులు,బంధువులు, శ్రేయోభిలాషులు,మీడియా మిత్రులు,గ్రామస్తులు,మధ్య జరిగింది.వివాహాకర్త సావిత్రి బాయి పూలే,నేషనల్ ఎక్స్ లెన్స్ అవార్డు గ్రహీత డాక్టర్ పత్తిపాటి వెంకటేశ్వర్లు,ఆధ్వర్యంలో భారత రాజ్యాంగంపై ప్రమాణం చేసి అంబేద్కర్ సాక్షిగా బండి అభినవ్,సుమ,లు ఒక్కటైనారు.ఈ సందర్భంగా వివాహాకర్త డాక్టర్ పత్తిపాటి వెంకటేశ్వర్లు,మాట్లాడుతూ, వివాహ బంధం ఒక అద్భుతమైన కార్యక్రమం మని,ఒకరిని ఒకరు అర్థం చేసుకోని జీవితాంతం ప్రేమానురాగాలతో జీవించాలని సూచించారు.అంబేద్కర్ ఆశయంతో అద్భుతమైన నిర్ణయాలు తీసుకోని శుఖశాంతులతో కుటుంబ సభ్యులు అభిప్రా యా లు మేరకు కలసి మెలసి భేదాభిప్రాయాలు రాకుండా జీవించాలని కోరారు.మీ బంధం ప్రతీ ఒక్కరికీ ఆదర్శం కావాలని పిలుపునిచ్చారు. వివాహ వేడుకల్లో అన్నీ కార్యక్రమాలు అద్భుతంగా జరిగినా!సీనియర్ జర్నలిస్ట్ స్వర్గీయ బండి రామకృష్ణ లేని లోటు కనిపిం చిందని,బండి అభినవ్,కి స్వర్గీయ రామకృష్ణ ఆశీస్సులు ఇవ్వాలని వివాహ వేడుకలో పాల్గొన్న ప్రతీ ఒక్కరూ కోరారు. ఈసందర్భంగా అబ్బాయి (వరుడు) అమ్మాయి(వధువు) తల్లి దండ్రులు కుటుంబ సభ్యులు,



బంధువులు,గ్రామస్తులు పా ల్గొని ఆదర్శ వివాహం చేసుకున్న బండి అభినవ్,సమ,లను ఆశీర్వదించి అభినందించారు.

# ఘనంగా కనుమ... అలరించిన పార్వేట మహోత్సవం..





**జనవరి 16 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :**

సంక్రాంతి పండుగ చివరిరోజు కనుమ పర్వదినం సందర్భంగా శుక్రవారం ప్రొద్దుటూరు లో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పార్వేట మహోత్సవాలు అలరించాయి. స్థానిక బొల్లవరంలో వున్న శ్రీదేవి భూదేవి సమేత ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారికి నిర్వహించే పార్వేట మహోత్సవం శుక్రవారం ఆలయ ఛైర్మన్ దాదిరెడ్డి సత్యనారాయణ రెడ్డి, పాలకమండలి సభ్యులు, గౌరవ సభ్యులు యనమల రామ సుబ్బారెడ్డి, రాజగోపాల్ రెడ్డి, పొడావుల వెంకటరమణ యాదవ్ ల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాయంత్రం చెక్కభజన, దేవతా మూర్తుల వేషధారులతో నృత్య ప్రదర్శన విశేషంగా నిర్వహించారు. అనంతరం ఆలయ ఛైర్మన్ దాదిరెడ్డి సత్యనారాయణ రెడ్డి కుందేలు ను స్వామి వారి తరపున ప్రజల్లోకి వదిలేశారు. అనంతరం స్వామివారి గ్రామోత్సవం బొల్లవరం పురవీధులలో మేళతాళాలతో, చెక్క భజనతో వైభవంగా సాగింది. అదేవిధంగా భోగి మంటల ధగధగ వెలుగులతో ధాన్య పురాశుల ముగ్గులు వేసి సంక్రాం తిలక్ష్మికి ప్రతి ఇల్లు స్వాగతం పలికి, బంధుమిత్రు లందరినీ ఆహ్వానించి, చిన్నారులకు భోగిపళ్ళ వేడుకలు, పొంగళ్ళు, ఆటలు, పాటలు, నృత్యాలు, సంగీతం, వినోదం లాంటి వివిధ సాంస్కృతిక కార్యక్రమాలలో యువత, మహిళలు, వృద్ధులు వారూవీరూ అనే భేదం లేకుండా ప్రతి ఒక్కరూ పాల్గొని అన్ని విభాగాల్లో అలరిస్తూ ఆధునికతను సంతరిం చుకున్నప్పటికీ మన సంస్కృతి, సాంప్రదాయాలను అనుస రిస్తూ స్థానిక శ్రీ సాయిరాజేశ్వరికాలనీలో పల్లెటూరి వాతావ రణాన్ని ప్రతిబింబింపజేస్తూ అంగరంగ వైభవంగా, ఏడాది అంతా నింపుకునే విధంగా మూడురోజుల పాటు సాగిన సంక్రాంతి సంబరాలు అందంగా అలంకరించిన ఎడ్లబం డ్లుతో, సాంప్రదాయ వేషధారణలో ఆబాల గోపాలం ఆనందో త్సాహాలతో, మేళతాళాలతో, పంజాబీ నృత్య ప్రదర్శనలతో కాలనీ వీధుల గుండా ఘనంగా నిర్వహించి ప్రొద్దుటూరు పట్టణంలోనే తలమానికంగా నిలవడం, ప్రతి పండుగను ఐకమత్యంగా, అంతకు మించి సాంప్రదాయ బద్ధంగా నిర్వ హించే ఘనత శ్రీ సాయిరాజేశ్వరికాలనీకే దక్కుతుందనడంలో అతిశయోక్తి లేదు. అదేవిధంగా స్థానిక రామేశ్వరం లోని రాజరాజేశ్వరి సమేత శ్రీ ముక్తి రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ఉదయం స్వామి వారికి పంచామృతాభిషేకం, అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిగాయి. శుక్రవారం కనుమ సందర్భంగా ఉదయం 9 గంటలకు గోమాత పూజా కార్యక్రమాలు, సాయంత్రం ఆర్టీపిపి రోడ్డు పెన్నా నదీ తీరంలో పార్వేట మహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని గాలిపటాలు ఎగురవేశారు. ఈ కార్యక్రమం పాలకమండలి సభ్యులు మరియు దేవస్థానం బ్రహ్మోత్సవ కమిటీ సభ్యులు మరియు గ్రామ ప్రజల ఆధ్వర్యంలో నిర్వహించారు. అదేవిధంగా పట్టణ నడి బొడ్డున వున్న అగస్త్యేశ్వర స్వామి వారి ఆలయంలోని శ్రీ అభయ వరద రామచంద్ర స్వామి కి పార్వతీ పరమేశ్వరుల ఉత్సవ విగ్రహాలకవిగ్రహాలకు మహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ వంగల నారాయణరెడ్డి, భక్తులు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మండల పరిధిలోని చెన్నమరాజు పల్లె గ్రామంలో శుక్రవారం శ్రీ ఆత్మరామస్వామి దేవాలయంలోని శ్రీ సీతారామ ఉత్సవ విగ్రహాలను అలంకరించి గ్రామ వీధుల గుండా కేరళ వాయిద్యాలతో ఊరేగింపుగా తీసుకొని స్థానిక స్కూలు వద్ద కుందేలు పిల్లను వదిలి పారువేట మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో ప్రెసిడెంట్ రాజువారి వెంకటసుబ్బయ్య, గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారికి పూజలు అందించారు.

# దైవ కార్యక్రమాల్లో కొత్తపల్లి కుటుంబ సభ్యులు



**ముత్తుకూరు జనవరి 16 (ప్రజా జ్యోతి ) :** బ్రహ్మదేవి గ్రామం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొత్తపల్లి రమేష్ కుమార్ శర్మ. సోదరుడు సాయి వెంకట సుబ్రహ్మణ్యం. కుటుంబం దైవ కార్యక్రమాల్లో ముందుకు వెళుతుంది. కనుమ పండగ సందర్భంగా శుక్రవారం స్థానిక గిరిజన కాలనీలో శ్రీ మహాలక్ష్మమ్మ అమ్మవారికి విశేష పూజలు ప్రత్యేక అలంకరణలు నిర్వహించారు స్థానిక అమ్మవారి భక్తుడు మన్నేపల్లి బాలరాజు ఆధ్వర్యంలో పై కార్యక్రమాలు వేడుకగా జరిగినట్లు కొత్తపల్లి సోదరులు తెలియజేశారు. పై పూజా కార్యక్రమానికి ఉభయకర్తలగా కొత్తపల్లి రమేష్ శర్మ. సోదరులు వెంకట సాయి సుబ్రహ్మణ్యం ఉదయకర్తలగా వ్యవహరించారు. కొత్తపల్లి సోదరులు మాట్లాడుతూ గ్రామాల్లో జరిగే దైవ కార్యక్రమాల్లో తమ కుటుంబాలు సహాయ సహకారాలు అందిస్తూ ఉంటామని వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో భక్తులు తదితరులు పాల్గొన్నారు

# మద్దిరేవుల నెహ్రూనగర్ నందు ఘనంగా కనుమ పండగ



**లక్కిరెడ్డిపల్లె జనవరి 16 ప్రజా జ్యోతి :** అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డిపల్లె మండలం మద్దిరేవుల గ్రామం నెహ్రూ నగర్ నందు ఘనంగా కనుమ పండుగను ఊరి ప్రజలు జరుపుకున్నారు పంటలు చేతికి అందడంలో తమకు సహాయపడిన పశుపక్షాదులను పూజించారు సంవత్సరంలో మిగిలిన రోజులన్నీ తమతో పాటు కష్టపడి పని చేసిన ఆవులను , ఎద్దులను పూజించి ప్రేమగా చూసుకునే రోజు ఇదే. పక్షులు కూడా రైతన్ననేస్తాలే. అందుకే వాటి కోసమే అన్నట్టు ఇంటి గుమ్మానికి ధాన్యపు కంకులు వ్రేలాడ తీశారు ఈ కనుమ పండుగకు ఉదయాన్నే కాటమరాయుడు కి కోళ్ల పొట్టేళ్లు మేకపోతులు బలి ఇచ్చి మాంసాన్ని ఇంటికి తెచ్చుకున్నారు ఆడవారు వేకుజామునే లేచి స్నానం ఆచరించి ఇంటి ముందర కల్లాపు చల్లి ముగ్గులు వేసే గొబ్బెమ్మలు ఏర్పాటు చేసి ఇంటి వద్ద దేవునికి పూజ చేసుకొని అలసంద పిండి వడలు చేసి కుటుంబ సభ్యులందరితో కలిసి భుజిస్తూ కనుమ పండగ చేసుకున్నారు పెళ్ళికాని బ్రహ్మచారి ఘంటా మారుతి మాధుర్ రాయల్ కాటమరాయుడికి భక్తిశ్రద్ధలతో ఉపవాసం ఉండి సాయంకాలం చిట్లకుప్ప కు అగ్గిపెట్టినప్పుడు మారుతికి వీపు పైన కాలుతున్నటువంటి ప్రసాదాన్ని విసిరారు వీపు పైన పడ్డటువంటి ప్రసాదాన్ని తీసుకొని తింటూ చిట్ల కుప్ప చుట్టూ తిరిగి ఒక్కపొద్దు తీర్చుకుని నాడు ఊరి ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో కాటమరాయుడికి నైవేద్యం సమర్పించి పూలు పళ్ళు టెంకాయను కొట్టి మొక్కులు తీర్చుకున్నారు ఈ కార్యక్రమంలో ఊరి ప్రజలతో పాటు చుట్టుపక్కల వాళ్ళు కూడా పాల్గొనడం జరిగినది

# యువతలో క్రీడా ప్రతిభను వెలికితీయడమే ముఖ్య ఉద్దేశ్యం

- అభివృద్ధి ,క్రీడా పోటీలతో గ్రామానికి నూతన ఊపిరి
- క్రీడలతో శారీరక దృఢత్వం,మానసిక ఉల్లాసం
- ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు
- నియోజకవర్గ అభివృద్దే లక్ష్యం
- మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక కృషి
- యువత క్రీడా రంగంలో ముందంజలో ఉండాలి
- ఎమ్మెల్యే నడుకుదుటి ఈశ్వర రావు



**రణస్థలం ,ప్రజాజ్యోతి న్యూస్ :** రణస్థలం మండలం పంచాయతీ లో భోగి , సంక్రాంతి, కనుమ పండగ సందర్భంగా ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు ,స్తానిక సర్పంచ్ పిన్నింటి వెంకట భానోజీ నాయుడు ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు, ఎచ్చెర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే నడుకుదుటి ఈశ్వర రావు ముఖ్య అతిథిగా పాల్గొని పోటీలను ప్రారంభించారు. అనంతరం శివాలయం నుండి ఎస్సీ కాలనీ వాటర్ వరకు నూతన సీసీ రోడ్డు నిర్మాణం ,నూతన బస్ స్టాప్ ను ప్రారంభించారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు . ఈ సందర్భంగా ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు మాట్లాడుతూ ఇటువంటి పండుగలు గ్రామీణ క్రీడా ప్రతిభను వెలికితీస్తాయన్నారు. యువత క్రీడల వైపు ఆకర్షితులై ఆరోగ్యంగా ,క్రమశిక్షణ తో ఉండాలని పేర్కొన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో గ్రామాల మౌలిక సదుపాయాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నానని ,రహదారులు మెరుగుపడితే ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పడతాయన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎన్.ఈ.ఆర్ మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్దే తన ధ్యేయమని స్పష్టం చేశారు. సీసీ రోడ్లు,బస్ స్టాపు లు ప్రజలకు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. యువత క్రీడారంగంలో రాణించేందుకు అన్ని రకాల ప్రోత్సాహాలు అందిస్తామని తెలిపారు. భవిష్యత్ లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పిసిని జగన్నాథం నాయుడు , కలిశెట్టి సూర్యనారాయణ ,వి. ఎన్ పురం సర్పంచ్ రామారావు , రణస్థలం ఎక్స్ సర్పంచ్ మాదాసు రమణయ్య, ఎంపిటిసి ప్రతినిధి మజ్జి వెంకటరమణ , వాల్ రమణ , కరిమజ్జి మల్లేష్ , పిన్నింటి సూర్యనారాయణ , రిటైర్డ్ ఎం.ఈ.ఓ అప్పలనాయుడు , కెల్ల లక్ష్మి నాయుడు, కెల్ల హేమంత్, గుడిపాటి ప్రదీప్ , ఏ .ఎం.సి డైరెక్టర్ కెల్ల అప్పలనాయుడు, యూట్యూబ్ రమణ , గొర్ల హరి ,కెల్ల మాలెచ్చి, బుడుమూరు దుర్గారావు , పిన్నింటి సత్యారావు , కరిమజ్జి కాశి ,పిన్నింటి రామారావు , కరిమజ్జి అప్పలనాయుడు , లంక రమణ, లంక రామారావు , వార్డ్ నెంబర్ లక్ష్మీనారాయణ , రౌతు రమణ , వాసు ,గొర్ల భద్రయ్య , కురుమ నాయుడు , కరిమజ్జి గోవింద్ సాయి, గౌరీ ,అప్పారావు సీతారాం సురేష ప్రేమ్ పంపు రెడ్డి అప్పలనాయుడు పిన్నింటి రమణ గోవిందు మరియు అంబేద్కర్ యూత్ మహిళలు యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.






# ఘనంగా వాండ్రంగి లో కోడెబళ్ళు

- ప్రారంభించిన ఏపీ సాధు పరిషత్ అధ్యక్షులు స్వామి శ్రీనివాసా నంద సరస్వతీ
- అధిక సంఖ్యలో తరలివచ్చిన ప్రజానీకం
- వ్యవసాయ జీవన విధానానికి ప్రతీకగా కనుమ : స్వామి శ్రీనివాసా నంద



**జి సిగడాం, ప్రజా జ్యోతి న్యూస్:** భోగి ,సంక్రాంతి , కనుమ పండుగ సందర్భంగా జి సిగడాం మండలం వాండ్రంగి గ్రామంలో నిర్వహించిన కోడేబళ్లు పందేరాలు అట్టహాసంగా జరిగాయి.హిందూ ,సాంస్కృతిక పద్ధతిలో పురాతన పల్లె సంస్కృతిని తలపించే రీతిలో ప్రతీ ఏటా ఇక్కడ రైతులు వేడుకగా ఈ పోటీలను నిర్వహించడం ఇక్కడ ఆనవాయితీ. ఎటువంటి రక్తపాతం , గొడవలు లేకుండా ప్రశాంత వాతావరణంలో గ్రామస్తులే అన్ని ఏర్పాట్లు చేసి ఈ పందేరాలను నిర్వహిస్తారు. శుక్రవారం నాడు కనుమ సందర్భంగా గ్రామంలో జరిగిన ఈ పందేరాలను ఏపీ సాధు పరిషత్ అధ్యక్షులు స్వామి శ్రీనివాసా నంద సరస్వతీ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. కనుమ పండుగ సందర్భంగా వైభవంగా నిర్వహించిన ఈ పోటీలను చూసేందుకు గ్రామస్తులతో పాటు పరిసర గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చారు.ముందుగా కోడి ,ఆవు దూడలకు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరిస్తారు. అనంతరం ఉత్సవాలకు తీసుకువస్తారు. ఈ ఉత్సవాల్లో యువకులు ఉత్సాహంగా పాల్గొంటారు.ఈ సందర్భంగా స్వామి శ్రీనివాసా నంద మాట్లాడుతూ భోగి , సంక్రాంతి, కనుమ పండుగలు ఆధ్యాత్మికతతో పాటు వ్యవసాయ జీవన విధానానికి అవినాభావ సంబంధం ఉందన్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఇంటింటా ఘనంగా జరుపుకునే మహో త్తరమైన పండుగ ఈ పెద్దల పండుగ అన్నారు .ఇందులో భాగంగా కనుమ పండుగ పశు సంపదకు అంకితమైన పండుగగా రైతన్న జీవితంలో కోడెబల్లు ముఖ్య పాత్రను పోషిస్తాయన్నారు.గత కొన్ని సంవత్సరాలుగా కనుమ పర్వదినాన ఈ సంప్రదాయాన్ని ఆనవాయితీగా కొనసాగిస్తు న్నారన్నారు. సంస్కృతి ,సాంప్రదాయాలు కనుమరుగయ్యే ఈ పరిస్థితుల్లో ఇటువంటివి భవిష్యత్ తరాలకు మన సంప్రదాయాలు అందించినట్లు అవుతుందన్నారు.ఈ సంద ర్భంగా బీజేపీ నాయకులు ,గ్రామ మాజీ సర్పంచ్ బూరాడ వెంకట రమణ మాట్లాడుతూ వాండ్రంగి గ్రామంలో పురాతన కాలం నుండి ప్రతీ ఏటా ఈ కోడెబల్లు పందేరాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. గతంలో ఈ కోడెబళ్ళు పందేరాలను వీక్షించేందుకు పొందూరు వెళ్ళేవాళ్ళమని కానీ గత 8 సంవత్సరాల నుండి గ్రామ రైతులంతా ఏకతాటిపై నిలబడి గ్రామంలో ఈ పందేరాలను పెద్దలందరూ నిర్వహిస్తున్నామన్నారు. ప్రతీ సంవత్సరం వ్యవసాయానికి ప్రతీకగా ఈ పండుగ నిర్వహిస్తున్నామన్నారు.అనంతరం పోటీలలో పాల్గొన్న రైతులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సాకేటి నాగరాజు , రిటైర్డ్ ఉపాధ్యాయులు కె భాస్కర రావు , చింత మల్లేశ్వర రావు ,, ఈశర్ల గోవింద , ఈ.ఈ సుగుణాకర్ రావు , శ్రీరామ సేవా మండల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





# హెల్మెట్ ధరించి ప్రాణాలు కాపాడుకోండి - ఎస్ఐ ధనుంజయుడు






**దువ్వూరు, జనవరి 16 (ప్రజా జ్యోతి) :** రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా దువ్వూరు మండల పరిధిలోని కానగూడూరు గ్రామంలో దువ్వూరు ఎస్ఐ ధనుంజయుడు మరియు హైవే పెట్రోలింగ్ ఆఫీసర్ విజయ్ ఆధ్వర్యంలో కానగూడూరు ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ నియమాలను గ్రామ ప్రజలకు వివరించారు.రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రతి ఒక్కరు కచ్చితంగా రోడ్డు భద్రత నియమాలు పాటించాలని అలాగే బైక్ డ్రైవింగ్ చేసేటప్పుడు కచ్చితంగా హెల్మెట్ ధరించాలని మరియు మద్యం సేవించి వాహనాలు నడపకూడదని అలాగే వాహనాలను అతివేగంగా నడపకూడదని తెలియజేయడం జరిగింది.

# ధవళ పేట గ్రామంలో పొట్టేలు పోటీలు



**జి.సిగడాం ,ప్రజాజ్యోతి న్యూస్ :** జి సిగడాం మండలం దవలపేట గ్రామంలో కనుమ పండుగ సందర్భంగా పొట్టేలు పోటీలను ఘనంగా నిర్వహించారు. గ్రామస్తులతో పాటు పరిసర గ్రామాల ప్రజలు తరలివచ్చి పోటీలలో పాల్గొన్నారు. పోటీలను వీక్షించేందుకు అధిక సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు. హొరా హొరీగా పోటీలు జరగగా గ్రామ మాజీ సర్పంచ్ కంచరాన సూరన్న నాయుడు కు చెందిన పొట్టేలు ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా ప్రథమ స్థానంలో నిలిచినవారికి బహుమతి ప్రధానం అందజేశారు.

# పొల్లూరు గ్రామంలో ఘనంగా రంగోలి పోటీలు





**మోతుగూడెం,జనవరి 16 (ప్రజాజ్యోతి):** పొల్లూరు గ్రామంలో సంక్రాంతి పండు గను పురస్కరించుకుని నిర్వహించిన రంగోలి కాంపిటీషన్ గ్రామంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ పోటీల్లో 18 బాక్సుల్లో ఇద్దరు చొప్పున మొత్తం 36 మంది మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు.పోటీల ఫలితాల్లో ఫస్ట్ ప్రైజ్ సునీత మరియు సిటీ,సెకండ్ ప్రైజ్ భవ్య మరియు సరస్వతి, థర్డ్ ప్రైజ్ దుర్గాదేవి మరియు వర్షిని,ఫోర్త్ ప్రైజ్ ఉపాసన మరియు మాధురివిజేతలను గ్రామ పెద్దలు ఏ. సూర్య కుమారి (పంతులమ్మ), కె. మణి న్యాయనిర్ణేతలుగా వ్యవ హరించి నిర్ణయించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, పిల్లలు కలిపి సుమారు వందమందికి పైగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ రంగోలి పోటీలను పేపకాయల జోసెఫ్, కె. ఈశ్వర్, కె. మల్లికార్జున్, కె. ప్రసాద్, జి. వెంకటేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు పేపకాయల శ్రీను, కుమార్ స్వామి శర్మ, పోతుల శ్రీను (ఏఈ), ఏ.వి.ఎన్. కామేష్, సిహెచ్. రమేష్, ఎం.ఆర్.వి. రమణ తదితరులు పాల్గొన్నారు.సంక్రాంతి సంబరాల్లో భాగంగా నిర్వహించిన ఈ రంగోలి పోటీలు గ్రామంలో పండుగ వాతావరణాన్ని మరింత పెంచాయి.

# పేదలకు వస్త్రదానం పంపిణీ



**జి సిగడాం , ప్రజా జ్యోతి న్యూస్:** సంక్రాంతి ,కనుమ పండుగ సందర్భంగా జి సిగడాం మండలం సంతవురిటి గ్రామంలో ఒక సామాన్య రైతు తల్లిదండ్రులు చిర్రా సొంబాబు ,సత్తెమ్మ వారి జ్ఞాపకార్థం కుమారుడు చిర్రా వెంకట రావు ,నిర్మల కుటుంబ సభ్యులు తమ మానవత్వాన్ని చాటుకున్నారు .ప్రతీ ఏడాది మారగానే ఈ సంవత్సరం కూడా తనకు తోచినంతలో 110 మందికి పేదలకు వస్త్ర దానం పంపిణీ చేశారు. ఆయన సేవాహృదయం ,అభినందనీయం , ఆదర్శ దాయకమని కొనియాడారు.

## కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక చట్టాలు రద్దు చేయాలి.

### సంయుక్త కిసాన్ మోర్చా నిరసన కార్యక్రమంలో

### ఎస్కే యం,టియు నాయకుల పిలుపు

కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని జనవరి 16న నారాయణగూడ ఫ్లైఓవర్ దగ్గర జరిగిన నిరసన కార్యక్రమం లో సంయుక్త కిసాన్ మార్చా (ఎస్ కే యం), కార్మిక సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సంయుక్త కిసాన్ మోర్చా రాష్ట్ర కన్వీనర్లు టీ సాగర్,పశ్య పద్మ, సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్,ఆర్ వెంకట్రాములు, జక్కుల వెంకటయ్య, తుకారాం నాయక్,విజయ్ లు మాట్లాడుతూ... 4 లేబర్ కోడ్ లు, విద్యుత్ సవరణ బిల్లు, విత్తన చట్టం, విబి జి రామ్ జి బిల్లును వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు పిలుపునిచ్చారు.విద్యుత్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు తెలియజేయాలని నల్ల జెండాలు ,నల్ల బ్యాడ్జీలతో జిల్లా కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు చేయాలని పిలుపునిచ్చారు.గత 11 సం?రాలుగా కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రజల హక్కులను కాలారాయడమే కాక, రాష్ట్రాల హక్కులను హరిస్తూ చట్టాలను చేసింది. ఒక వైపున ప్రజాసంక్షేమం వల్లిస్తూనే. మరో వైపున కార్పొరేట్లకు లక్షల కోట్లు దోచిపెడుతున్నది. మోడీ పాలనలో కార్పొరేట్ సంస్థలకు రూ. 18 లక్షల కోట్లు రాయితీలు ఇచ్చింది. చివరికి ప్రభుత్వ రంగ సంస్థలను అదానీ, అంబానీలకు కట్టబెడుతున్నది. అత్యంత ప్రమాదకరమైన లేబర్ కోడ్లను అమలు చేసి కార్మికుల హక్కులను కాలరాసింది.29 కార్మిక చట్టాలను 4 కోడ్ లుగా మార్చింది. కార్మికులు ట్రేడ్ యూనియన్లు పెట్టుకోవడానికి ఆంక్షలు పెట్టడం, వృత్తి రక్షణ, ఆరోగ్యం, పని పద్ధతులు, కార్మికుల హక్కులు లేకుండా చస్తున్నది. పై 4 కోడ్ ల వలన గతంలో 100 మంది కార్మికులు పని చేసే రంగాన్ని ట్రేడ్ యూనియన్ చట్టాల కింద గుర్తించగా, మార్చిన విధానాల వల్ల ఆ సంఖ్యను 300లకు పెంచారు. 300 లోపు కార్మికులు పని చేసే కంపెనీ పై ప్రభుత్వానికి ఎలాంటి బాధ్యతక ఉండదు. జాతీయ విత్తన బిల్లు ద్వారా బిల్లు ద్వారా తెనాలి ఖండించే రైతాంగానికి విత్తనాలు పండించే రైతాంగానికి ఏ రకమైన ప్రయోజనం లేదు విత్తనాల రేట్లు గాని నష్టపోయిన సందర్భంగా పరిహారంగానే నిర్ణయించే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు లేకుండా కేంద్రమే తన ఇష్టానుసారంగా బడా కార్పొరేట్లకు కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నారు."వికసిత్ భారత్- జి రామ్ జీ" చట్టాన్ని రద్దు చేయాలివామపక్షాల పోరాట ఫలితంగా "మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి గ్యారంటీ చట్టం -2005ళీ రూపొందింది. రాష్ట్రాల వాటాని పెంచి కేంద్రం తన బాధ్యత నుంచి తప్పుకొని మహాత్మా గాంధీ పేరునే తొలగించడం దుర్మార్గమని అన్నారు.

## సొంత గ్రామంలో ఎమ్మెల్యే కాలే యాదయ్య వీరంగం

**ఉప సర్పంచ్ బేగరి రాజు పై దాడి చేసిన ఎమ్మెల్యే, ఆయన అనుచరులు**

**సర్పంచ్ ఎలక్షన్లో సొంత గ్రామంలో తను నిలబెట్టిన అభ్యర్థి ఓటమి జీర్ణించుకోలేక ఇవన్నీ చేస్తున్నాడని బాధితులు ఆరోపణ**

**తన అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీ బ్యానర్లు చించివేత**

**చేవెళ్ల :** ఇటీవల జరిగిన సర్పంచ్ ఎలక్షన్లో ఎమ్మెల్యే కాలే యాదయ్య సొంత గ్రామంలో ఆయన నిలబెట్టిన అభ్యర్థి రవీందర్ రెడ్డి పైన అనంతరాములు అనే వ్యక్తి భారీ మెజారిటీతో గెలవడం ఎమ్మెల్యే కాలే యాదయ్య ఇప్పటికి జీర్ణించుకోలేకపోతున్నారు. గెలిచిన వ్యక్తి ఇటీవల చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ భీమ్ భరత్చ, మాజీ ఎమ్మెల్సీ యాదిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరాడు. అప్పటినుండి సర్పంచ్ అనంతరాములు మరియు ఉప సర్పంచ్ బేగరు రాజు మరియు కాంగ్రెస్ పార్టీ కి చెందిన సీనియర్ నాయకులు కార్యకర్తల పైన అనునిత్యం ఏదో ఒక విధంగా రెచ్చగొడుతూ వారితో గొడవ పడుతూ గ్రామంలో ఇబ్బందులకు గురి చేస్తున్నాడు. సంక్రాంతి పండుగ సందర్భంగా చింతల్ పేట్ గ్రామంలో సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ బ్యానర్లు వేయించారు.కాంగ్రెస్ పార్టీకి చెందిన అన్ని బ్యానర్లను ఎమ్మెల్యే దగ్గరుండి చించి వేశారు. ఉప సర్పంచ్ బేగరు రాజుకు ఫోన్ చేసి లంజాకొడక అనిసంబోధిస్తూ ఇష్టం వచ్చినట్లు పెట్టి ఎక్కడున్నా ఉన్న దగ్గర రావాలని చెప్పేసి పిలిపించుకున్నారు. తరువాత ఎమ్మెల్యే, ఆయన అనుచరులు అందరు కలిసి ఉప సర్పంచ్ రాజు పైన అదే విధంగా సర్పంచ్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకుల పైన దాడి చేసారు. రు. ఎమ్మెల్యే స్థాయి వ్యక్తీ ఇలాంటి చిల్లర పనులు చేయడం చాలా సిగ్గు చేటు అని సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ గ్రామస్తులు ఆవేదన చెందుతున్నారు.

## హాట్ బెలూన్ ఫెస్ట్ రెడీ

**హైదరాబాద్ :** హైదరాబాద్ నగరంలో రంగురంగుల 'హాట్ ఎయిర్ బెలూన్ ఫెస్టివెల్' ప్రారంభమైంది. శుక్రవారం మొదలైన ఈ వేడుక ఆదివారం వరకు మూడు రోజుల పాటు జరగనుంది. గోల్కొండ కోట సమీపంలోని గోల్ఫ్ క్లబ్ వేదికగా పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఈ ఉత్సవాలను ప్రారంభించారుమంత్రి జూపల్లి కృష్ణారావు స్వయంగా హాట్ ఎయిర్ బెలూన్లో విహరించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఆకాశంలో గంటన్నర పాటు సుమారు 13 కిలోమీటర్లు ప్రయాణించారు. మంత్రి ప్రయాణించిన హాట్ ఎయిర్ బెలూన్ గోల్ఫ్ క్లబ్ నుంచి ప్రారంభమై అప్పాజీగూడ శివారులో దిగింది. హాట్ ఎయిర్ బెలూన్లో ప్రయాణించడం ఒక చిరస్మరణీయ అనుభవమని మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. హాట్ ఎయిర్ బెలూన్ ఫెస్ట్ ద్వారా రాష్ట్ర పర్యాటక శాఖ ఒక సరికొత్త అధ్యయనానికి నాంది పలికిందని ఆయన అన్నారు. ఉదయం 18 హాట్ ఎయిర్ బెలూన్లలో దాదాపు 40 మంది ప్రయాణించారు.హాట్ ఎయిర్ బెలూన్ ఫెస్ట్, డ్రోన్ ఫెస్ట్, కైట్ ఫెస్ట్ వంటి కార్యక్రమాలతో పర్యాటక శాఖ ప్రజలను ఆకట్టుకుంటోందని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. సంస్కృతి, సాంకేతికతల కలయికతో పర్యాటక శాఖ ముందుకు వెళ్తోందని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని పెట్టుబడులకు గమ్యస్థానంగా మార్చడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందని అన్నారు.

## టీఎస్ ఐపాస్‌కు నీతిఅయోగ్‌కు ప్రశంస

**హైదరాబాద్ :** తమ ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి కేసీఆర్ రూపకల్పన చేసిన టీఎస్ ఐపాస్ విధానం దేశంలోనే అత్యుత్తమమైనదని సాక్షాత్తు నీతి ఆయోగ్ తన తాజా నివేదికలో ప్రశంసించడం తెలంగాణకు గర్వకారణమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. పారిశ్రామిక రంగంలో తెలంగాణ సాధించిన ప్రగతి, కేసీఆర్ దార్శనికతకు ఈ గుర్తింపే నిలువెత్తు నిదర్శనమని తెలిపారు. కొట్లాడి సాధించుకున్న తెలంగాణను పదేళ్ల కాలంలోనే దేశానికే పారిశ్రామిక దిక్సూచిగా మార్చడంలో టీఎస్ ఐపాస్ పోషించిన పాత్ర అత్యంత కీలకమని కేంద్ర ప్రభుత్వ సంస్థే చెప్పడం గొప్ప విషయమని ఆయన అభిప్రాయపడ్డారు.పరిశ్రమల ఏర్పాటుకు ఉన్న అడ్డంకులను తొలగించి, సింగిల్ విండో విధానంలో కేవలం 15 నుంచి 30 రోజుల్లోనే అన్ని అనుమతులు ఇచ్చేలా టీఎస్ ఐపాస్‌ను రూపొందించామని కేటీఆర్ గుర్తుచేశారు. అవినీతికి ఏమాత్రం తావులేని అత్యంత

# అభయ విద్యానిధి సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా సంక్రాంతి సంబరాలు





**గుంతకల్లు జనవరి 16 (ప్రజా జ్యోతి):** శుక్రవారం గుంతకల్లు పట్టణంలోని నామాల సెట్ ఫంక్షన్ హాల్ నందు అభయ విద్యనిధి సొసైటీ ఆధ్వర్యంలో పల్లెటూరు వాతావరణం తల పించే విధంగా మన ప్రాచీన సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే విధంగా సంక్రాంతి వేడుకలను సంప్రదాయబద్ధం గా నిర్వహించారు. క్రాంతి అంటే వెలుగు, సంక్రాంతి అంటే సరియిన వెలుగు, జ్ఞానం మన లో వెలగడం అనేదానికి ప్రతీక గా, క్రొత్త పంటలు మన ఇంటికి వచ్చే శుభసందర్భం లో సంక్రాంతి పండుగ జరుపు కుంటామని,ఈ నవీన కాలం లో మరచిపోతున్న మన సంప్రదాయాలను మన తర్వాత తరం వారికి అందచా లన్నే సదు ద్దేశంతో అభయ విద్యానిధి సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా సంక్రాంతి సంబరాలు పల్లెటూరి వాతావరణము ను తలపించాయి. మన ప్రాచీన సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే విధంగా వేడుకలు సాంప్రదాయబద్ధంగా కొనసా గాయి. రంగురంగుల రంగవల్లి కలను అందంగా అలంకరించి, ఆ రంగవల్లులు చుట్టూ పాటల తో ఎంతో ఆనందంగా కోలాహ లంగా నృత్యాలతో అలరించా రు.అలాగే కోడిపందాలు కోడి పందాలలో ఇద్దరి మధ్యలో పోటీలు పెట్టి ఎంతో ఆహ్లాదం గా జరిగాయి. 5 సంవత్సరాల లోపు పిల్లలకు భోగి పండ్లు పోసి భోగి విశేషాలు భోగిపళ్ళ విశేషాలు తెలిపి అందరినీ ఒక ఆహ్లాదకరమైన వాతావరణం లో పేరంటం లాగా చేసారు. ముందుగా కృష్ణుడికి భోగి పళ్ళు పోసి ఆ తర్వాత పిల్లలకి భోగి పళ్ళు పోసారు. మనలోని దుర్గుణాలను భోగి మంటలలో వేసి కొత్తవి సద్గుణాలు మనలో కి స్వాగతించే సంస్కృతిని అందరికీ తెలియచేస్తూ భోగి మంటలు వేసి ఆటపాటలతో ఆహ్లాదంగా భోగిమంటలు చుట్టూ నృత్యాలు చేసి అంద రూ ఆనందించారు.కొత్త పంట మీ ఇంటికి వచ్చినప్పుడు ఎంత ఆనందంగా ఉంటుందో ఆ ఆనందాన్ని అందరితో పంచుకొని ఆ కొత్త పంటని స్వాగతిచ్చారు.ఈ కార్యక్రమం లో ప్రముఖులు లక్ష్మీ బాలయ్య, గెట్స్ ఇంజనీరింగ్ కాలేజ్ పద్మావతి, అభయ విద్యానిధి ఫౌండర్ చైర్మన్ వసుంధర, అధ్యక్షులు మాధవి లత, సెక్రటరీ వరలక్ష్మి, ట్రెజరర్ ఇందిరా,ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్షులు సునీత,లైన్స్ క్లబ్ మెంబర్ రేణుక, జయలక్ష్మి, ఆర్ఎస్ఎస్ సభ్యురాలు పద్మ తదితరులు పాల్గొన్నారు.

# వయోవృద్ధులకు టాస్కా ఆసరా

**జగిత్యాల :** వయో వృద్ధులకు తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ ఆసరాగా ఉందని,వయోవృద్ధుల సం రక్షణ చట్టాన్ని పకడ్బందీగా అమలుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు ఆదేశాలు జారీచేశారని సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ అన్నారు.శుక్రవారం ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో వయోధికుల సంరక్షణ చట్టం పై జిల్లా స్థాయి లో అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా 12 మంది నిరుపేదలకు నూతన వస్త్రాలు,దుప్పట్లు,టవల్స్ హరి ఆశోక్ కుమార్ చేతుల మీదుగా అందజేశారు.అలాగే వివిధ రంగాల్లో విశిష్ట సేవలందించిన 36 మంది సీనియర్ సిటీజేన్ల ను మెమోంటోలు,శాలువాలతో సన్మానించారు.అనంతరం హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆధ్వర్యంలో జిల్లాలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్,కోరుట్ల ఆర్డీవో జీవాకర్ రెడ్డి,మెట్ పల్లి ఆర్డీవో శ్రీనివాస్ లు వృద్ధుల నిరాదరణ కేసుల పరిష్కారంలో రాష్ట్రంలో నెంబర్ వన్ గా నిలిచారన్నారు.వయోవృద్ధులైన తల్లిదండ్రులని నిరాదరిస్తే 3 నెలల జైలు శిక్ష తోపాటు జరిమాన ఆర్డీవో విధిస్తారని,మోసం తో ఆస్తులు రిజిస్ట్రేషన్ చేసుకుంటే తిరిగి తల్లిదండ్రుల పేరిట కలెక్టర్ కు మార్చే అధికారం ఉందని వయోవృద్ధుల చట్టంలో ని అంశాలపై అవగాహన కల్పించారు..ఈ కార్యక్రమంలో



సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,కోశాధికారి వెల్ములు ప్రకాష్ రావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.హన్మంత్ రెడ్డి,రాష్ట్ర కార్యదర్శి జీ.ఆర్.దేశాయ్,జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం విజయ్, పి.ఆశోక్ రావు సంయుక్త కార్యదర్శులు బొబ్బటి కరుణ,కే.సత్యనారాయణ,ఎమ్.డి.యాకూబ్,నాయిని సంజీవ రావు, కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం,ధర్మపురి అధ్యక్షుడు కండ్లే గంగాధర్,కార్యదర్శి దుబ్బేశం, గొల్లపల్లి అధ్యక్షుడు వీరారెడ్డి,మెట్పల్లి అధ్యక్షుడు వొజ్జల బుచ్చిరెడ్డి, కథలాపూర్ అధ్యక్షుడు అల్లూరి బాపు రెడ్డి,ఉమ్మడి జిల్లా యువజన జేఏసీ అధ్యక్షుడు ధోనూరి భూమాచారి మహిళా జేఏసీ అధ్యక్షులు కస్తూరి శ్రీమంజరి,గంగం జలజ, జిల్లా, డివిజన్,మండలాల సీనియర్ సిటీజేన్స్,వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# సికింద్రాబాద్‌ను మల్కాజ్ గిరిలో కలిపేస్తారా

**హైదరాబాద్ :** సికింద్రాబాద్‌కు శతాబ్దాలుగా ఉన్న ప్రత్యేక చరిత్రను ఎవ్వరూ మరిచిపోలేరని మాజీ మంత్రి, సనత్‌నగర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సికింద్రాబాద్‌కు చెందిన నార్త్ జోన్ ప్రాంతాలను తీసుకెళ్లి మల్కాజిగిరిలో కలిపేశారని ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది సికింద్రాబాద్ అస్తిత్వానికే ప్రమాదంగా మారుతోందని వ్యాఖ్యానించారు. ఈ నిర్ణయానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు గట్టిగా ఒత్తిడి తీసుకురావాలని ఆయన పిలుపునిచ్చారప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేకపోవడాన్ని కప్పిపుచ్చుకో వడానికే సీఎం రేవంత్ రెడ్డి ఇలాంటి నిర్ణయాలు తీసుకుంటు న్నారని తలసాని విమర్శించారు. అసలు సమస్యలపై దృష్టి పెట్టకుండా తుగ్లక్ పాలనలా వ్యవహరించడం సరికాదని సూచించారు. సికింద్రా బాద్ పేరును మార్చేందుకు కూడా కుట్ర జరుగుతోందని ఆరోపించారు. సికింద్రాబాద్ అనేది కేవలం ఒక ప్రాంతం మాత్రమే కాదని, ఇక్కడి ప్రజలకు అది ఒక భావోద్వేగమని చెప్పారు. తమ గుర్తింపు, అస్తిత్వాన్ని కాపాడుకోవాల్సిన కీలక సమయంలో ఉన్నామని ఆయన స్పష్టం చేశారుసికింద్రాబాద్ కార్పొరేషన్ జిల్లా ఏర్పాటు కోసం చేపడుతున్న శాంతియుత ర్యాలీని ప్రజలందరూ కలిసి విజయవంతం చేయాలని



తలసాని కోరారు. ఒకవేళ ప్రభుత్వం ఈ ర్యాలీకి అనుమతి ఇవ్వకపోతే, కోర్టును ఆశ్రయించి అనుమతి తీసుకుంటామని తెలిపారు.

**17న ర్యాలీ**

సుదీర్ఘ చరిత్ర కలిగిన సికింద్రాబాద్ ఆనవాళ్లను తుడిచివేసేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కుట్ర చేస్తోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సికింద్రాబాద్ చరిత్రను, అస్తిత్వాన్ని, ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తామంటే ఊరుకునేది లేదని ఆయన హెచ్చరించారు. 'బచావో సికింద్రాబాద్' పేరుతో ఈ నెల 17న సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుంచి శాంతి ర్యాలీ నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.కంటోన్మెంట్ నియోజ కవర్గం బీఆర్ఎస్ పార్టీ సమావేశంలో తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ, ఈ ర్యాలీకి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరవుతారని వెల్లడించారు. సికింద్రాబాద్ నియోజకవర్గంపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తోన్న కుట్రలను తిప్పికొట్టాలని ఈ సమావేశంలో ఆయన పిలుపునిచ్చారు. పార్టీలకతీతంగా పాల్గొని ఈ శాంతి ర్యాలీని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.కాగా, సికింద్రాబాద్ పేరును మార్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని బీఆర్ఎస్ నాయకులు ఆరోపిస్తున్నారు. సికింద్రాబాద్‌కు సుదీర్ఘ చరిత్ర ఉందని, కాబట్టి ఈ పేరును మార్చే ప్రయత్నాలను ఎట్టి పరిస్థితుల్లో అంగీకరించేది లేదని వారు చెబుతున్నారు. ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా ప్రభుత్వం ముందుకు పోతోందని ఆరోపిస్తున్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చలేక పేర్ల మార్పుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెరలేపిందని వారు ఆరోపిస్తున్నారు.

# రోడ్డు భద్రత నియమాలు తప్పక పాటిస్తే ప్రయాణం సురక్షితం

**పెద్దపల్లి :** రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ ప్రయాణం సురక్షితం గా సాగించాలని పెద్దపల్లి డీసీపీ రామ్ రెడ్డి అన్నా రు. ఇం దులో భాగంగా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అరైవ్ ?.. అలై వ్ కార్యక్రమం నిర్వహిస్తుంద న్నారు. ఇందులో భా గంగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఉత్తర్వుల మేరకు పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్దపల్లి పురపాలక సంఘంలోని ఉద్యోగులకు రోడ్డు భద్రత నియమాలపై శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ, రోజు రోజుకు పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనే నని ఆయన తెలిపారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్లు, ఇతర నాలుగు చక్రాల వాహనాల్లో ప్రయాణించే వారు సీట్



బెల్ట్ తప్పనిసరిగా ఉప యోగించాలని సూచించా రు. అలాగే సెల్ ఫోన్ మాట్లాడు తూ డ్రైవింగ్ పరిపాటిగా మారిందన్నా రు. చిన్న చిన్న నియమాలు ప్రమాద సమయంలో ప్రాణాలను కాపాడే కీలక భద్రతా చర్యలని డీసీపీ వివరించారు. అధిక వేగం, మద్యం సేవించి వాహ నాలు నడపడం, మొబైల్ ఫోన్ వినియోగిస్తూ డ్రైవింగ్ చేయ డం వంటి ప్రమాదకర అలవా ట్లను పూర్తిగా నివారించాలని కోరారు. ట్రాఫిక్ సిగ్నల్స్, రోడ్డు సిగ్నల్స్ పాటిస్తూ వాహనాలు నడపడం ద్వారా ప్రమాదాల ను తగ్గించవచ్చుని తెలిపారు. ప్రతి వ్యక్తి సురక్షితంగా తన గమ్యస్థానానికి చేరుకోవడమే నని, ఇందుకోసం ప్రభుత్వ ఉద్యోగులు ముందుగా రోడ్డు భద్రత నియమాలను పాటించి ప్రజలకు ఆదర్శంగా నిలవాల ని డీసీపీ పిలుపునిచ్చారు. ఈ అవగాహన కార్యక్రమంలో పెద్దపల్లి ఏసీపీ జి. కృష్ణ, మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ పెద్దపల్లి సీఐ కె. ప్రవీణ్ కుమార్, ట్రాఫిక్ సీఐ బి. అనిల్ కుమార్, పెద్దపల్లి టౌన్ ఎస్ ఐ జె. లక్ష్మణ్ రావు లు పురపాలక సంఘం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నల్ల జీలకర్రతో కీళ్లనొప్పులకు చెక్!



చలికాలంలో పెరిగే బరువును చూసి ఆందోళన చెందుతున్నారా? కీళ్లనొప్పులు వేధిస్తున్నాయా? అయితే మీ వంటగదిలోని నల్ల జీలకర్రను ఒకసారి నమ్మండి. పురాతన కాలం నుండి ఆయుర్వేదంలో దీనికి ప్రత్యేక స్థానం ఉంది. చలికాలం వచ్చిందంటే చాలు.. వేడివేడి బజ్జీలు, సమోసాలు వంటి వేయించిన ఆహార పదార్థాలు తినాలనిపిస్తుంది. అదే సమయంలో చలి వల్ల శారీరక శ్రమ తగ్గిపోతుంది. ఫలితంగా శరీరంలో కొవ్వు పేరుకుపోయి బరువు పెరగడం, జీర్ణక్రియ మందగించడం వంటి సమస్యలు మొదలవుతాయి. ఈ సమస్యలన్నింటికీ వంటగదిలో ఉండే నల్ల జీలకర్ర ఒక అద్భుతమైన పరిష్కారం అని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. చలికాలంలో వ్యాయామం తగ్గడం వల్ల శరీరం కొవ్వును నిల్వ చేసుకుంటుంది. నల్ల జీలకర్ర శరీరంలో కొత్త కొవ్వు కణాలు ఏర్పడకుండా నిరోధిస్తుంది. ఇది సహజంగా బరువు తగ్గడానికి, స్థూలకాయాన్ని నియంత్రించడానికి సహాయపడుతుంది. చలికాలంలో రక్తనాళాలు కుంచించుకుపోవడం వల్ల గుండెపై ఒత్తిడి పెరుగుతుంది. నల్ల జీలకర్ర శరీరంలోని చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి, మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతుంది. దీనివల్ల రక్త ప్రసరణ సాఫీగా జరిగి గుండె జబ్బుల ప్రమాదం తగ్గుతుంది. సాధారణంగా ఈ సీజన్‌లో జీర్ణక్రియ నెమ్మదిస్తుంది. నల్ల జీలకర్ర జీవక్రియను వేగవంతం చేస్తుంది. దీనివల్ల తీసుకున్న ఆహారం త్వరగా జీర్ణమవడమే కాకుండా శరీరానికి కావాల్సిన శక్తి అందుతుంది. చలికాలంలో చాలా మందిని వేధించే ప్రధాన సమస్య కీళ్ల నొప్పులు. నల్ల జీలకర్రలో ఉండే యాంటీ-ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు శరీరంలోని వాపులను తగ్గించి, కీళ్ల నొప్పుల నుండి ఉపశమనం కలిగిస్తాయి. చలికాలంలో వచ్చే జలుబు, దగ్గు, గొంతు నొప్పి వంటి ఇన్ఫెక్షన్లతో పోరాడటానికి ఇందులోని యాంటీఆక్సిడెంట్లు సహాయపడతాయి. ఇది శరీర రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేస్తుంది. నల్ల జీలకర్రను దోరగా వేయించి పొడి చేసుకోవాలి. ప్రతిరోజూ ఉదయం అర టీస్పూన్ పొడిని గోరువెచ్చని నీటిలో లేదా తేనెతో కలిపి తీసుకోవచ్చు. మీరు తాగే టీలో కూడా చిటికెడు పొడిని కలుపుకోవచ్చు.

## గోల్డెన్ మిల్క్ రాత్రిపూట తాగితే..



గోల్డెన్ మిల్క్ శరీరంలో వాపులు, నొప్పులు తగ్గించేందుకు సహాయపడతాయని నిపుణులు అంటున్నారు. పసుపు పాలు తాగితే రోగనిరోధక శక్తి పెరుగుతుంది. జలుబు, జ్వరం, దగ్గు తగ్గిపోతుంది. దీని వల్ల జ్ఞాపకశక్తి పెరగడం సహా జీర్ణక్రియ మెరుగు అవుతుంది. బంగారు పాలలో ఉండే పదార్థాలు డయాబెటిస్ ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. గోల్డెన్ మిల్క్ అంటే పాలలో పసుపు పొడి కలిపితే దాన్ని గోల్డెన్ మిల్క్ అని పిలుస్తారు. రాత్రివేళ పడుకునే ముందు గోల్డెన్ మిల్క్ తాగడం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయి. బాగా నిద్ర పడుతుంది. పసుపు పాలను తాగడం వల్ల శరీరానికి శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్స్ కర్కుమిన్ పుష్కలంగా లభిస్తుంది. గోల్డెన్ మిల్క్ శరీరంలో వాపులు, నొప్పులు తగ్గించేందుకు సహాయపడతాయని నిపుణులు అంటున్నారు. పసుపు పాలు తాగితే రోగనిరోధక శక్తి పెరుగుతుంది. జలుబు, జ్వరం, దగ్గు తగ్గిపోతుంది. దీని వల్ల జ్ఞాపకశక్తి పెరగడం సహా జీర్ణక్రియ మెరుగు అవుతుంది.పసుపు పాలు తాగడం వల్ల మీ రోగనిరోధక శక్తి పెరుగుతుంది. జలుబు, కడుపు నొప్పి, ఫ్లూ వంటి వివిధ ఆరోగ్య సమస్యల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. చిటికెడు పసుపు పొడితో కలిపిన పాలు తాగడం చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. బలహీనమైన రోగనిరోధక శక్తి ఉన్నవారు పసుపు పాలు తాగడం వల్ల ప్రయోజనం పొందవచ్చు. కొన్ని అధ్యయనాలు కూడా పసుపు పాలు తాగడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుందని సూచిస్తున్నాయి. బంగారు పాలు తాగడం వల్ల బాగా నిద్రపోవచ్చు. పడుకునే ముందు ఒక గ్లాసు గోరువెచ్చని పసుపు పాలు తాగడం వల్ల బాగా నిద్రపడుతుంది. మీరు నిద్రలేమితో బాధపడుతుంటే లేదా రాత్రిపూట చాలాసార్లు మేల్కొంటే, పసుపు పాలు తాగడం వల్ల ఈ సమస్యలు తగ్గుతాయి. పసుపు పాలు అంతర్గత గాయాలు, మంటలను కూడా నయం చేస్తాయి. శరీరానికి విశ్రాంతినిస్తాయి. బంగారు పాలలో ఉండే పదార్థాలు డయాబెటిస్ ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. గరిష్ట ప్రయోజనాల కోసం, దీనిని అల్లం, దాల్చిన చెక్కతో కలిపి తీసుకోవచ్చు. రోజుకు 1-6 గ్రాముల దాల్చిన చెక్క తీసుకోవడం వల్ల ఫాస్టింగ్ షుగర్ స్థాయిలు 29శాతం తగ్గుతాయి. అదనంగా, దాల్చిన చెక్క ఇన్సులిన్ నిరోధకతను తగ్గిస్తుంది. పసుపు పాలు తాగడం మధుమేహం ఉన్నవారికి ప్రయోజనకరంగా ఉంటుంది. పసుపు పాలు శక్తివంతమైన శోథ నిరోధక లక్షణాలను కలిగి ఉంటాయి. దీర్ఘకాలిక మంట, జీవక్రియ సింద్రోమ్, అల్జీమర్స్ వ్యాధి, గుండె జబ్బులతో సహా అనేక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించడంలో దీనిని తీసుకోవడం చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఆర్థరైటిస్ ఉన్నవారు ఈ బంగారు పాలను తీసుకోవడం వల్ల ప్రయోజనం పొందవచ్చు. బంగారు పాలు మీ మెదడుకు కూడా మంచిది. కర్కుమిన్ మెదడు నుండి ఉత్పన్నమయ్యే న్యూరోట్రోఫిక్ కారకం (ఃఆఔఈ) స్థాయిలను పెంచుతుందని అధ్యయనాలు చూపిస్తున్నాయి.

## షుగర్ ఫ్రీ బిస్కెట్లు సైతం డయాబెటిస్‌కు కారణమవుతాయా?



ఈ రోజుల్లో డయాబెటిస్ అనేది సర్వసాధారణంగా మారిపోయింది. కానీ తీవ్రమైన వ్యాధిగా మారుతోంది. ఎవరికైనా డయాబెటిస్ ఉన్నట్లు నిర్ధారణ అయిన వెంటనే, వారు వెంటనే వివిధ రకాల ఆహార పదార్థాలను నివారించాలని సలహా ఇస్తారు. మొదట, చక్కెరను నిషేధిస్తారు. తరువాత స్వీట్లు, బిస్కెట్లు, స్నాక్స్, బంగాళాదుంపలు, శుద్ధి చేసిన పిండి, గోధుమ పిండి కూడా తినకుండా కట్టడి చేస్తారు. ఈ రోజుల్లో డయాబెటిస్ అనేది సర్వసాధారణంగా మారిపోయింది. కానీ తీవ్రమైన వ్యాధిగా మారుతోంది. ఎవరికైనా డయాబెటిస్ ఉన్నట్లు నిర్ధారణ అయిన వెంటనే, వారు వెంటనే వివిధ రకాల ఆహార పదార్థాలను నివారించాలని సలహా ఇస్తారు. మొదట, చక్కెరను నిషేధిస్తారు. తరువాత స్వీట్లు, బిస్కెట్లు, స్నాక్స్, బంగాళాదుంపలు, శుద్ధి చేసిన పిండి, గోధుమ పిండి కూడా తినకుండా కట్టడి చేస్తారు. దీనివల్ల ప్రజలు ఏమి తినాలి. ఏమి తినకూడదు అని ఆలోచిస్తున్నారు. ఈ సందిగ్ధతను సద్వినియోగం చేసుకుని, మార్కెట్ చక్కెర రహిత ఉత్పత్తులతో నిండిపోయింది. బిస్కెట్లు, చాక్లెట్లు, ఐస్ క్రీం, స్వీట్లు ఇలా దాదాపు ప్రతిదీ చక్కెర రహితంగా లేబుల్స్ అందుబాటులోకి వచ్చాయి.మధుమేహ వ్యాధిగ్రస్తులు తరచుగా వీటిని సంకోచం లేకుండా తింటారు. వాటిలో చక్కెర లేనందున, తమ రక్తంలో చక్కెర స్థాయిలను ఎలా పెంచుకోగలరని ఆలోచిస్తారు? అయితే, "చక్కెర రహిత" అనే పదం తరచుగా ప్రజలను తప్పుదారి పట్టిస్తుందని వైద్యులు అంటున్నారు. ప్రజలు తరచుగా చక్కెర రహిత బిస్కెట్లను పూర్తిగా ఆరోగ్యకరమైనవిగా భావిస్తారు. ప్రతిరోజూ తినడం ప్రారంభిస్తారు. అయితే నిజం దీనికి విరుద్ధంగా ఉంటుందంటున్నారు వైద్యులు. చాలావరకు చక్కెర రహిత బిస్కెట్లు శుద్ధి చేసిన పిండితో తయారు చేయడం జరుగుతుంది. వాటిలో తెల్ల చక్కెర లేకపోయినా, శుద్ధి చేసిన పిండి రక్తంలో చక్కెరను వేగంగా పెంచుతుంది. వాటిలో తరచుగా శుద్ధి చేసిన నూనెలు, ట్రాన్స్ ఫ్యాట్‌లు ఉంటాయి. ఇవి అనారోగ్యకరమైనవి. శుద్ధి చేసిన పిండిని తీసుకోవడం వల్ల ఇన్సులిన్ స్థాయిలు అకస్మాత్తుగా పెరుగుతాయి. దీనివల్ల రక్తంలో చక్కెర శాతం పెరుగుతుంది. అందుకే చక్కెర రహిత బిస్కెట్లను ప్రతిరోజూ పెద్ద పరిమాణంలో తీసుకోవడం మధుమేహ వ్యాధిగ్రస్తులకు హానికరం. మధుమేహం లేని వారు కూడా భవిష్యత్తులో మధుమేహం వచ్చే ప్రమాదాన్ని పెంచుకోవచ్చని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. మీరు చక్కెర లేని బిస్కెట్లు తింటుంటే, అవి మంచిదని భావించి వాటిని అతిగా తినకూడదని అర్థం చేసుకోవడం ముఖ్యం. వైద్యులు మీ తీసుకోవడం రోజుకు ఒకటి లేదా రెండు బిస్కెట్లకు పరిమితం చేయాలని, అప్పుడప్పుడు మాత్రమే తీసుకోవాలని సలహా ఇస్తున్నారు. ప్రతిరోజూ టీతో బిస్కెట్లు తినే అలవాటును మానుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. చక్కెర లేని బిస్కెట్లు కొనుగోలు చేసేటప్పుడు, లేబుల్‌ను తప్పకుండా చదవండి. బిస్కెట్లు శుద్ధి చేసిన పిండితో తయారు చేయబడ్డాయా లేదా గోధుమలతో తయారు చేయబడ్డాయా అని తనిఖీ చేయండి. వాటిలో మంచి ఫైబర్ కంటెంట్ ఉండాలి. మాల్టోడెక్స్‌స్టిన్ వంటి పదార్థాలను నివారించాలి. ఇది రక్తంలో చక్కెరను పెంచుతుందంటున్నారు వైద్యులు. అలాగే, ఉపయోగించిన కృత్రిమ స్వీటెనర్ రకాన్ని తనిఖీ చేయండి. లేబుల్ అస్పష్టంగా ఉంటే లేదా అధిక రసాయనాలను కలిగి ఉంటే, అటువంటి బిస్కెట్లను నివారించడం మంచిదంటున్నారు ఆరోగ్య నిపుణులు.

## కాళ్లు, చేతుల్లో తిమ్మిర్లు వస్తున్నాయా?



చాలా మందికి ఉదయం లేవగానే చేతులు, కాళ్లల్లో తిమ్మిర్లు వస్తుంటాయి. అందుకు కారణాలు ఉన్నాయి. ఇలా ఉదయం లేవగానే ఇలాంటి సమస్యలు తలెత్తుతుంటే జాగ్రత్తగా ఉండాలని హెచ్చరిస్తున్నారు వైద్య నిపుణులు. శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవడానికి రకరకాల ప్రయత్నాలు చేయాల్సి ఉంటుంది. ఆరోగ్యంగా తినడం, సమయానికి వ్యాయామం చేయడం వంటివి. కానీ కొన్నిసార్లు అలాంటి కొన్ని లక్షణాలు శరీరంలో కనిపించడం ప్రారంభిస్తాయి. అసలు కారణం అర్థం చేసుకోవడం కష్టంగా అనిపిస్తుంది. ఈ సమస్యలలో ఒకటి చేతులు, కాళ్ళలో జలదరింపు. తరచుగా ఈ సమస్య నిరంతరం కూర్చోవడం లేదా నిలబడి ఉండటం, శరీరంలోని ఏదైనా భాగంపై ఎక్కువసేపు బరువు పెట్టడం వల్ల సంభవిస్తుంది. కానీ మీరు దీన్ని చేయకపోతే, ఇప్పటికీ ఈ సమస్య సంభవిస్తుంది.

చేతులు, కాళ్ళలో జలదరింపునకు అనేక కారణాలు ఉండవచ్చు. విటమిన్ లోపం వల్ల కూడా ఈ సమస్య రావచ్చు. నరాలు ఆరోగ్యంగా ఉండాలంటే కొన్ని విటమిన్లు అవసరం. విటమిన్ ః12, విటమిన్ ః6, విటమిన్ ః1, విటమిన్ ఇ, విటమిన్ ః9 లేదా ఫోలేట్ వంటివి. విటమిన్ ః12 కణాలకు శక్తిని ఉత్పత్తి చేయడానికి అవసరమైన మూలంగా పరిగణించబడుతుంది. శరీరంలో ఏదైనా విటమిన్ లోపం ఉంటే ఈ సమస్య రావచ్చుంటున్నారు నిపుణులు. మధుమేహం వల్ల కాళ్లు, కాళ్లలో, కొన్నిసార్లు చేతులు, చేతుల్లో జలదరింపు ఉంటుంది. రక్తంలో చక్కెర అధిక మొత్తంలో నరాల నష్టం కలిగిస్తుంది. ఈ సమస్య వల్ల శరీరంలోని నరాలకు సరఫరా చేసే రక్తనాళాలు కూడా దెబ్బతింటాయి. నరాలకు తగినంత ఆక్సిజన్ లభించనప్పుడు. అవి సరిగ్గా పనిచేయవు. చుట్టుపక్కల కణజాలాల నుండి సిరలపై ఎక్కువ ఒత్తిడి ఉన్నప్పుడు, సిరలు ఎండిపోవడం జరగవచ్చు. శరీరంలోని అనేక భాగాలలోని నరాలు కుదించబడి చేతులు లేదా పాదాలను ప్రభావితం చేస్తాయి. దీనివల్ల జలదరింపు, తిమ్మిరి లేదా నొప్పి వస్తుందన్నారు.కిడ్నీలు శరీరానికి అనుగుణంగా సరిగా పనిచేయనప్పుడు కిడ్నీ ఫెయిల్యూర్ వస్తుంది. అధిక రక్తపోటు, మధుమేహం వంటి సమస్యలు మూత్రపిండాల వైఫల్యానికి కారణమవుతాయి. మూత్రపిండాలు సరిగా పనిచేయనప్పుడు, ద్రవం, వ్యర్థ పదార్థాలు శరీరంలో పేరుకుపోతాయి. దీని వలన నరాల దెబ్బతింటుంది. అటువంటి పరిస్థితిలో చేతులు, కాళ్ళలో జలదరింపు సమస్య వస్తుంది. అతిగా మద్యం సేవించడం వల్లఅతిగా మద్యం సేవించడం వల్ల కూడా నరాలు, కణజాలం దెబ్బతింటుంది. ఇందులోని విటమిన్ బి12, ఫోలేట్ వంటి ముఖ్యమైన పోషకాలు తగ్గిపోతాయి. ఇది నరాల మీద చాలా చెడు ప్రభావం చూపుతుంది. దీని వల్ల పాదాలు, చేతుల్లో జలదరింపు వంటి సమస్యలు తలెత్తుతాయి.

## బిజినెస్

### అదరగొట్టిన యూనియన్ బ్యాంక్ ఫలితాలు




ప్రభుత్వ రంగంలోని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆకర్షణీయ ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2025-26 డిసెంబర్‌తో ముగిసిన తృతీయ త్రైమాసికం (క్యూ3)లో రూ.5,017 కోట్ల నికర లాభాలు సాధించింది. ఇంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలోని రూ.4,604 కోట్ల లాభాలతో పోల్చితే 9 శాతం పెరుగుదల చోటు చేసుకుంది. గడిచిన త్రైమాసికంలో సంస్థ నికర వడ్డీ ఆదాయం (ఎన్ఐఐ) 1 శాతం పెరిగి రూ.9.328 కోట్లుగా నమోదయ్యింది. 2025 డిసెంబర్ త్రైమాసికంలో యూనియన్ బ్యాంక్ స్థూల నిరర్థక ఆస్తులు 79 బేసిస్ పాయింట్లు తగ్గి 3.06 శాతానికి తగ్గాయి. నికర నిరర్థక ఆస్తులు 31 బేసిస్ పాయింట్లు తగ్గి 0.51 శాతానికి పరిమితమయ్యాయి. బ్యాంక్ మొత్తం వ్యాపారం 5.04 శాతం పెరిగ్గా.. స్థూల అడ్వాన్సుల్లోనూ 7.13 శాతం వృద్ధి చోటు చేసుకుంది. మొత్తం డిపాజిట్లు 3.36 శాతం పెరిగాయి. 2025 డిసెంబర్ 31 నాటికి బ్యాంక్ మొత్తం వ్యాపారం రూ.22,39,740 కోట్లకు చేరింది. ఆ బ్యాంక్ గ్లోబల్ డిపాజిట్లు 3.36 శాతం పెరిగి రూ.12,22,856 కోట్లుగా నమోదయ్యాయి. ఆకర్షణీయ ఆర్థిక ఫలితాలు ప్రకటించడంతో బుధవారం బిఎస్ఇలో యూనియన్ బ్యాంక్ బ్యాంక్ షేర్ ఓ దశలో రూ.180ని తాకింది. తుదకు 7.7 శాతం లాభంతో రూ.178.8 వద్ద ముగిసింది. 2023 మార్చి తర్వాత ఒక్క పూటలో ఈ స్థాయిలో పెరగడం ఇదే తొలిసారి కావడం విశేషం. గడిచిన ఏడాది కాలంలో యూనియన్ బ్యాంక్ షేర్ 70 శాతం లాభాలను అందించింది.

### విదేశీ వాణిజ్యంలో చైనా రికార్డ్



అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ గతేడాది చైనా వాణిజ్యంపై అనేక ఆంక్షలు పెట్టడంతో పాటుగా భారీగా టారిఫ్‌లను పెంచినప్పటికీ రికార్డ్ విదేశీ వాణిజ్యాన్ని నమోదు చేసింది. 2025లో చైనా వస్తువుల విదేశీ వాణిజ్యం ఏడాది ప్రాతిపదికన 3.8 శాతం పెరిగి 45.47 ట్రిలియన్ యువాన్లకు (6.51 ట్రిలియన్ డాలర్లు) చేరుకుంది. ఇది సరికొత్త రికార్డును సృష్టించడమే కాకుండా, బలమైన వాణిజ్యానికి నిదర్శనమని చైనా జనరల్ అడ్మినిస్ట్రేషన్ ఆఫ్ కస్టమ్స్ వెల్లడించింది. గత ఏడాది కూడా ప్రపంచంలోనే అతిపెద్ద వస్తువుల వాణిజ్య దేశంగా చైనా తన స్థానాన్ని నిలబెట్టుకుందని పేర్కొంది. 2025లో చైనా ఎగుమతులు ఏడాది ప్రాతిపదికన 6.1 శాతం పెరిగి 26.99 ట్రిలియన్ యువాన్లకు చేరుకోగా, దిగుమతులు 0.5 శాతం పెరిగి 18.48 ట్రిలియన్ యువాన్లుగా నమోదయ్యాయి. "అంతర్జాతీయ వాతావరణం తీవ్రమైన మార్పులకు లోనవుతూ, ప్రపంచ ఆర్థిక, వాణిజ్య క్రమం ప్రధాన సవాళ్లను ఎదుర్కొంటున్న సంక్లిష్ట పరిస్థితుల్లోనూ చైనా విదేశీ వాణిజ్య రంగం సాధించిన విజయాలు అసాధారణమైనవి. ఎంతో కష్టపడి సాధించినవి." అని జనరల్ అడ్మినిస్ట్రేషన్ ఆఫ్ కస్టమ్స్ (జీఏసీ) డిప్యూటీ హెడ్ వాంగ్ జున్ పేర్కొన్నారు. సంక్లిష్టమైన బాహ్య వాతావరణం నుంచి ఒత్తిడి ఉన్నప్పటికీ సాధించిన ఈ విజయాలు.. చైనా విదేశీ వాణిజ్య సంస్థల నాణ్యతలో మెరుగుదలని, ఉత్పత్తుల పోటీతత్వాన్ని, అంతర్జాతీయ మార్కెట్‌కు అనుగుణంగా మారే సామర్థ్యాన్ని పూర్తిగా నిరూపిస్తాయని చైనీస్ అకాడమీ ఆఫ్ ఇంటర్నేషనల్ ట్రేడ్ అండ్ ఎకనామిక్ కోఆపరేషన్ రీసెర్చ్ ఫెలో బాయి మింగ్ తెలిపారు.

## వాకీ టాకీ విక్రయాలు..
# అమెజాన్, ఫ్లిప్‌కార్ట్, మీషోకు జరిమానా

చట్టవిరుద్ధంగా వాకీ టాకీలను విక్రయిస్తున్న పలు ఈ-కామర్స్ సంస్థలపై కేంద్ర వినియోగదారుల రక్షణ ప్రాధికార సంస్థ సుమోటోగా చర్యలు చేపట్టింది. అమెజాన్, ఫ్లిప్‌కార్ట్, మీషో సహా పలు ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లపై మొత్తంగా రూ.44లక్షల వరకు జరిమానా విధించింది. వినియోగదారుల రక్షణ, టెలికాం చట్టాలను ఉల్లంఘించి పలు ఈ-కామర్స్ సంస్థలు నిబంధనలకు అనుగుణంగా లేని ఉత్పత్తులను లిస్ట్ చేసి విక్రయిస్తున్నట్లు సీసీపీఏ గుర్తించింది. సాధారణంగా 446.0-446.2 ఓఊళి బ్యాండ్‌లోని పర్సనల్ మొబైల్ రేడియోలకు మాత్రమే లైసెన్స్ మినహాయింపు వర్తిస్తుంది. మిగతా వాటి దిగుమతి, విక్రయాల కోసం తప్పనిసరిగా ఎక్విప్‌మెంట్ టైప్ అప్రూవల్ సర్టిఫికెట్ తీసుకోవాల్సి ఉంటుంది. అంతేగాక, లైసెన్సింగ్ నిబంధనలకు సంబంధించిన వివరాలను కూడా విక్రయదారులు స్పష్టంగా తెలియజేయాలి. అయితే, ఫ్లిప్‌కార్ట్, అమెజాన్, మీషో, జియో మార్ట్ తదితర ఈ-కామర్స్ సంస్థలు ఈ నిబంధనలను ఉల్లంఘించినట్లు అఅఖం తెలిపింది. లైసెన్స్ మినహాయింపు ఫ్రీక్వెన్సీ రేంజ్ దాటి ఉన్న వాకీ టాకీలను ఈ కంపెనీలు విక్రయించినట్లు పేర్కొంది. ఇందుకు గానూ మీషో, మెటా, ఫ్లిప్‌కార్ట్, అమెజాన్ సంస్థలకు రూ.10లక్షల చొప్పున జరిమానా విధించింది. చిమియా, జియో మార్ట్, టాక్ ప్రో,



మాస్క్‌మ్యాన్ టాయ్స్ సంస్థలకు రూ.లక్ష చొప్పున ఫైన్ వేసింది. వీటిలో మీషో, మెటా, చిమియా, జియో మార్ట్, టాక్ ప్రో ఇప్పటికే పెనాల్టీలు చెల్లించినట్లు సీసీపీఏ వెల్లడించింది.


## అశ్లీల డీప్‌ఫేక్‌లకు చెక్..
## గ్రోక్ ఏఐపై 'ఎక్స్' కఠిన ఆంక్షలు

రోజుల క్రితం సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ అయిన ఎక్స్‌లో గ్రోక్ ఏఐ సాయంతో అశ్లీల కంటెంట్ ఫీచర్ అందుబాటులో ఉంది. దీంతో ఎక్స్ వేదికగా ప్రముఖుల ఫొటోలను అశ్లీలంగా మార్చి పోస్టులు చేశారు. దీనిపై దేశవ్యాప్తంగా తీవ్ర విమర్శలు వచ్చాయి. దీంతో కేంద్ర ప్రభుత్వం, ప్రసార మంత్రిత్వ శాఖ తీవ్ర స్థాయిలో స్పందించి ఎక్స్ కు నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మైక్రోబ్లాగింగ్ ప్లాట్‌ఫామ్ 'ఎక్స్', తన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ చాట్‌బాట్ 'గ్రోక్' ద్వారా అసభ్యకరమైన ఏఐ చిత్రాల సృష్టిని అడ్డుకోవడానికి సాంకేతిక చర్యలు చేపట్టింది. ముఖ్యంగా నిజమైన వ్యక్తులను తక్కువ దుస్తుల్లో చూపేలా రూపొందించే డీప్‌ఫేక్ చిత్రాల వల్ల ఎదురైన తీవ్ర విమర్శల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకుంది. అశ్లీల చిత్రాల సృష్టి చట్టవిరుద్ధమైన దేశాల్లో, ప్రాంతాల్లో, వ్యక్తులను బికినీలు, లోదుస్తులతో ఉన్నట్లుగా ఏఐ చిత్రాలను తయారు చేసే సదుపాయాన్ని 'జియోబ్లాక్' చేస్తున్నట్లు ఎక్స్ ప్రకటించింది. ఈ ఆంక్షలు పెయిడ్ సబ్‌స్క్రైబర్లతో సహా వినియోగదారులందరికీ వర్తిస్తాయని సంస్థ స్పష్టం చేసింది. అంతేకాకుండా, గ్రోక్ ద్వారా




చిత్రాలను సృష్టించడం, వాటిని ఎడిట్ చేసే సదుపాయాన్ని ఇకపై కేవలం పెయిడ్ సబ్‌స్క్రైబర్లకు మాత్రమే పరిమితం చేసింది. ప్లాట్‌ఫామ్ నిబంధనలను ఉల్లంఘించే వారు, చట్టవిరుద్ధమైన పనులకు ఏఐని వాడుకునే వారిని గుర్తించి, బాధ్యులను చేసేందుకు ఈ నిబంధన అదనపు రక్షణ కవచంగా పనిచేస్తుందని ఎక్స్ తన 'సేఫ్టీ' హ్యాండిల్ ద్వారా వెల్లడించింది. సాంకేతికతను దుర్వినియోగం చేస్తూ ఇతరుల ప్రైవసీకి భంగం కలిగించే చర్యలపై ఇకపై కఠినంగా వ్యవహరించనున్నట్లు సంస్థ స్పష్టం చేసింది.

### ఇన్ఫోసిస్ లాభం రూ.6,654 కోట్లు




ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025-26) మూడో త్రైమాసికానికి (అక్టోబరు-డిసెంబరు) ఇన్ఫోసిస్ ఏకీకృత ప్రాతిపదికన రూ.6,654 కోట్ల నికర లాభాన్ని ప్రకటించింది. 2024-25 ఇదే కాల లాభం రూ.6,806 కోట్లతో పోలిస్తే 2.2 శాతం తగ్గింది. కొత్త కార్మిక చట్టాలను (లేబర్ కోడ్) అమలు చేసేందుకు ఉద్యోగుల గ్రాట్యుటీ, లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ కోసం 143 మి. డాలర్ల(దాదాపు రూ.1,289 కోట్లు)ను కేటాయించడం వల్లే లాభం తగ్గిందని కంపెనీ చెబుతోంది. ఈ కోడ్‌ల వల్ల వార్షికంగానూ సుమారు 15 బేసిస్ పాయింట్ల మేర ప్రభావం పడొచ్చని తెలిపింది. టీసీఎస్, హెచ్‌సీఎల్ టెక్‌లు కూడా వరుసగా రూ.2128 కోట్లు, రూ.718 కోట్ల మేర లేబర్ కోడ్ అమలుకు కేటాయించిన సంగతి విదితమే. ఇన్ఫీ కార్యకలాపాల ద్వారా ఆదాయం రూ.41,764 కోట్ల నుంచి 8.89 శాతం పెరిగి రూ.45,479 కోట్లకు చేరింది. 2025-26 జులై- సెప్టెంబరుతో పోలిస్తే అక్టోబరు- డిసెంబరులో సంస్థ నికర లాభం 9.6 శాతం తగ్గగా.. ఆదాయం 2.2 శాతం పెరిగింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి స్థిరకరెన్సీ రూపేణా ఆదాయ వృద్ధి అంచనాను 3- 3.5 శాతానికి పెంచింది. ఇంతకు మునుపు 2-3 శాతం వృద్ధిని అంచనా వేసింది. సమీక్షా త్రైమాసికంలో మొత్తంగా 4.8 బిలియన్ డాలర్ల విలువైన పెద్ద కాంట్రాక్టులను దక్కించుకుంది. బ్రిటన్‌కు చెందిన నేషనల్ హెల్త్ సర్వీస్ నుంచి అత్యధికంగా 1.6 బిలియన్ డాలర్ల కాంట్రాక్టును కంపెనీ పొందింది. కంపెనీ సీఈఓ సలీల్ పరేఖ్‌కు రిస్ట్రిక్టెడ్ స్టాక్ యూనిట్స్ (ఆర్ఎస్‌యూ) రూపంలో రూ.3 కోట్ల మార్కెట్ విలువ చేసే స్టాక్ ఇన్సెంటివ్స్‌ను మంజూరు చేసేందుకు బోర్డు ఆమోదం తెలిపింది.


## స్పోర్ట్స్

## కుర్రాడిలా రెచ్చిపోతున్న డేవిడ్ భాయ్..
# టీ20ల్లో అరుదైన రికార్డు!

ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ డేవిడ్ వార్నర్ వయసు పైబడుతున్నా కొద్దీ కుర్రాడిలా రెచ్చిపోతున్నాడు. 39 ఏళ్లలోనూ తనలో చేవ తగ్గలేదని నిరూపిస్తూ తన బ్రాండ్ క్రికెట్‌తో అభిమానులను అలరిస్తున్నాడు. రెండేళ్ల క్రితం అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన వార్నర్.. ఫ్రాంచైజీ క్రికెట్‌లో సెంచరీలతో విరుచుకుపతున్నాడు. బిగ్‌బాష్ లీగ్‌లో విధ్వంసక శతకంతో రికార్డు నెలకొల్పాడు. పొట్టి ఫార్మాట్‌లో పదోసారి మూడంకెల స్కోర్ అందుకోవడంతో పాటు14 వేల పరుగుల మైలురాయిని అధిగమించాడీ చిచ్చరపిడుగు. ఫార్మాట్ ఏదైనా దూకుడే మంత్రంగా చెలరేగే డేవిడ్ వార్నర్ స్వదేశంలో జరుగుతున్న బిగ్‌బాష్ లీగ్‌లో సెంచరీలతో మెరుస్తున్నాడు. జనవరి 3వ తేదీన హోబర్ట్ హరికేన్స్ బౌలర్లను ఉతికేస్తూ 57 బంతుల్లోనే వంద కొట్టి.. 130 పరుగులతో అజేయంగా నిలిచాడీ మాజీ ప్లేయర్. అంతర్జాతీయ, ఫ్రాంచైజీ టీ20ల్లో అతడికి 9వ సెంచరీ అది. తాజాగా సిడ్నీ సిక్సర్స్ బౌలర్ల భరతం పట్టిన అతడు.. 101 రన్స్‌తో జట్టును గెలిపించాడు. గత నాలుగు మ్యాచుల్లో వార్నర్ స్కోర్లు.. 110 నాటౌట్, 82, 67 నాటౌట్, 130 నాటౌట్.

**14 వేల క్లబ్‌లో.. ఆ ముగ్గురితో**

పొట్టి ఫార్మాట్‌లో వార్నర్ అరుదైన ఘనత సాధించాడు. సిడ్నీ సిక్సర్స్‌పై సెంచరీతో వీరవిహారం చేసిన అతడు



అంతర్జాతీయ, ఫ్రాంచైజీ టీ20ల్లో 14 వేల పరుగులు పూర్తి చేసుకున్నాడు. మొత్తంగా ఈ ఫీట్ నెలకొల్పిన నాలుగో బ్యాటర్‌గా అవతరిచాడతడు. వార్నర్ కంటే ముందు వెస్టిండీస్ మాజీ ఓపెనర్ క్రిస్ గేల్, మాజీ ఆల్‌రౌండర్ కీరన్ పొలార్డ్, ఇంగ్లండ్ మాజీ ఓపెనర్ అలెక్స్ హేల్స్ ఈ మైలురాయికి చేరుకున్నారు. ప్రస్తుతం గేల్ 14,562 రన్స్‌తో అగ్రస్థానంలో ఉన్నాడు. పొలార్డ్ 14,462 పరుగులతో, అలెక్స్ 14,449 రన్స్‌తో రెండు, మూడు స్థానాల్లో కొనసాగుతున్నారు. వార్నర్ 14,028 రన్స్‌తో నాలుగో స్థానంలో నిలిచాడు.

**విజయంతో వీడ్కోలు**

రెండేళ్ల క్రితం సొంతగడ్డపై పాకిస్థాన్‌తో జరిగిన సిడ్నీ టెస్టుతో సుదీర్ఘ ఫార్మాట్‌కు వీడ్కోలు పలికాడు వార్నర్. అనంతరం భారత్‌లో వరల్డ్ కప్ ట్రోఫీ గెలుపొదాక వన్డేలకు వీడ్కోలు పలికేసిన డేవిడ్ భాయ్.. టీ20 వరల్డ్ కప్‌తో మూడు ఫార్మాట్ల నుంచి వైదొలిగాడు. తన సుదీర్ఘ కెరీర్‌లో బాదుడే పరమావధిగా అభిమానులను అలరించిన వార్నర్ పలు రికార్డులు తన పేరిట రాసుకున్నాడు. టెస్టులు, వన్డేలు, టీ20ల్లో అత్యధిక శతకాలు బాదిన తొలి ఓపెనర్‌గా మరొక రికార్డు లిఖించాడీ లెఫ్ట్ హ్యాండర్. ఏకంగా భారత లెజెండ్ సచిన్ టెండూల్కర్ (ఝఎష్ట్రఅఅ ఎవఅఒబశ్రీఝతీ) రికార్డు బద్దలు కొట్టాడీ ఆసీస్ స్టార్. ప్రస్తుతానికి వార్నర్ 49 సెంచరీలతో అగ్రస్థానంలో కొనసాగుతుండగా.. సచిన్ 45 శతకాలతో రెండో స్థానంలో ఉన్నాడు. మరో విషయం ఏంటంటే.. వార్నర్ 451 ఇన్నింగ్స్‌ల్లో ఈ మైలురాయికి చేరుకోగా.. మాస్టర్ బ్లాస్టర్ 342 ఇన్నింగ్స్‌ల్లో ఈ ఫీట్ సాధించాడు.

### అతడి కోసం బీసీసీఐ 'ప్లాన్ బి'.. రేసులో స్టార్ ప్లేయర్లు

టీ20 ప్రపంచకప్-2026కు ముందు టీమిండియాను గాయాల బెడద వెంటాడుతోంది. ఇప్పటికే స్టార్ బ్యాటర్ తిలక్ వర్మ గాయం బారిన పడగా.. తాజాగా ఈ జాబితాలోకి ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్ కూడా చేరాడు. న్యూజిలాండ్‌తో జరిగిన తొలి వన్డేలో సుందర్ గాయపడ్డాడు. దీంతో ఆఖరి రెండు వన్డేలతో పాటు టీ20 సిరీస్‌కు కూడా దూరమయ్యాడు. ఈ క్రమంలో అతడు టీ20 వరల్డ్‌కప్‌లో కూడా పాల్గొనడం కూడా అనుమానంగా మారింది. సుందర్ ప్రస్తుతం పక్కటెముకల గాయంతో బాధపడుతున్నాడు. తొలుత అతడిది సాధారణ వెన్ను నొప్పి అని వైద్యులు భావించారు. కానీ తర్వాత స్కాన్లలో అతడి గాయం తీవ్రమైనది తేలింది. దీంతో వాషింగ్టన్ మరో రెండు మూడు రోజుల్లో పునరావాసం పొందేందుకు బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌కు వెళ్లనున్నాడు. అక్కడి వైద్య బృందం సుందర్ పూర్తిగా కోలుకోవడానికి పట్టే సమయంపై స్పష్టత ఇవ్వనున్నారు. అయితే సుందర్ విషయంలో బీసీసీఐ ప్లాన్ బితో ఉన్నట్లు తెలుస్తోంది. "వాషింగ్టన్ సుందర్ వరల్డ్‌కప్ లీగ్ దశ మ్యాచ్‌లకు అందుబాటులో ఉండే సూచనలు కన్పించడం లేదు. కాబట్టి సెలెక్టర్లు, టీమ్ మేనేజ్‌మెంట్ బ్యాకప్ ప్లాన్ గురించి కచ్చితంగా ఆలోచించాలి. మెడికల్ టీమ్ నుంచి పూర్తి



రిపోర్ట్ కోసం ఎదురుచూస్తున్నారు. భారత్ తమ మొదటి రౌండ్ మ్యాచ్‌లు ఎక్కువగా అసోసియేట్ జట్లతో ఆడాల్సింది. కాబట్టి ప్రస్తుతానికి సుందర్ స్థానంలో ఎవరినీ భర్తీ చేసే ఆలోచనలో సెలెక్టర్లు ఉండకపోవచ్చు. అతడు కోలుకోవడానికి తగినంత సమయం దొరికే అవకాశముంది. సుందర్ జట్టుతో పాటు కొనసాగే అవకాశముంది. ఒకవేళ అతడు టోర్నీ కీలక దశ సమయానికి కోలుకుంటే నేరుగా ప్లేయింగ్ ఎలెవన్‌లో రానున్నాడని" బీసీసీఐ సీనియర్ అధికారి ఒకరు వెల్లడించారు. కాగా జనవరి 31 లోపు జట్లలో మార్పులు చేసుకునే అవకాశముంది. ఒకవేళ సుందర్ గ్రూప్ దశ దాటాక కూడా కోలుకోలేదని తేలితే, అతడి స్థానంలో మరొక ఆటగాడిని బీసీసీఐ తీసుకుంటుంది. సుందర్ స్థానాన్ని భర్తీ చేసేందుకు రియాన్ పరాగ్, అయూశ్ బదోని, షాబాజ్ అహ్మద్ వంటి వారు రేసులో ఉన్నారు.

### బంగ్లాదేశ్‌కు ఐసీసీ బృందం..
### వరల్డ్‌కప్ మ్యాచ్‌ల అనిశ్చితికి తెరపడేనా?




టీ20 ప్రపంచకప్ మ్యాచ్‌లను భారత్ నుంచి తలరించాలనే విషయమై బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు బెట్టు వీడడం లేదు. ఇదివరకే షెడ్యూల్ ప్రకటించినందున నిర్ణయాన్ని సమీక్షించుకోవాలని అంతర్జాతీయ క్రికెట్ మండలి కోరినా బంగ్లా బోర్డు ససేమిరా అంటోంది. ఈ నేపథ్యంలో కొన్ని రోజులుగా నెలకొన్న అనిశ్చితికి తెరదించేందుకు ఐసీసీ స్వయంగా రంగంలోకి దిగనుంది. చివరి ప్రయత్నంగా ఇద్దరు సీనియర్ ప్రతినిధులను బంగ్లా దేశ్ బోర్డు సభ్యులతో చర్చించేందుకు పంపించనుంది. భారత్, శ్రీలంక వేదికగా ఫిబ్రవరి 7 నుంచి టీ20 ప్రపంచకప్ షురూ కానుంది. ఇప్పటికే షెడ్యూల్ ప్రకటించిన ఐసీసీ.. వేదికలను కూడా ఖరారు చేసింది. కానీ, బంగ్లాదేశ్ బోర్డు మాత్రం తమ జట్టును భారత్‌కు పంపించబోమని భీష్మించుకుంది. దాంతో, ఆ దేశ బోర్డుతో చర్చలు మొదలెట్టింది ఐసీసీ. భద్రతా కారణాలరీత్యా ఇండియాలో ఆడబోమనే నిర్ణయంపై పునరాలోచన చేయాలని వీడియో కాల్‌లో కోరినప్పటికీ బంగ్లా బోర్డు 'అదేం కుదరదు' అంటోంది. అందుకని ఇద్దరు సీనియర్ ప్రతినిధులను ఆ దేశానికి పంపి.. వారికి భరోసా కల్పించాలని ఐసీసీ భావిస్తోంది. ప్రపంచ క్రికెట్‌లో బంగ్లాదేశ్‌ను తాము వేరుగా చూడబోమనే నమ్మకాన్ని వారికి కలిగించి.. భారత్‌లో వరల్డ్‌కప్ ఆడేందుకు ఒప్పించనుంది.


**ఇండియాలో కాకుండా**

బంగ్లాదేశ్‌లో ఈమధ్య హిందువుల హత్య ప్రభావం చివరకు టీ20 ప్రపంచకప్‌పై పడింది. ఐపీఎల్ వేలంలో బంగ్లాదేశ్ పేసర్ ముస్తాఫిజుర్ రెహ్మాన్‌ను కొనడంపై విమర్శలు వెల్లువెత్తడంతో.. చివరకు ముస్తాఫిజుర్‌పై వేటు పడింది. దాంతో, ఒక్క ఆటగాడికే భద్రత కల్పించలేని బీసీసీఐ ప్రపంచకప్‌లో మా జట్టుకు, కోచింగ్ సిబ్బందికి, అభిమానులకు రక్షణ ఇస్తుందనే నమ్మకం మాకు లేదని బంగ్లా బోర్డు అంటోంది. ఇదే కారణంతో వరల్డ్‌కప్ మ్యాచ్‌లను భారత్ నుంచి తరలించాలని ఐసీసీకి లేఖ రాసింది. అప్పటినుంచి బంగ్లా జట్టు మ్యాచ్‌లపై అనిశ్చితి నెలకొంది. ఇండియాలో కాకుండా ఎక్కడమైనా తాము ప్రపంచకప్ మ్యాచ్‌లు ఆడుతామని ఐసీసీతో వీడియో కాల్‌లో ఆ దేశ బోర్డు పునరుద్ఘాటించింది. ప్రపంచకప్ షెడ్యూల్ ప్రకారం ఫిబ్రవరి 7న ఈడెన్ గార్డెన్స్‌లో వెస్టిండీస్‌తో బంగ్లా తలపడాలి.




# ప్రభాస్ అభిమానులకు గుడ్‌న్యూస్.. 'స్పిరిట్' విడుదల తేదీ ఖరారు!

రెబల్ స్టార్ ప్రభాస్ అభిమానులకు గుడ్‌న్యూస్. కనుమ పండుగ సందర్భంగా ప్రభాస్ 25వ చిత్రం 'స్పిరిట్' విడుదల తేదీని ప్రకటించారు దర్శకుడు సందీప్ రెడ్డి వంగా భారీ అంచనాలతో తెరకెక్కుతున్న ఈ సినిమా వచ్చే ఏడాది మార్చి 5వ తేదీన థియేటర్లోకి రానుందని సందీప్ వెల్లడించారు. ఈ విషయాన్ని ఈ పాన్ ఇండియా డైరెక్టర్ ఎక్స్ వేదికగా పంచుకున్నారు. 'అర్జున్ రెడ్డి', 'యానిమల్'తో కొత్త ఒరవడి సృష్టించిన సందీప్ రెడ్డి వంగా ఈసారి రెబల్ స్టార్ 25వ సినిమాతో వస్తున్నారు. భారీ యాక్షన్ చిత్రంగా తెరకెక్కుతున్న స్పిరిట్‌పై అంచనాలు ఓ రేంజ్‌లో ఉన్నాయి. సెన్సేషనల్ డైరెక్టర్, పాన్ ఇండియా స్టార్ కలయికలో వస్తున్న మూవీ కావడంతో హైప్ మామూలుగా లేదు. డిసెంబర్31న "ఇండియన్ సినిమా.. మీ అజానుబాహుడిని చూడు. ఆజానుబాహు.. హ్యాపీ న్యూ ఇయర్ 2026" అంటూ స్పిరిట్ ఫస్ట్ లుక్‌ను సోషల్ మీడియాలో పెట్టారు సందీప్ రెడ్డి. ఈసారి కనుమ సందర్భంగా సినిమా విడుదల తేదీని వెల్లడించారు డైరెక్టర్. కాప్ డ్రామాగా రూపొందుతున్న ఈ సినిమాలో ప్రభాస్ పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపించనుండగా, ఆయనకు జోడీగా బాలీవుడ్ బ్యూటీ త్రిప్తి దిమ్రి హీరోయిన్‌గా నటిస్తోంది. పాన్ వరల్డ్ మూవీగా రాబోతున్న స్పిరిట్‌ను తెలుగు, హిందీ, ఇంగ్లీష్, తమిళ, మలయాళ, కన్నడ భాషలతో పాటు చైనీస్, జపనీస్, కొరియన్ భాషల్లో కూడా విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. ఈ సినిమాలో వివేక్ ఒబెరాయ్, ప్రకాష్ రాజ్, కాంచన వంటి ప్రముఖులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. హర్షవర్ధన్ రామేశ్వర్ సంగీతం అందిస్తుండగా.. భూషణ్ కుమార్, ప్రణయ్ రెడ్డి వంగా నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు.



# ప్రశాంత్ నీల్ యూనివర్స్‌లో అనిల్ కపూర్ కీలక అడుగు.. ఎన్టీఆర్ 'డ్రాగన్'లో బలమైన పాత్ర


లమ్యాన్ ఆఫ్ మాసెస్ యంగ్ టైగర్ ఎన్టీఆర్ హీరోగా, పాన్ ఇండియా దర్శకుడు ప్రశాంత్ నీల్ తెరకెక్కిస్తున్న భారీ చిత్రం 'డ్రాగన్' ఇప్పటికే దేశవ్యాప్తంగా భారీ అంచనాలు పెంచుకుంటోంది. 'కేజీఎఫ్', 'సలార్' వంటి బ్లాక్‌బస్టర్ల తర్వాత ప్రశాంత్ నీల్ నుంచి వస్తున్న సినిమా కావడంతో ఈ ప్రాజెక్ట్‌పై సినీ వర్గాల్లో ప్రత్యేక ఆసక్తి నెలకొంది. తాజాగా ఈ సినిమాలో బాలీవుడ్ సీనియర్ స్టార్ అనిల్ కపూర్ భాగమవుతున్నారనే వార్తలు మరింత హీట్ పెంచుతున్నాయి. ఇప్పటికే 'యానిమల్' సినిమాలో రణబీర్ కపూర్ తండ్రిగా అనిల్ కపూర్ చేసిన పాత్రకు ప్రేక్షకుల నుంచి మంచి ప్రశంసలు దక్కాయి. వయసు పెరిగిన తర్వాత కూడా పవర్‌ఫుల్ క్యారెక్టర్లతో తన మార్క్ చూపిస్తున్న అనిల్, ఇప్పుడు 'డ్రాగన్'లో కూడా అంతే బలమైన పాత్రలో కనిపించబోతున్నారనే చర్చ నడుస్తోంది. అధికారికంగా పాత్ర వివరాలు వెల్లడించకపోయినా, ఆయన షేర్ చేసిన ఓ ఇన్‌స్టాగ్రామ్ స్టోరీ ఈ వార్తలకు బలం చేకూర్చింది. ఐఎండీబీ మోస్ట్ యాంటిసిపేటెడ్ ఇండియన్ మూవీస్ జాబితాలో 'డ్రాగన్' చోటు దక్కిన విషయాన్ని పరోక్షంగా హైలైట్ చేస్తూ, ఈ ప్రాజెక్ట్‌పై తన ఆసక్తిని అనిల్ కపూర్ వ్యక్తం చేశారు.ల ప్రశాంత్ నీల్ సినిమాల్లో సీనియర్ నటుల పాత్రలకు ప్రత్యేక ప్రాధాన్యం ఉంటుందన్న విషయం తెలిసిందే. 'కేజీఎఫ్'లో సంజయ్ దత్‌ను భీకరమైన విలన్‌గా చూపించి కొత్త కోణంలో ఆవిష్కరించారు. అలాగే 'సలార్'లో జగపతి బాబు, పృథ్వీరాజ్ సుకుమారన్ పాత్రలు కథకు బలమైన స్థంభాలుగా నిలిచాయి. అదే తరహాలో 'డ్రాగన్'లో అనిల్ కపూర్ పాత్ర కూడా కథను మలుపు తిప్పే స్థాయిలో ఉంటుందనే అంచనాలు పెరుగుతున్నాయి. ఈ భారీ ప్రాజెక్ట్‌ను మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, రవిశంకర్ యలమంచిలి నిర్మిస్తున్నారు. ఎన్టీఆర్‌కు జోడీగా రుక్మిణీ వసంత్ హీరోయిన్‌గా నటిస్తోంది. పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కుతున్న ఈ చిత్రం, ప్రశాంత్ నీల్ స్టైల్ మాస్ యాక్షన్‌తో పాటు స్ట్రాంగ్ ఎమోషనల్ క్యారెక్టర్ల మేళవింపుగా ఉండబోతుందని టాక్. మొత్తానికి, ఎన్టీఆర్ ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌కు తోడు అనిల్ కపూర్ లాంటి సీనియర్ స్టార్ జతకావడం 'డ్రాగన్' సినిమాను మరింత ఆసక్తికరంగా మార్చుతోంది. పాత్ర వివరాలు బయటకు వస్తే, ఈ హైప్ ఇంకెంత పెరుగుతుందో చూడాలి.



# విజయ్ సేతుపతి పూరి జగన్నాథ్ కాంబోలో 'స్లమ్ డాగ్'.. కనుమ కానుకగా ఫస్ట్ లుక్ రిలీజ్

మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి హీరోగా, డైనమిక్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ దర్శకత్వంలో సినిమా అనౌన్స్ అయినప్పటి నుంచే ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్న సంగతి తెలిసిందే. పూరి స్టైల్ మాస్ నేరేటివ్‌కి, విజయ్ సేతుపతి పవర్‌ఫుల్ యాక్టింగ్ కలిస్తే ఎలాంటి అవుట్‌పుట్ వస్తుందన్న ఆసక్తి సినీ వర్గాల్లో గట్టిగా కనిపించింది. అయితే ఈ ప్రాజెక్ట్ నుంచి టైటిల్, ఫస్ట్ లుక్ విషయంలో మేకర్స్ చాలా కాలంగా సస్పెన్స్ మెయింటేన్ చేశారు. ఆ సస్పెన్స్‌కు నేడు తెరపడింది. కనుమ పండుగ సందర్భంగా, అలాగే విజయ్ సేతుపతి పుట్టినరోజు కానుకగా ఈ సినిమాకు సంబంధించిన టైటిల్‌తో పాటు ఫస్ట్ లుక్ పోస్టర్‌ను మేకర్స్ అధికారికంగా విడుదల చేశారు. ఈ సినిమాకు "స్లమ్ డాగ్" అనే ఇంట్రెస్టింగ్ అండ్ పవర్‌ఫుల్ టైటిల్‌ను లాక్ చేయగా, ఫస్ట్ లుక్ కూడా అదే స్థాయిలో ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఫస్ట్ లుక్ పోస్టర్‌లో విజయ్ సేతుపతి ఓ అంధుని పాత్రలో కనిపించడం ప్రధాన ఆకర్షణగా మారింది. కళ్లకు చూపు లేని పాత్రలో ఉన్నప్పటికీ, చేతిలో కత్తి పట్టుకుని ఉన్న అతని లుక్ సినిమా కథలో బలమైన కాన్‌ఫ్లిక్ట్, ఇంటెన్స్ ఎమోషన్స్ ఉండబోతున్నాయనే సంకేతాన్ని ఇస్తోంది. సాధారణంగా చూసిన పాత్రలకు భిన్నంగా, పూర్తి స్థాయి పెర్ఫార్మెన్స్ ఓరియెంటెడ్ రోల్‌లో విజయ్ సేతుపతి కనిపించబోతున్నాడని ఫస్ట్ లుక్ స్పష్టంగా చెబుతోంది. పూరి జగన్నాథ్ సినిమాలంటే మాస్, రా అండ్ రియలిస్టిక్ టోన్‌కు కేరాఫ్ అడ్రెస్. అలాంటి దర్శకుడు, తనదైన నటనతో ప్రేక్షకులను ఆకట్టుకునే విజయ్ సేతుపతితో కలిసి 'స్లమ్ డాగ్'ను తెరకెక్కించడం అంటే కథ, పాత్రలు చాలా డిఫరెంట్‌గా ఉండబోతున్నాయన్న అంచనాలు పెరిగాయి.

# బాక్సాఫీస్‌పై 'ధురంధర్' దూకుడు .. ఆరవ వారంలోనూ సరికొత్త మైలురాయి




రణ్‌వీర్ సింగ్ ప్రధాన పాత్రలో తెరకెక్కిన స్పై యాక్షన్ థ్రిల్లర్ ధురంధర్ బాక్సాఫీస్ వద్ద తన జోరు ఇంకా తగ్గించలేదు. విడుదలై ఆరు వారాలు పూర్తయినా, ఈ సినిమా కలెక్షన్ల పరంగా రోజుకో కొత్త రికార్డును నమోదు చేస్తూ ఇండియన్ సినీ పరిశ్రమలో అరుదైన ఘనతలు సాధిస్తోంది. ముఖ్యంగా విడుదలైన 42వ రోజున కూడా భారీ వసూళ్లు రాబట్టి సినీ విశ్లేషకులను ఆశ్చర్యానికి గురిచేసింది. ఇండియన్ సినిమాల చరిత్రలో 42వ రోజున అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రంగా ధురంధర్ నిలవడం విశేషం. జనవరి 15న మాత్రమే ఈ చిత్రం సుమారు రూ.3 కోట్ల నికర వసూళ్లు సాధించింది. ఇంతకు ముందు ఈ రికార్డు ఛావా (రూ.1.35 కోట్లు) పేరిట ఉండగా, దాన్ని భారీ తేడాతో ధురంధర్ బ్రేక్ చేసింది. ఈ సినిమా థియేటర్లలోకి వచ్చిన మొదటి రోజు నుంచే బలమైన పాజిటివ్ టాక్ తెచ్చుకుంది. రూ.28 కోట్ల ఓపెనింగ్‌తో మొదలైన ఈ చిత్రం, తొలి మూడు రోజుల్లోనే వంద కోట్ల మార్క్‌ను దాటేసింది. మొదటి వారాంతం ముగిసే సరికి దాదాపు రూ.103 కోట్ల వసూళ్లు నమోదు చేసి ట్రేడ్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. తొలి వారం మొత్తం కలెక్షన్లు రూ.207 కోట్లకు పైగా ఉండటం ఈ సినిమాకు ఉన్న క్రేజ్‌ను స్పష్టంగా చూపించింది. రెండో వారం వచ్చాక కూడా గ్రాఫ్ పడిపోకుండా మరింత బలంగా నిలిచింది. ముఖ్యంగా వీకెండ్లలో ప్రేక్షకుల తాకిడి పెరగడంతో 9వ, 10వ రోజుల్లో రికార్డు స్థాయి వసూళ్లు నమోదయ్యాయి. రెండో వారం ముగిసే సరికి మరో రూ.250 కోట్లకు పైగా కలెక్షన్లు వచ్చాయి. ఆ తర్వాత మూడో, నాలుగో వారాల్లోనూ సినిమా స్థిరమైన రన్ కొనసాగిస్తూ వరుసగా రూ.172 కోట్లు, రూ.106 కోట్లకు పైగా వసూలు చేసింది. ఐదో వారం, ఆరవ వారాల్లో కొత్త సినిమాల పోటీ ఉన్నప్పటికీ ధురంధర్ తన స్క్రీన్లను నిలబెట్టుకుని మంచి వసూళ్లు రాబట్టింది. 39వ రోజు నుంచి 42వ రోజు వరకూ రోజుకు రూ.2 నుంచి 3 కోట్ల మధ్య కలెక్షన్లు రావడం ఈ సినిమాకు లభించిన అరుదైన ఘనతగా చెప్పుకోవచ్చు. ఇప్పటి వరకు దేశీయంగా ఈ చిత్రం దాదాపు రూ.817 కోట్ల నికర వసూళ్లు నమోదు చేయగా, భారతదేశ గ్రాస్ కలెక్షన్లు రూ.976 కోట్లకు చేరుకున్నాయి.




# 4 రోజుల్లోనే 'మన శంకరవరప్రసాద్‌గారు' రికార్డు

'మన శంకరవరప్రసాద్‌గారు' డబుల్ సెంచరీ కొట్టారు. చిరంజీవి ప్రధాన పాత్రలో నటించిన లేటెస్ట్ మూవీ మన శంకరవరప్రసాద్‌గారు. అనిల్ రావిపూడి దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో నయనతార హీరోయిన్‌గా నటించగా విక్టరీ వెంకటేశ్ కీలక పాత్రలో యాక్ట్ చేశాడు. సంక్రాంతి స్పెషల్‌గా జనవరి 12న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సినిమా తొలిరోజే బ్లాక్‌బస్టర్ టాక్ సంపాదించుకుంది.

**డబుల్ సెంచరీ**

రెండురోజుల్లోనే సెంచరీ (రూ.100 కోట్లు) కొట్టిన ఈ మూవీ ఇప్పుడు నాలుగురోజుల్లోనే డబుల్ సెంచరీ (రూ.200 కోట్లు) మార్క్‌ను చేరుకోవడం విశేషం. ఈ విషయాన్ని చిత్ర నిర్మాణ సంస్థ షైన్ స్క్రీన్స్ సోషల్ మీడియా వేదికగా ప్రకటించింది. 'థియేటర్లలో విజిళ్లు.. బయటేమో హౌస్‌ఫుల్ బోర్డులు.. రెండువందల కోట్ల కలెక్షన్స్ ఇచ్చిన ప్రేక్షకులకు శతకోటి వందనాలు' అంటూ చిరు– అనిల్ పోస్టర్ రిలీజ్ చేసింది. ఈ వీకెండ్ పూర్తయ్యేసరికి సినిమా మరిన్ని రికార్డులు తిరగరాయడం ఖాయంగా కనిపిస్తోంది.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Villae, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI Registration No. APTEL/26/A0119,